గోవింద రామాయణము

పట్టాభిరాముడు

యుద్ధ కాండము

ద్వితీయ భాగము



రచయిత

"కళాప్రపూర్ణ"

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య

ప్రకాశకుడు

శ్రీ ఆత్మకూరి గాంధి, యమ్.ఏ., బి.ఇ.డి

1-8 76, పెండరు గాస్టు రోడ్డు

35, జవాహరు నగరు కాలనీ,

సికిందరాబాదు-500 003.

గోవింద రామాయణము

పట్టాభిరాముడు

యుద్ధ కాండము

ద్వితీయ భాగము



రచయిత

"కళాప్రపూర్ణ"

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య

ప్రకాశకుడు

శ్రీ ఆత్మకూరి గాంధి, యమ్.ఏ., బిఇ.డి

1-8-76, ప్రెండరు గాస్టు రోడ్డు

35, జవాహరు నగరు కాలనీ,

సికిందరాబాదు-500 003.

GOVINDA RAMAYANAM
PATTABHI RAMUDU

Part II

Publisher
SRI ATMAKURY GANDHI, M.A., B.Ed.

1-8-76, Prenderghest Road
35, Jawahar Nagar,
Secunderabad-500 003.

1987 May

1000 Copies

Price Rs. 15-00

కృతజ్ఞత

ఈ గ్రంథము తిరుమల తిరుపతి దేవస్థానములు తిరుపతి :
—వారి ద్రవ్యసాహాయ్యముచే వారి ఆధ్యాత్మిక గ్రంథ ప్రచురణ
ప్రణాళికలో భాగముగ ముద్రించబడినది.

This book is Printed with the Financial assistance granted by the
TIRUMALA TIRUPATI DEVESTANAMS
Tirupati as a Part of Their Project for the Publication of Religious books.

Printed at : Pragati Geeta Press, Khairatabad, Hyderabad-4.

పట్టాభిరాముడు-ద్వితీయ భాగము

విషయసూచిక-యుద్ధ కాండము

విజయాశ్వాసము

రావణ విలాపము పుట 1, ఇంద్రజిత్తు యుద్ధము 2, రామలక్ష్మణులు మూర్ఛ దీరుట 4, సుగ్రీవుడు కుంభుని జంపుట 6, నికుంభుని హనుమ చంపుట 7, మకరాక్షుని రాముడు చంపుట 8, లక్ష్మణుడు-ఇంద్రజిత్తు 9, యాగభంగము13, రామాయణ మూల మంత్రము 19, సీత విలాపము 21, రావణుని యుద్ధము 27, రామ రావణ యుద్ధము 30, లక్ష్మణమూర్ఛ 32, రామ రావణుల కడసారి యుద్ధము 35, ఆదిత్య హృదయము 38, రావణ వధ 42, మండోదరి విలాపము 44, విభీషణ పట్టాభిషేకము 47, ఆశ్వాసాంత పద్యములు 48.

పట్టాభిషేకాశ్వాసము

సీత అగ్ని ప్రవేశము 58, విభీషణుడు 64, రాముని పీడ్కోలు 66, రాముడు-భరద్వాజాశ్రమ సందర్శనము 69, హనుమ-అయోధ్య కేగుట 72, రాముని రాక 76, భరతుఁడెదురేగుట 77, శ్రీరామ పట్టాభిషేకము 83, ఫలశ్రుతి 85, ఆశ్వాసాంత పద్యములు 86.

గోవింద రామాయణము- పట్టాభి రాముడు

Govinda Ramayanamu – Pattabhi Ramudu

(యుద్ధ కాండము - ద్వితీయ భాగము)

(Yuddha Kandamu-Part 2).

A translation of Valmiki Ramayana, an epic story.

రచయిత -కళాప్రపూర్ణ ఆత్మకూరి గోవిందాచార్య

Written by Atmakuri Govindacharya.

ప్రథమ ముద్రణ : 1973 (500 ప్రతులు)

ద్వితీయ ముద్రణ : 1987 (1000 ప్రతులు)

పర్య వేక్షణ (for Digital Copy) : నండూరి గోవింద రాజు .

వెబ్ సైటు : nanduri.co.in

ప్రతులకు : 1. నండూరి గోవింద రాజు,

ప్లాట్ నం .:423,

రాజరాజేశ్వరి నగరు,

కొండాపూర్, హైదరాబాద్ -500084.

Cell -9440495887 & 9866115177.

PREFACE

By

Sri Boorgula Ramakrishna Rao Garu, M. P

(Ex-Governor, Kerala and Uttara Pradesh)

I am grateful to Shri Atmakuri Govindacharyulu Guru, for having done me the honour of asking me to write a preface to his Teugu Kavya "Govinda Ramayanamu". He is one of the stallwarts of freedom fighters who worked in close association with leaders like the late Pattabhi Sitharamayya the late Andhra Kesari Prakasham Pantulu of Andhra Pradesh He had the benefit of close association also with Bapuji and all other Indian leaders and courted imprisonment several times. After independence, however, he has more or less devoted himself to the pursuit of literary activities for which he had a flair even from his boyhood. His up-bringing in a family which was famous for its learning and culture and his adherence to the principles of Shri Vaishnava sect of Shri Ramanuja, naturally nurtured in him deep feelings of devotion to God and a philosophy of renunciation at the feet of the Almighty.

The treatment of the story of Ramyana by this author differs from many others in the main religious outlook which characterises the work. While Shri Rama, is depicted as a man-God or a God-man, he always forgets his Divinity. He has to be reminded of it, so also his mother Kausalya, his brothers Lakshmana and Bharata, and above all his divine consort Seeta. All of them forget that Shri Rama is Divine They pour out their natural human love on him and have to be reminded, whenever occasion demands that Shri Rama is not only a son, a brother, and a husband to them, respectively, but is God incarnate himself and that he has a purpose behind this human life. When they are reminded of this fact they all become devotees and forget their personal relationships. They fall at his feet and pray to him as to God. They place themselves at his feet in complete renunciation, and become "Prapannas" i, e. those who have adopted "Prapatti" This is themain difference in outlook which characterises the work of the present author. He follows the style of the famous Bhakta poet Pothana in many places. His work is not, translation nor does he closely follow the narrative of Valmiki'

All over there are beautiful stanzas, expressing sentiments of sincere and heartfelt devotion towards Rama, couched in sweet language, containing many appropriate examples of Telugu idioms. The style is flowing and natural and nowhere, has any attemt been made to embellish artificially the language, at the cost of simplicity and naturalness. I commend this work to Telugu readers

Barkatpura,
Hyderabad,
15-6-1963.

B. Ramakrishna Rao.

ప్రత్యేక ప్రకటన

భక్తులైన వ్యక్తులకు సగము వెలకే

గోవిందరామాయణం

షట్కాండములు 7 సంపుటములు తిరుమల-తిరుపతి దేవస్థానముల వారి ఆర్థికసాహాయ్యముచే అచ్చు కాబడుచున్నవి. లాభముగాని నష్టముగాని లేని పద్ధతిలో భక్తులకు రామాయణము అమ్మబడును పోస్టుఖర్చులు ప్రచురణ కర్తలే భరించగలరు.

1 సీతారామమ్ - బాలకాండము	15-00
2 పాదుకాపట్టాభిషేకము (అయోధ్య)	25-00
3 రక్షకరాముడు - అరణ్యకాండము	20-00
4 ధార్మికరాముడు - కిష్కింధకాండ	15-00
5 సుందరరాముడు - సుందరకాండ	20-00
6 పట్టాభిరాముడు యుద్ధకాండ (ప్రథమభాగం)	20-00
7 పట్టాభిరాముడు (ద్వితీయభాగం)	15-00
పూర్తిసెట్టు వెల	130-00

ముందుగ మనియార్డరు చేయువారికి 7 సంపుటములు రూ. 65/-లకే సగమువెలకే పోస్టుద్వారా పంపగలము. భక్తులు - సహృదయులైన వ్యక్తులు ఈ సదవకాశమును వినియోగించుకొందురుగాక. ఉత్తర ప్రత్యుత్తరములకు :

ఆత్మకూరి గాంధి

1-8-76, పెండరుగాస్టురోడ్డు, 35 జవహర్‌నగరు,
సికింద్రాబాదు - 500 003.

విన్నపము

కీర్తిశేషులు "కళాప్రపూర్ణ"—శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్యులు గారు గాంధీ యుగంలో స్వాతంత్ర్యసమరంలో క్రీ. శ. 1921 నుండి 1947 వరకు అయిదుసారులు కారాగృహశిక్ష అనుభవించిన దేశభక్తుడు, సంపన్న కుటుంబంలో జన్మించి తన సర్వస్వం స్వాతంత్ర్య సముపార్జనకై దారవోసిన త్యాగయోగిగా సుగృహీత నామధేయుడైన స్వాతంత్ర్యయోధుడు. సమకాలీన సమాజం ఆయనకు బహూకరించిన పౌరుషనామధేయం "అర్థశాస్త్రప్రవీణ—అంగోస్త్రపాచార్య". ఆయన గాంధీచరిత్ర వ్రాసి, గాంధేయజీవితం అలవరచుకొని "కొల్లాయి" గట్టినవాడు. ఆయన వ్రాసిన బృహత్గ్రంథం—రెండువేల పుటలు దాటినట్టిది—"భారతదేశము – ఆర్థికచరిత్ర" అలనాటి విద్వాంసుల మన్ననలకు పాత్రమైనది. అట్టి మరియొక బృహత్ గ్రంథము—"భారత రాజ్యాంగ చరిత్ర". ఆంధ్ర విశ్వకళాపరిషత్ ప్రచురణ.

శ్రీమాన్ గోవిందాచార్యులుగారి జన్మస్థలం పశ్చిమగోదావరి—అగ్రహార గోపవరం, పిప్పర. వీరి సంపాదకత్వంలో వెలువడిన "సత్యాగ్రహి" పత్రికను అలనాటి బ్రిటీషు దొరతనంవారు నిషేధించి, "సత్యాగ్రహి ముద్రణాలయము"ను దుర్మార్గమణసలిపి వేలంవేశారు. తమపరి వారికి నష్టపరిహారం లభించలేదు.

పశ్చిమ గోదావరిలో చారిత్రాత్మకమైన — "ఉప్పుసత్యాగ్రహ దండయాత్రకు" శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్యులుగారు నాయకత్వంవహించారు.

శ్రీ గోవిందాచార్యులుగారు అవిభక్త మద్రాసురాష్ట్రములో 1940 నుండి 1947 వరకు ప్రజాప్రతినిధియైన శాసనసభ్యునిగా ఉన్నారు.

శ్రీ గోవిందాచార్యులుగారు—స్వాతంత్ర్యోద్యమం పిమ్మట రాజకీయముల నుండి విరమించి రామాయణ రచనకు తన కాలం వెచ్చించినారు. మొట్టమొదట ఉత్తరరామాయణంవ్రాసి, పిమ్మట షట్కాండలురచించి ప్రచురించియున్నారు.

సంస్కృతంలో వాల్మీకి రామాయణం సకారత్రయమునకు; సారళ్య - సౌందర్య - సౌకుమార్యములకు సుప్రసిద్ధము. తెలుగులో సాహితీ సిద్ధహస్తులైన ప్రౌఢ విద్వత్ కవులు పలువురు రామాయణమును వ్రాశారు. తేటతెలుగు

నుడికారపు వంపు సొంపులతో సులభశైలిలో వ్రాయబడిన గోవింద రామాయణంలో వాల్మీకిరామాయణంలోని సకారత్రయము — సారళ్య సౌందర్య సౌకుమార్యాలు తొణికిసలాడటం పేర్కొనదగిన ప్రత్యేకత.

శ్రీ వైష్ణవ వేదాంతులు రామాయణమును దీర్ఘశరణాగతిగ అభివర్ణిస్తారు. గోవింద రామాయణ కర్తకు శ్రీ వైష్ణవ వేదాంతం వెన్నతో అలవడిన విద్య. అంతేగాక, వ్యక్తిగతముగ ఈ కవి ప్రపన్నుడు. ఇందలి ఆశ్వాసాంత పద్యాలు "శ్రీప్రశరణాగతి" అని సమీక్షించవచ్చు.

అంతేగాక — శతావధాని శ్రీ వేటూరి శివరామశాస్త్రిగారు వ్రాసినట్టు "తెలుగు గోవిందరామాయణం చదివితే — యిక సంస్కృత రామాయణంపై వ్రాయబడిన ఏ వ్యాఖ్యానాలు పఠింప నవసరం లేదు".

ప్రత్యేక కృతజ్ఞతలు :

గోవిందరామాయణం—షట్కాండలు—సుమారు పదివేల పద్యాలు ఈ నాడు ప్రచురించటం మిక్కిలివ్యయప్రయాసలతో కూడినపని తిరుమల తిరుపతి దేవస్థానాలవారి ఆర్థిక సహాయంతో ఈ బృహత్తర కర్తవ్యం నెరవేర్చబడుచున్నది. వారికి మా ప్రత్యేక కృతజ్ఞతలు. చరిత్రాత్మకమై విశ్వజనీనమైన యీ విశిష్టప్రణాళికను నిర్వహించుచున్న దేవస్థానపు అధికారవర్గమునకు - సప్తగిరి సంపాదకుడు శ్రీ సుబ్బారావుగారికి హార్థిక ధన్యవాదాలు.

గోవిందరామాయణము—షట్కాండలు అధ్యయన భవిష్యత్తులో ఆంధ్ర సహృదయులకు సమర్పింప మా సంకల్పము అందుచే షట్కాండములు — ఒకేసారికొను సహృదయులైన వ్యక్తులకు సగము వెలకే పోస్టు ఖర్చులు మేమే భరించుకొని వీడు సంపుటములు అందించగలము. వ్యవస్థలకు ఈ సౌకర్యము వర్తింపదని మనవి.

- ఆత్మకూరి గాంధి
1-8-76, ప్రెండరుగాస్టు రోడ్డు,
35 జవహర్‌నగరు,
సికింద్రాబాదు - 500 003.

శ్రీ గోవింద రామాయణము

పట్టాభిరాముడు

ద్వితీయ ఖండము : విజయాశ్వాసము

శ్రీ పతి నీ దరినుండియుఁ బాపపుఁగర్మంబు సలుపఁబాల్పడియున్ నీ
ప్రాపుం గనఁజాలరు పూర్వాపరకర్మానుభవముపాలగు వారల్. 1

రావణ విలాపము

హతశేషాసురసైనికుల్ వెడలి దైత్యోఘమ్ము నాశమ్ముగా
సుతులున్ సోదరులున్ భువిం బడుటచే శోకించుచుం దెల్పఁగా
ధృతి వోవం దురపిల్లుచున్ హృదిని నెంతే క్షోభ పుట్టంగఁ దా
గత మంతా స్మరియించి రావణుఁడు దుఃఖాక్రాంతుఁడై పల్కెడిన్. 2

చచ్చిరి పెక్కు రక్కసులుఁ జచ్చె నకంపనుఁడున్ ప్రహస్తుఁడున్
జచ్చెను ధూమ్రనేత్రుఁడును జచ్చెను వీరుఁడు కుంభకర్ణుఁడున్
జచ్చిరి వీరవర్యులగు సంగర శూరులు యుద్ధ పండితుల్
చచ్చిరి సైన్యనాథులును జంపె మహాత్ముఁడు రాముఁడంచటన్. 3

చంపె ఖరాదులన్ బలులఁ జంపకఁ జాలకఁబోయె నింద్రజిన్
బెంపు వహించినట్టి రఘు వీరుల నింద్రజి దైవశక్తి బం
ధింపఁగలాడె యయ్యె; నెటు ధీరులు బంధ విముక్తులైరొ, భా
వింపగఁజాల నే మహిమ వీరలదో కద! తోచు మాయగా. 4

రామలక్ష్మణసుగ్రీవరాజవరుల నా విభీషణు యుద్ధంబునందుఁజంప
మనినవాడు లేడిక యిట మడిసినార లెల్ల వీరులు రాఘవుపల్ల నేడు. 5

దాశరథికండ్లఁ బడినంత దైత్య వరులు మడిసియున్నార లాతని మహిమయేమొ!
అతని బల మెంతదో అస్త్రతతు లవెట్టి వో!అహో! కనివిన లేదు పూర్వమెపుడు. 6

నరు డాతండొ! అనామయుండయిన నా నారాయణుండే యగున్
బురిలో వాతని భీతి గాదె తలపుల్ మూయించియున్నా మటుల్
పురమున్ వీథులు గోపురంబులు గుడుల్ పూదోటలం గాసి, వా
నరులంవే గనిపెట్టియుండఁదగు నెన్నన్ వారు సామాన్యులే. 7

సీత గల తోట నెవ్వారు చేరకుండఁ జూడవలె లోని వారల వీడవలదు
మిమ్ముఁగాపాడుకొనుచుఁ బురమ్ముఁగూడ రక్షణము సేయఁగావలెరాత్రిఁబవలు. 8

అని దైత్యుల కాంతి నిడి తన సౌధంబునకుఁ జేరి తనయుల కొఱకై
వనటన్ నిటూర్పుల వీడును మండిపడుచు గలంగి లోగల మమతన్. 9

ఇంద్రజిత్తు యుద్ధము

మరణించిన సుతులను సోదరుల దలఁచి దుఃఖితుఁడగు తండ్రినిఁ గనుచున్
వరబలుడా ఇంద్రజి యాదరమునఁ దా రణమునూనఁ దలఁచితి ననుచున్. 10

నేనె వైరులఁ దునుమాడఁ బూనువాడ తండ్రి! వగపేల? సుర వైరి దైత్యనాథ
ఆనతి నొసంగుమీ నాకు నాల మూన ననెడి బలదర్పధీమంతు నాత్మజుఁగని. 11

తనయా చచ్చిరి నీదు సోదరులు నా తమ్ముల్ రణమ్మందు, ని
న్నును యుద్ధంబున కేగు మంచనగ నా నోరాడ లేకుండెగా
దనుజానీకము నందొకండును రిపుం దాకంగలాడేడి, దా
నన నీవే చని శాత్రవప్రకరమున్ నాశమ్ము గావింపుమీ. 12

అని తండ్రి యనునంత నా యింద్రజిత్తు చనె సంగరార్థియై సకల సైన్యంబు 13
రథ గజ తురగముల్ రా వెనువెంట విధి నెంచి హోమంబు వేవేగఁ జేసి. 14
తంత్రంబు నెరపేర్చి తన యాయుధముల మంత్రించి బ్రహ్మాస్త్ర మంత్రంబుతోడ
స్వేచ్ఛగాఁ గపులను జెండాడుదంచు స్వేచ్ఛ నొసంగెను సేన కాతండు. 16
దానవ సైన్యంబు దాకి వానరుల వేనకు వేలుగా వేటాడఁ గడఁగె. 17
అతిఁ బూని యింద్రజి వనచర తతుల దునుమాడుచుండెను దోర్బలంబునను 18
గంధమాధను గొట్టి కజకు బాణాల మైందుని నీలుని మజి కొట్టి గొట్టి 19
ప్రహరించి గజు జాంబవంతుని నలుని అహమహమికతోడ నా యింద్రజిత్తు 20
ద్వివిదు నంగదు సుగ్రీవ వీరు, ఋషభుఁ గొట్టి మూర్ఛల వారలు దిట్టరి యయి
చెండుచున్నాడు కోతుల దండు నెల్ల నా వర బలుండు దైత్య రాజాత్మజుండు.

గోచరింపఁడదృశ్యుఁడై కొండనుండి వీడు తూపుల వాసలో, వీడుచుండి
రసువుల వనచర చయింబు నగ్ని జొచ్చు మిడతలో యనుగతి చచ్చి పడిరి భువిని
మార్గణమ్ముల బ్రహ్మాస్త్ర మంత్రితముల సర్వ వానర శ్రేష్ఠుల గర్వముడిపి
రాఘవుల ముంచె శరవృష్టి రాక్షసుండు సరకుసేయక దాని ధాశరథి పలుకు.

బ్రహ్మ మంత్ర బలంబున రాక్షసుండు కంటి కగుపడకుండగ వింటితోడ
మనలఁ బీడించుచుండె నే మనఁగరాదు సైచి మూర్ఛిలినటులుండు సమయ మిదియ.
అని మూర్ఛిలె రాముఁడు లక్ష్మణుఁడును మూర్ఛిలి వనచర చయముం బడియుం
డిన నారసి ఇంద్రజి వేచని లంకాపురినిజే రె జనకుని చెంతన్. 25
పర బలంబున మంత్రిత బాణ వితతి నరువదేడు కోటుల వనచరులఁ జంపె
నైదు గడియలలో రావణాత్మజుండు దీక్ష సాయాహ్నమున. బ్రహ్మతేజువలన.26
భయము విహ్వలతయుఁ బడసి కపిచయంబు వానరాధి శబ్ద వర్జిత గతిఁ
బృథివిమీదఁ బడ విభీషణుఁడది గని వారి భయము దీర్పఁ బలికె నంత. 27
బ్రహ్మయెడల భక్తిఁ బ్రకటింపఁ దలపోసి బ్రహ్మ మంత్ర విశిఖ బాధఁ గనుచు
నవని మూర్ఛనుండి రా రామ లక్ష్మణు లంతె కాని క్షేమ మరయ వారు. 28
హనుమయీమాటవినుచుబ్రహ్మాస్త్రమహిమకొకముహూర్తకాలముఁజిక్కి యుండిలేచి
యింకఁ బ్రదికియుండినవారలెవరొగనుచువారినూరడింపగఁబూనవలయు ననుచు
హనుమయు విభీషణుండు నిశార్ధమందు కొఱవి కట్టెలఁ జేఁబూని తితిగి యుద్ధ
భూమిఁ జచ్చిన వానరస్తోమముఁగని బ్రదికియుండిన వారల గతిఁదలంత్రు. 30
కొందఱు చేతులం దొడలఁ గొందఱు వ్రేళ్ళను గొందఱుం దలల్
గొందఱు బాసి రక్తమునఁ గుందుచు సుండిన వారి జీవముల్
గొందఱు వీడి కొండవలెఁ గూలి భువిం బడి యున్న వారలన్
వందలుగా విభీషణుఁడు వాయు సుతుండును గాంచి రంతటన్. 31
హతులయి యున్న నర్కజుని నంగదు నీలు గవాక్షు మైందుల
బతనముఁ జెందినట్టి కపి వర్యులఁ గాంచుచు జాంబవంతు సం
గతి నెఱుగం దలంచి వెదుకంగని రాతని వృద్ధఁ బాణ సం
యుతుఁ గొనయూపిరిన్ బ్రతికి యుండి శరవ్యధఁ బొందు వానినిన్. 32
ఆనవాలు పట్టి యా విభీషణు మాటఁ గండ్లు విప్పలేక కాన లేక
హనుమ క్షేమ మడిగె నా జాంబవంతుడు నడుగఁడేని; రాముఁడుగఁడాయె. 33

ఎవరి నడుగకుండ నిట్లీవు హనుమనే యడిగితేల? చెపుమ యనుచు గోర
నా విభీషణుఁడత డంత నెత్త లేని కంఠమె త్తి పూని పలికె. 34

హనుమ సజీవియైన మన మందఱమున్ బ్రదుకంగలారమే
హనుమయె చచ్చియున్న మన మందఱమున్ మరణించినట్లె, ఆ
యనిలతనూజుఁడుండు నెడ నాశ జనించెడి జీవితంబుపై
నన విని జాంబవంతు ననిలాత్మజుఁ డంతట మ్రొక్కె భక్తిమై. 35

మ్రొక్కెడి వాయు సూనుఁగని మోదముతోఁ బలుకాడె నీవెగా
దిక్కన వనీచరావళికి దెమ్మిక బోయి హిమాద్రిపైన వే
గ్రక్కున వాలి యోషధుల రాఘవులన్ బ్రతికించి, మమ్ములన్
దిక్కతి స్రుక్కు వానరులఁ దేల్చుము జీవము పోసి క్రమ్మఱన్. 36

చూడు కైలాస శిఖరంబుఁ జూడు ఋషభశిఖరమును రెంటికిని మధ్యశిఖరముండె
యోషధులగూడియుండు నత్యుత్తమంబు నసదృశమ్మగు కాంతి నా యద్రి దనరు
ఆ విశల్యకరణి సంజీవకరణిని సౌవర్ణ కరణిని సంధానకరణి 38
కొనితెమ్ము యోషధి కొండపై నుండి వనచరు లెల్లరు బ్రతుకు నవ్వాని. 39

జాంబవంతుండు వలికిన సంగతి విని హనుమ రామునిగనుచు దాఁసోహ మనుచు
గగనమున కేగి రివ్వునఁ గడఁగ సాగె విష్ణుచక్రంబు పగిదిని వేగిరముగ. 40
వాయువేగంబుతోడ నా వాయు సుతుఁడు శీతనగమేగి కనె మహాక్షేత్ర వితతి
ఓషధ గిరిని గాంచి యా యోషధులను వెదకి వెదకుచు గుఱుతింప విఫలుఁడయ్యె.
రామకార్యార్థమై తన రాక యనుచు దెలిసికొనలేదె యీగిరి తెలియఁ జేతు
ననుచుఁబెకలించి తోకతో నద్రి నెల్ల మోసికొని వచ్చె సురతతి మోద మంద. 42

రామ లక్ష్మణులు మూర్ఛ దేరుట - వానరులు బ్రదుకుట

వనచరులు సంతసించిరి వాయుజుఁడు విభీషణుని గౌగిటం జేర్చెఁ బేమ మీర
ఓషధుల గాలిఁ బీల్చుచు నుండు నంత రామ లక్ష్మణులు సుఖితులై రి త్వరగ.
సంగరంబాదినుండియుఁ జచ్చియున్న వానరుల సైన్య మంతయు బ్రదికె నపుడు
ప్రబల నిద్రను లేచిన వారి రీతి గాయములుకూడ మటుమాయ మాయె నంత.
చచ్చిపోయిన రాక్షస సంఖ్య లంకఁ దెలియ రాకుండ శవముల జలధియందు
నవ్వుడవ్వుడెగలిపె నా యసుర బలము జేని యాజ్ఞను బ్రతుకంగరాని గతిగ.45

చచ్చి బ్రదికిన వానరుల్ చదలు నిండ సింహ నాదాల సలుపుచుఁ జెలఁగి రంత
యుద్ధ మొనరింప మఱల సంసిద్ధులైరి భూధరములూని పూనుచుఁ భూజతతుల.46
హనుమ యోషధగిరి నంత వే మఱల గొని హిమనగముపై నునిచి రాఘవుని47
పదముల సేవించి వాయు వేగాన కదన రంగముఁ జేరి గర్జించె నంత. 48
తమ్ములుఁ బుత్రులున్ బడిరి ధాత్రిని దైత్య విభుండు రాడుగా
నిమ్మెయి యుద్ధమూన మనమే చనగాఁదగు లంక కింక, సౌ
ధమ్ములు వాడవాడలను దగ్ధముగా మహదగ్నిహోత్రముం
గ్రమ్మగఁజేయఁగా గొఱవిఁగైకొని పొండని యర్కజుం డనెన్. 49
జేని యాన బూని వానర సైన్యంబు కొఱవులఁ గొని కోట గుమ్ముకడ
నిలిచియున్న పాలకులు పాఱిపోవంగ దైత్యపురిని గోతి దండు దూరె. 50
వాడల వాడలం దిరిగి వహ్ని గృహంబులు సౌధ రాజముల్
బూడిద పాలు సేసిరి కపుల్ మణులాది సమస్త వస్తువుల్
మేడలతోడ దగ్ధమయి మేదినిఁ జేరిన వంత శస్త్రముల్
గూడ నశించిపోయినవి గొల్లున దైత్యులు పాఱ వీథులన్. 51
ఇటు నటు పాఱు రాక్షసుల నెందఱనో పలువేలమందినిన్
దటుకునఁగాల్చె వహ్ని, యిక దైత్యుల ఘోషకు మేరలేదు లంకయం
దెటఁ గన నశ్వముల్ గజములే పరుగెత్తుచు మంటఁజిక్కి కా
లుటఁగనలేని దృశ్యమయెఁ రోదన మూనిరి స్త్రీలు పిల్లలున్. 52
రత్న ఖచిత స్వర్ణ ప్రవాళ మయ భూషలన్నియు మహాగ్ని కాహుతియయ్యె యుద్ధ
వాజి గజముల శృంగార వస్తు చయము భస్మ మాయెను సర్వంబు భస్మ మాయె
రాత్రియంతయు గాళ రాత్రంబె యయ్యె ప్రళయ కాలాగ్నివలె కాలెఁలంకయెల్ల
దశదిశల నగ్ని ముట్టింపఁదగ్ధ మయ్యెనొకము హూర్తమునెలంక యుక్కు గాగ
వానరుల సింహ గర్జనఁ దానవాళి నిస్వనంబులు మితిమీరి నేల జలధి
దశదిశలు నిండినవి ప్రతిధ్వనులఁగూడి భయకరంబుగ లోకవిభ్రాంతి గలుగ.
ఆ మహాత్ములు రామ రామానుజులును వరధనుస్సులఁబూనిరిభ యకరమ్ము
గాగ నారి సారింప రాక్షస గణమ్ము భీతిలిరి జ్యానినాదంబు వినుచు నంత. 56
భవునివోలె రాముండొక బాణము విడె నవని లంకాపురద్వాఁమంత గూలె
రామ బాణపరంపర లంక నిండఁ జొచ్చుటఁగనుచు దైత్యులు క్షోభ గనిరి. 57

సమర సన్నాహులై రి రాక్షసులుగూడ వేగ సుగ్రీవు నానమై వెడలె నపుడె
వానరుల సేన దివిటీలఁ బూని జేసి యంతిపురపుద్వారమునకు నాల మూఁ 58

ద్వారము చెంతనే గనుచు వానరులన్ దివిటీలఁ బూనుచున్
జేరినవారి రావణుఁడు చెచ్చెర కోప పరీత దేహుఁడై
చీరి నికుంభకుంభులను శీఘ్రముగా దుర మూఁకఁ బంపుచున్
వారికిఁ దోడు సైన్యమును బంపె జయింపఁగ వైరి వర్గమున్. 59

ప్రఘను గంపను, యూపాక్షు సర బలుండు శోణితాక్షుని బంపెను శూరవరుల
నా నికుంభకుంభుల వెంట నాల మూన కుంభకర్ణుని సుతు లనిఁగోరి చనిరి. 60

అంత చంద్రోదయపుకాంతి యాసురగణ భూషణమ్ముల కాంతి కపుల కొఱవుల
కాంతి, యిండ్లు కాలెడి కాంతి గగన సీమఁజాల వెలిగించెఁగదనమ్ముఁసొగెనంత.
రాక్షసుల సేన దూకె శలభము లగ్నిఁ బడెడి రీతిగ వానర బలముపైన
పర్వతంబుల బిడికెళ్ళ వానర తతి రాక్షసుల మోదె నంతటఁ బ్రళయ గతిని.
కట్టు వస్త్రము లవి జారఁ గవచ తతులువీగ నాయుధంబులుఁగూలఁవిజయమొంద
శూల యష్టి ఖడ్గంబుల నాల మూను నాసుఁలఁ జుట్టు ముట్టినా రంత గపులు.
కపుల కోలాహలంబు రాక్షసుల ఘోష రాము జ్యానినాదంబులు వ్యోమ తలము
నిండి యావరింపఁగఁగపిఁసండు దైత్య సేనఁ జుట్టు ముట్టుచుఁ బోరు బూనెనంత.
వాలిసుతుఁ డద్రిచేతఁ గంపనుని జంపె కోసె ఖడ్గంబుచే ప్రజంఘుని శిరస్సు
ద్వివిదుఁ డా శోణితాక్షుని బిసికి చంపె పడియఁజేసె యూపాక్షునిమైందుఁడంత.
అంగదు ద్వివిధు మైందుల నా ప్రజంఘ శోణితాక్షయూపాక్షులు స్రుక్కఁ నటుగ
గొట్టియుఁ దుదకు వారిచేఁ గోలుపోవ జీవముల దైత్యు లాకుంభుఁ జేరి రంత.

సుగ్రీవుఁడు కుంభునిఁ జంపుట

ఘోర రణ ప్రవీణులు నికుంభుఁడు కుంభుఁడు కుంభకర్ణునిన్
మీరిన వాని సూనుల సమేయ బలాఢ్యులు పోర శత్రు సం
హారము సేయగల్గి విజయంబునె పొందెడి వార లెప్పు డా
వీరులు వానర ప్రధత వీరుల దాకిరి వార లిద్దరున్. 67

అంగదుఁ బ్రహరించి యా జాంబవంతుని గొట్టి మూర్ఛలఁ జేసె కుంభుఁడంత
ఆ సుషేణుని వీరు నా వేగదర్శుల దంభమ్ము బడి మార్చెఁ గుంభుఁడంత
సూరులు తనవారు స్రుక్కఁ సుగ్రీవుఁడు కుంది రా, వేదాచెఁ గుంభుఁదంత
తాకిన సుగ్రీవుఁ దన బాణ వృష్టిచే గ్రుంగంగఁ జేసెను గుంభుఁడంత
కోపమునఁ దన్నుదూపులఁ గొట్టుగుంభగని యతనిరథమెక్కి యాతనిధనువులాగి
విజిచి వేలను బడవైచి విజ్జి వీగు కుంభున కనియె సూర్యుని కొమరుఁడంతె. 68
ఈవు ప్రహ్లాదు శిబిని దేవేంద్రు ధనదు వరుణుఁసమానుడవుతండ్రి వలె బలంబు
దనరి పుట్టియుంటివి పెద్ద తండ్రివోలె బాణ వేగ విక్రముల వరలు దీవు. 69
శత్రుహంతనీవు చాపధారుండవు నింద్రజి సరివిల్లు నెత్తు గడను
డైత్య గణమునందుఁ దలపెట్టఁ దగువాడ సూపుమింక నీ విశుద్ధ బలము. 70
పెక్కు మందిని వానర వీర వరుల భువిని గూల్చుట నలసటఁ బొందితీవు
అలపుఁగొనువానిఁజంపుటయపయశంబుశ్రమఁదొలఁగివచ్చినయంతఁజంపుదునిను
అంత నవమాన గర్భవాక్యంబుల విని వినుచు గుంభుండు నేయిచే వెలుగునిప్పు
రీతి సుగ్రీవు చేతుల రెండుఁ బట్టి ద్వంద్వయుద్ధంబునకుఁబూనెఁదడవు లేక. 72
భూమి యణంగె నాకసముఁ భోరనె సంద్రము నుబ్బె నిర్వారున్
భీమ బలుల్ పరస్పరము వీపుల రొమ్ముల గ్రుద్దు కొంచు సం
గ్రామమునం దటాలు మని గట్టిగ గుంభుని వైచె నబ్ధికో
నామెయి కుంభుఁ డంబునిధియందున మున్గియు లేచి వచ్చుచున్.

అర్కజుని తొమ్ము మ్రుష్టిచేఁ నదిమి గొట్టె అర్కజుండంత నద్దాన హతుఁడుగాక
ముష్టి బిగియించి గట్టిగా మోదె కుంభుఁ జచ్చె నాతండు కపి తతి సంతసిల్ల

నికుంభుని హనుమ చంపుట

అన్న చావు గాంచి యా నికుంభుండంతఁ బరిఘచేతఁ గొనుచుఁవచ్చె ననికి
కెరలి యార్చు, బరిఘ గిఱగిఱఁ ద్రిప్పుచు నగ్ని గోళ రీతి నలరఁ బరిఘ
జాహుపురులుఁ గుండలములు బహు విచిత్రహార భూషణములఁదాల్చియమితకాంతి
వంతము పరిఘఁజేఁ బూనివాడు, మంచు కొండవలె నుండిరణమునదండఁ గొట్ట.
పరిఘచే నాభరణముల ప్రభల వలన దేటిచూడఁగ జాలని తేజుతోడ
నా నికుంభాగ్ని వెలుగొంద వానరులును రాక్షసులును గూడఁ జలన రహితులైరి,

వెఱపొంది స్తంభించె వీరుల బలము పరిఖాగ్నిఁ దరిఁజేరఁ భయమంది రెల్ల 78
హనుమంతుఁ డొక్కడేతనఱొమ్మునిచ్చిమునుముందు నిలిచె దైత్యునిజూచుచుండి
హనుమంతు ఱొమ్మునై నసురుఁడు గొట్టి తన పరిఘంబుచే దడబడకుండ 80
పరిఘ వక్షము దాకిఁ ద్రవయ్యలై పడియె ధర నూఁబు కొఱవులై పఁడిసరంబులను
ఆ నికుంభుని ఱొమ్ము నా వాయుసుతుఁడు పూని ముష్టిని గొట్టిఁబొడమరక్తంబు
ఆతఁడు మూర్ఛిలి యంతలో లేచి కోతుల జేనినిఁ జేతులఁ బూని 83
పైకెత్తిపట్టుచు వాని గొంపోవ సోకుల వీరుండు చూచుచునుండ 84
తనను హరింపఁగాఁ దలపెట్టువాని దన ముష్టిఁ గొట్టుచుఁ దప్పించుకొనియె 85
వాయుసూనుఁడంత వాని నేలను బడ వైచి నలగఁ గొట్టి పైకి నెగిరి
గుండెమీఁదఁ బడుచుఁ గొంతుక నలుపుచు దలను విఱిచి చంపె దైత్యు లదర.

మకరాక్షుని రాముండు చంపుట

ఆ నికుంభుండు చావగా వసుర గణము పరమ భయమొంది యసురాధిపతికిఁదెల్ప
నతఁడు మకరాక్షు ఖరసుతు ననికిఁ బంపె రాములక్ష్మణు,సుగ్రీవరాజుఁజంప.
ఆ మకరాక్షుఁడా ఖరు నిజాత్ముఁ డాకుపితాత్ముడంత వే
రాముని గీమునిం దునిమి రాగలవాడ నటంచు రాక్షస
స్తోమముతోడఁబోవు, వినతుండయి రావణరాజు కంత సం
గ్రామ మొనర్పఁ దేరుపయి రాముఁడు లక్ష్మణుఁ డున్నచోటుకున్. 88
పోవుచున్న దారి మునికోల వడె భూమి ధ్వజముగూడఁ గూలెఁ ధాత్రిపైనఁ
దొట్రు పడుచు నడుచుఁదురగంబులను గూడ గాలి దుమ్ము వీచెఁ గదలరథము.
అశుభలక్షణములఁగని యసురుఁడనికిఁ బోయె వెనుకాడకయె వివిధాయుధములఁ
గపులఁ గొట్టఁగ వారు వృక్షముల గిరులఁ జేకొనుచుఁబోరి పాఱిరి శీఘ్రగతిని.
వానరు లంత భీతిలుచుఁ బాఱుట, దైత్యులు వెంట నంటి క్రో
ధాన వధించుచుండుటయు దాశరథీశుఁడు గాంచి తోడనే
పూనెను విల్లు తీవ్రశరముల్ వడి వీడుచు వారిఁగొట్టె న
ద్దాని ఖరాత్మజుండు గని దానవవైరి కిఁబల్కెఁ గ్రోధుఁడై. 91
నిలువుము నిలువుము నీతోడనే ద్వంద్వ యుద్ధంబు సలుపంగఁ దలఁచువాడ
మున్ను నా తండ్రిని బోకార్చినాడవు పతిఫలంబీయఁ దలంచువాడ.

ఆనాటినుండియు నీనాటివఱకేను బగఁబూనియును నిన్ను వదలినాడ
ఆకలిఁగొన్న సింహంబుకై వడి నిను గనినంతనే క్రమింగఁగాచినాడ
నా యదృష్టదినం బిది నాకె ముందు నిలిచియుంటివి నీవింక నిలువ విలను
నస్త్ర శస్త్రాల నభ్యాసఁమైన రీతిఁబోరు సల్పుము నినుఁజంపి పోవువాడ. 92
అని మకరాక్షుండనఁగా విని రాముఁడు నవ్వి యేలఁ బ్రేలెదవిటు న
న్ననిలో నోడించి పిదప ననుమీ పలుమాట లేల నాడెద విపుడే. 93
నే నొకండనె దండక నీదు తండ్రిఁ ద్రిశిరు దూషణు జంపితి తెగిరి కాదె
పదియు నాలుగువేలగు భట చయంబు దాని మఱపొందినావుగా తలఁపు మదియ.
కాకులుఁ గ్రద్దలు నక్కలు నీ కాయంబును దినంగఁ నిల్చిన వవిగో
సోకుడఁ యని రాముండన నాకులపాటొంది ఖరుని ఆత్మజుఁడంతన్. 95
శరపరంపర వీడె దాశరథిపైన దాశరథి వానిఁదెగ గొట్టె దారియందె
ఒకరు వీడిన తూపు వేఱొకరు గొట్టి బలము ప్రకటించి రిర్వురు బాణ వితతి. 96
బాణమయమాయె దిశలెల్ల భయము గొలుప యుద్ధమును జూడవచ్చిరి సిద్ధులాది
సురలు మకరాక్షు విల్లును విరిచి సారథిని వధించె రాఘవుఁడంత దివిజులు గన.
గుఱ్ఱములఁ జంపి రాముండు గూలఁజేయ రథమువిరథుఁడై ప్రళయకాలాగ్నిఁబోలు
శూలముం గొని దశరథి సూనుపైన వైచె దాని, ద్రుంచెను రఘుపరుఁడు తృటిని.
స్వర్ణమయ శూల మా రాము బాణములను పెద్ద కొఱవి కట్టగ బడె విఱిగిధరను
దానిఁగనిమండి పడుచు నాఁ దైత్యుఁ డంతముష్టిబిగియించి రాముని బొడువ వచ్చె.
అపుడాగ్నేయా స్త్రంబును రిపుమీదకు రాఘవుండు రివ్వున వీడన్
దపతప మకరాక్షుఁడు సచ్చిపడెను ధరమీద సంతసింపగ దివిజుల్. 100

లక్ష్మణుఁడు ఇంద్రజిత్తు

రావణసూను, డింద్రజి పరాజయ మొందనివాడు పోరులన్
రావణుఁ డంప యుద్ధమున రాముని లక్ష్మణు వానరేశునిం
దా వధియింప వచ్చె నిజదైత్య చమూ సహితంబుగాగ నా
రావణిఁజూచి కోతులు పలాయనమైనవి భీతి చెందుచున్. 101

తమ్ములు చచ్చినారు పినతండ్రులు చచ్చిరి దైత్య వీరులొ
క్కమ్మడి చచ్చి రెల్లరును నూర నొకండును లేడు, రామునిం
దమ్మని జంపఁగాఁ గలుగు దైత్యుఁ డటంచు వరప్రసాద గ
ర్వమ్మున గ్రోధ మూర్తియగు రావణి వచ్చె రణార్థమై వెసన్. 102

మున్నల బ్రహ్మగూర్చి తప ముండి వరంబు, నదృశ్య సిద్ధినిం
గన్న మహాబలుండు రిపు కాండభయంకరుఁ డాజిఁబూని యా
పన్నుల జేసి రాఘవుల వారల బ్రహ్మ శరాస్త్రిబద్ధులై
చెన్నఱఁ జేసె నీతఁడని చెచ్చెరఁ బాఱ గడంగి రాకపుల్. 103

దొంగ మునీంద్రవేషములతో నసురాంతకులైన వారి నె
బ్భంగిని నైనఁ జంపుచు నవానరమున్ భువిఁ జేయ నెంచి తా
నింగి నదృశ్యమౌ రథము నిర్మల వాజి చతుష్క భాసమున్
ఛంగున నెక్కి రాఘవుల శాత శరంబుల ముంచె మాయమై. 104

ఒరులకు గాన రాని గతి యుద్ధముఁ బూనె నదృశ్యుఁడై దివిన్
శరముల వర్షధార రఘు చంద్రుల ముంచెడి యింద్రజిత్తు వా
నరు లపు డెంతయో భయమునం బఱుగెత్తుచు నున్నవారు భీ
కరమయె జ్యానినాద మిరు కక్షలు వీడఁగ బాణ సంతతుల్. 105

శరవృష్టిన్ వ్యధఁ గాంచుచున్ రఘువరుల్ శాఖామృగశ్రేణి నా
శరునిం గానగ లేక నాకసమునన్ శస్త్రిప్రయోగంబు దా
శరథుల్ జేసియు రాక్షసుం డగులమిన్ సౌమిత్రి బ్రహాస్త్రిమున్
బరుగం జేయఁ బలంప రాఘవుఁడు వే వారించుచుం దమ్మునిన్. 106

ఖరుని సూనుండు గూల దుఃఖమ్మునఁ గాంచి పండ్లు పటపటఁగొఱుచుఁ బట్టరాని
కోపముననింద్రజినిబంపెఁగొడుకురిపులదునిమిజయమొందిరాఁగలఁడనుచుఁదలఁచి
యాగభూమిని హోమంబు నమిత తృప్తిసలిపి శాత్రవుల జయించు తలఁపుతోడ
యాగ మహిమ గంటఁ బడక నలరు దాని తేరు నెక్కి పోరెడి దివ్య శక్తి 108

విడువ బ్రహాస్త్రి విశిఖంబు వీనిఁజంప దలఁపఁగా నరాక్షసమగు దానివలన
నొక్కని నిమిత్తమైచచ్చుఁ బెక్కుమంది యట్టి పని సేయ రాదని యవని భర్త
కదన మొనరింప నొల్లని కార్ముక ధరుఁ బ్రాంజలిని శరణముఁగోరువానిఁగాని
యుద్ధమును వీడి పరుగెత్తు యోధుఁగాని సతముఁబచ్చన్ను నినిగూడఁజంపరాదు

అతనిఁ జంపఁగాఁ దగు ప్రయత్నము నూనెడివాడఁ దేరుతో
భూతలి వీడి మాయమయి పో రొనరించెడి నింగినుండి యె
ట్లీతనిఁ జంప నొప్పు ననియేఁ దలపోయుచునుంటిఁ గాని నా
జేతికిఁ జిక్కి వీ డెటకుఁ జేరుచు దాగగలాడు జీవియై. 111

అతఁ డేవాడ నేలోక మరిగి దాగుఁ అవనిఁ గూలఁడె నాదు దివ్యాస్త్ర మహిమ
ననుచు రాముండు సౌమిత్రి కనియెఁ గ్రూరు నింద్రజితునుమానెడిరీతినెంచుచుండి
దీని గ్రహించి ఇంద్రజి తేరులోడ లంకఁ జేరి మరలి వచ్చి రణ మొనర్ప
బాణముల విల్లునంగూర్చి వైరికొఱకు గగనమును జూచు రామలక్ష్మణులఁగని.
స్వీయ బలంబు పెంపుఁ గనఁ వేగ నికుంభిల దివ్యయాగముం
జేయ రణంబు నిల్పి రిపుఁ సేనకు దుఃఖము గూర్ప నెంచుచున్
మాయ సృజించి సీత ప్రతిమం దన తేరున నుంచె నామె రా
మాయ నమో యటంచుఁగడు మాయగ రోదన మూనియుండగా.

చిక్కి స్రుక్కుచు దుఃఖించు సీత సటుగ రథమునందుంచి ఇంద్రజి రయముతోడ
వాయుజునిపైకి వెడల నవ్వాయుజుండు తేరునం గల జానకి తీరుఁ గాంచి. 115

విహ్వలుండయి సీతమ్మ విధము నెంచి యీమె జానకి నేఁగన్న దీమె లంక
నెటుగ నింద్రజి చేఁజిక్కె నీమె క్రూర కర్ముడిటకిటు గొనితెచ్చు కత మదేమొ!
అనుచు మారుతి చింతించు నంతఁ గపులు రావణిని దాకి నారలు రాళ్ళచేత
దానిఁ గని, ఇంద్రజిత్తును దడయకుండ లోనఁ దలఁచిన మాయను బూనె నంత.
సీత మెడఁబూని పిసుకుచుఁజెంపలెంప కాయలను గొట్టి హింసింపఁ గడఁగె నామె
జుట్టుఁ బట్టుచు లాగుచుఁ దిట్టఁ సాగె హనుమ వానర సైన్యంబుఁ గనుచునుండ.
జనకజాదేవి యగచాట్టుఁ హనుమ గనుచు బరమ దుఃఖితుఁడై కోపవశుఁడు గాగ
రావణేశ్వరు సూను డింద్రజిని గాంచి పలికె రోషమయమగు సంభాషణమ్ము.
ఔర! బ్రహ్మర్షి సూనుండ వయ్యు నీవు రక్కసికిఁబుట్టి యుంటివిఁ రాక్షస గుణ
మెట్లు నిన్వీడు దుష్టాత్మ! యీపు చచ్చు సమయ మాసన్నమాయె రాక్షసనిజమ్ము.
ఆమె మహాపతివ్రత సుమా! వర గర్వము నూని పట్టితే
ఆమె శిరోజమ్ము తులువ యాయువు దీరినవాడ, దీనయై
యామె కృశించుచున్నది కదా! యపకార మదేమి సేసె! నీ
వామె వధింపఁ జూతువె మహాగ్నిని నీ వొడి గట్టఁజూచెదో.

సీత వధియింపఁబడె నేని చెన టియిపుడె నిన్ను వధియింతు నాచేతనున్న నీపు
బ్రబదికి పోలేవు చంపు నీ పాపమె సుమ నిన్ను;ఎరగర్వమెల్లయుమున్నుఁ గలియ.
ఆడు దానిని జంపిన యఘము విడదు జన్మజన్మల నీవెంట సాగుచుండు
నరకలోకమ్మెప్రాప్తించు తెరగువిడుము సిగ్గులేదొక్కాఁడుష్టాత్మ,చెనటి దైత్య.
అనుచున్ మారుతి దాకెను వనచర సైన్యంబుఁగూడి బండల వర్షం
బున రావణి నాతండున్ ఘన శరముల రాళ్లను మసిగాఁ దనుమాడెన్. 124
వనచరుఁడని వాడెంచి యా హనుమఁగాంచి రాక్షసేశుని సూనుండు కక్షతోడ
బదులు పలుకాడె సీతను బట్టి వెంట దెచ్చిన కతము వినుమంచు దెలుపసాగె. 125
నీవును రాఘవుండును వనీచరరాజును లంక రాగ ర
క్షోవరు లెందఱో మడియుచుండిన గారణ మైన నీపెయే
చావ విరోధమే యుడుగు జంపెద దానన నామె నిప్పుడే
నీవిటఁ జూచుచుండఁగ వనీచరు లెల్లరుఁ గాంచుచుండగన్. 126
చంపెద ముందుగా జనకజన్ విను పిమ్మట రాము లక్ష్మణున్
చంపెద న్నిన్ను నీ సృపుని జంపెద నాపయి నా విభీషణుం
జంపె దశ్రుత సంచయము సర్వము దాన సశించునంచు స్త్రీన్
జంపుటగూడ యుక్తమగు సర్వరిపుల్ వధియింపఁగాఁ దగున్.
స్త్రీల వధియింపరాదని చెప్పె దీవు వైరులకు బాధఁగూర్చెడి పని యదెల్ల
జేయఁదగినదియే సుమ్ము చేయకుండ వీడుటయె దోషమగు దాన వీడ నీమె 128
అనుచు నా మాయ సీత నా యాసురుండు స్వీయ ఖడ్గంబుచే గొట్టె సీత నేలఁ
గూలె నిజమైన సీతగా గోలపెట్టి యామెఁగని మోద మింద్రజి యంతఁజూపు.
సీతఁజంపి భయంకర సింహనాదమును సలిపె రావణి యంత వనచర తతి
భీతిఁ బరుగిడ సాగెను వీడి దురముఁ బరమ దుఃఖాత్ములై దీన వదను లగుచు.
పరువులిడువానరులఁబిల్చి వాయుజుండు ధైర్యమునఁగూడఁ గట్టుచు దైత్యతతుల
బోరె; రాక్షసు లెందఱో భూమిఁ బడిరి దానినింద్రజి గని కపి తతులఁజంపె. 131
హనుమకునునింద్రజికిమధ్యనమిత ఘోరయుద్ధము జరిగెఁబెక్కు దైత్యులలఁగూలి
రంత; నద్దానిఁ గాంచుచు హనుమ పలికె నిజబలంబును గాంచుచునిశ్చలహృది.
రాము హితంబు నెంచి రఘురాముని భార్య నిమిత్తమై కదా
యీ మహి కేగుదెంచి యిట నీ యసురావళితోడ ఘోర సం

గ్రామము బూనియుండి పలురక్కసులం దునుమాడినాము, నే
డా మహితాత్మ సీత దురితాత్మునిచే వధియింప నయ్యెగా. 133

రాక్షసుల సైన్య మెల్ల బలాయనంబు గాగ బోరి, వారలఁజంపి కదనము విడి
దైత్య తతిజంపుపనియలేఁచనుచుఁదలఁచిభూజమరణమ్ముఁదెలుప రామునకువెడలె.

హనుమంతుండటు రఘురాముని కడ కేగుటఁ గని దురమును వీడుచుఁ దా
ననుకొనిన విధంబు జరిగెనని రావణి లోఁదలంచి యరిగెఁ బురికిన్. 135

దైత్యవిజయార్థ మింద్రజిఁ తగు విధానమంత్ర జప హోమ విధుల సమన్వితముగ
నాని కుంభిలాదేవతాయజ్ఞ మూనె దైత్య పండిత శ్రేష్ఠులు దాని నడుప. 136

రక్త మాంసాల హోమంబు భక్తితోడ సలుపుచుండెను రావణి సవన మప్పు
డంత హోమాగ్ని జ్వలితమై, యంటె మింట శాస్త్రవిధిరీతిసవనంబు సలుపుచుండ.

యాగభంగ మొనర్ప లక్ష్మణుని రాక

హనుమఁము నింద్రజిత్తును మహారణ మూనిన యప్పు డా రణ
ధ్వని విని రాఘవుండు పనుపన్ సహకారిగ జాంబవంతు నా
తని నిజసైన్యయుక్తు గని దారినె, మారుతి, యిర్వురంత వే
చనిరి రఘూత్తముం గనిరి సన్నిధి నిల్చిరి బద్ధహస్తులై. 138

హనుమ వివరించె నంత రామయ్యతోడ సీత వధియింపఁ బడియున్న రీతినెల్ల
నార్తిమయుఁడౌచుఁ గర్వ మరయ నెంచి దాని వినునంతరాముండు ధాత్రిఁబడియె
రాముఁడు మూర్ఛఁజెందఁ గపిరాజును వానర ముఖ్యు లెల్లనున్
రాముని జుట్టి శీతల జలంబులఁ జల్లిరి మోముమీఁద నా
రాముఁడు మూర్ఛ దేరు తరి లక్ష్మణుఁ డాయన గౌగిలించి సు
గ్రామనిభుం గనుంగొనుచు ధర్మ విధంబు దలంచె నార్తుడై. 140

ధర్మ మాచరించు తనయన్న కెప్పుడు గష్టమొండె సతము గలుగుచుండె
నరయ ధర్మగతి నిరర్థక మననొప్పు నప్రమాణ ధర్మ మది యికేల? 141

రామఁ జితేంద్రియుండవయి రాజ్యము వీడితి వీవు తండ్రిపై
ప్రేమయు భక్తియుం గలిగి వేవనిఁ జేరితి ధర్మ మూర్తివై
నామెయిగూడ నీకిటు నిరంతరమున్ వ్యధగూడు చూండెగా,
నేమయె నీదుధర్మ మిటు లెంత నిరర్థక మాయెఁజూడుమీ. 142

అభ్యుదయ ఫలం బిసుమంత నరయలేని యప్రమాణిక ధర్మంబు ననుసరింపఁ
దలఁపు శశి విషాణమువలెనిల నసత్య మెయగుబలమొండెసర్వదా జయముగాంచు.
జంగమస్థావరంబుల భంగిఁ గనుల గోచరించెడి ఫలితంబుఁ గూర్చఁగట్టి
ధర్మము నధర్మముల మాట దలఁప నేల ధర్మము నధర్మమును లేవు ధాత్రియందు
చెనటియౌ రావణుఁ డధర్మ సిద్ధిఁ గాంచి సుఖిగ జీవించుచున్నాఁడు సుఖమెఱుంగ
వీవు, ధర్మపరుండవై యిది యధర్మ మిద్ది ధర్మ మంచని చెప్పు టెటుగ రామ!
ధర్మమున సుఖ ఫలము నధర్మ గతినిఁ గష్టములఁ బొంది నప్పుడే గాంచ నౌను
వాని లక్షణంబుల రీతి వ్యధను గూర్చు ధర్మ మాచరింపగ మదిఁ దలఁప నేల!
పౌరుషము నాశ్రయించుట బరమ ధర్మమనఁగఁదగుఁబౌరుషము లేక అగునెకార్య
మేదియైనను దుర్బల మెద్దియైన వీడఁదగు ధర్మ మట్టిదె వీడు రామ. 147
ఎప్పటి కెయ్యది ధర్మమొ అప్పటి కాపనినె చేయ నయ్యెడి ధర్మం
బెప్పుడు నగు నిక వీడుము ముప్పునె ఘటియించు ధర్మబుద్ధిని విడుమీ రామా.
ధనము లేని వాడు ధర్మము నొనరింప శక్తి మంతుఁడగునె సమయు శక్తి
పొందలేడు వాడు పురుషార్థముల నెప్డు రాజ్య లక్ష్మి వీడ రామ తగునె. 149
దానంజేసి ఘటించెఁ గష్టమిటు నద్దానిన్ నివారించెదన్
నీ నారిన్ వధియించి నట్టి తులువన్ నేనిప్డె పోకార్చెదన్
నేనూనంగలవాడ శౌర్యమును వానిన్ రావణిం జంప రా
మా నిన్నీ వెఱుగంగఁ జాలవొకొలెమ్మా దుఃఖమున్ వీడుమా! 150
వీర, ఓనరశార్దూల, వేగ లెమ్ము రావణి యొనర్చినట్టి దుర్నయము వినుచు
నే మొనంటి, ధర్మాధర్మ మెంచి యంతె లంకను నరాక్షసముఁజేయ రామ లెమ్ము
నీవగదోయి యాత్మవును నీవె మహాత్ముఁడవుంగదా! తలంపగన్
నీవొక యింత నెంచవహ నిర్మల ధర్మ మహాస్వరూప యీ
భూవలయంబు నెల్ల లయముం గనఁజేసెడి యట్టి శక్తికిం
దావలమైనవాడవు యథార్థము లెమ్మిక రీర్ష బాహుఁడా. 152

అనుచునున్నంత లక్ష్మణుం డటుల, వచ్చె నా విభీషణుడు, కపి సైన్యంబు నెల్ల
నుచిత రీతిగ నిలబెట్టి యచలితుఁడయి మంత్రులను గూడి రాఘవ మహితు కడకు.
కన్నుల నీరు నింపుఁగడ గండ్లకుఁ దావలమైన రీతి, నా
పన్నతఁ జూపుఁ దమ్ము తొడపై శిరముంచి పరుండియుండి ఆ

పన్నగశాయి వోలెఁగడు భాస్కర తేజము మించియున్న స
ర్వోన్నతు రాఘవుం గనుచుఁ బొందె విభీషణుఁడంత దుఃఖమున్.
ఆర్తి మయుడౌచుఁ గన్నీట నచ్చటఁగల వారి నందఱ గాంచి వే ప్రశ్న సేసె
దుఃఖకారణమును దెల్ప దోడఁ దెల్పె సౌమిత్రి హనుమ దెల్పిన జానకి వధ 155
తాను సర్వంబు వినియుంట దాశరథిని గాంచి మానుషాకార ఆ క్ష్మాజఁజంప
నెవ్వరికి శక్యమౌ పని : యింకఁ జేయఁ గలరె యెవ రైన మూడు లోకమ్ములందు.
ఓ మహాబాహుఁడా,వినుమోయి,యిద్ది సత్యమొక యింతయునుగాదు క్ష్మాజఁజంప
రావణుండెంచగాఁ బోడు రావణు మది నే నెఱుంగుదు వధవార్త నిజము గాదు.
రామున కొసంగు మీ సీత, రావణ యని యెన్ని యో విధములఁజెప్పియున్న వాఁడ
వినఁడు నా మాట సీతను వీడలేక అట్టి వాడామెఁ జంపునాఁ అదియ కల్ల. 158
ఏ యుపాయంబునను గాని యినకులేంద్ర సీతఁ గనఁజాలరెవ్వరు చెనటి ఇంద్ర
జిత్తు జానకిఁ దెచ్చుట చేయ లేని పని తెలుపువాడ నవ్వాని పని కతమ్ము. 159
క్రూరుఁడు వాడు రావణిని కుంభిలఁ గూర్చిన యాగమూనఁగా
వైరులు యుద్ధమున్ విడిచి వారని దుఃఖముఁబొంది విఘ్నముల్
వా రొనరింపకుండ రఘు వర్యుని నేమఱఁ జేయ మాయ సీ
తా రమణిన్ సృజించి యిక తా వధియించెను మాయసీతనే. 160
అతఁడు సవనంబునిర్విఘ్న మగుచు సలుపనతులబలశక్తియుక్తుఁడైయని నొనర్చు
నతని నెదిరింపఁగల వీరు నరయ లేము దేవతాప్రసాదముఁ బొంది తేజరిల్లు.161
వీడుము దుఃఖ మింక రఘువీర నికుంభిల కేగి యాగమున్
బాడొనరింపఁగాఁ దగును వానర వీరుల తోడ యోధులం
గూడిన లక్ష్మణుం బనుపఁగూడు ఫలంబిది కార్యసిద్ధికిం
దోడగు విఘ్నమౌ క్రతువు దోర్బలుఁ డింద్రజి చచ్చు నంతతో. 162
బ్రహ్మ వరమువలన, వధ్యుండు రావణి యతని క్రతువు కెవ్వఁడడ్డ మగునో
వానివలన, దాన వాని సౌమిత్రియె చంపఁగలఁడు రామ పంపు మతని.
సేన యెల్లయుఁదగురీతి సిద్ధమాయె మాయసీతయె వధియింప మాయమయ్యె.
జనకజ యశోకవని నుండెఁ జావ లేదు సమరమును బూనుమీ యార్తి సమయఁ జేసి
వీరుఁడింద్రజి తపసున వేడి విధిని బ్రహ్మ శిరమును నస్త్రింబుఁ బడసియుండె.
గామగమనంబు గల తురగంబులను రథంబుఁ బొందె నికుంభిలాధ్వర సమాప్తి

విఘ్న మొందక నగునేని వీర రామ ఇంద్రజిని జంప గలవార లెవరు భువిని?
విఘ్నకారకుచేతనే వీరుడతడు వధ్యుడగునంచు మును బ్రహ్మవరము గలదు.
కావున లక్షణుం బనుపగాదగు విఘ్న మొనర్ప యాగమున్
నీ వినుండు తక్కుగల నీ సహచారుల మెల్లరుం జనన్
నీవ యనుజ్ఞ నిమ్మిక ననిం దునుమాడగలండు నింద్రజిన్
రావణి చచ్చె నేని యిక రావణుఁ డీల్గినవాడెయౌ సుమా! 166
అను విభీషణు మాటల నాలకించి లక్షణున కాజ్ఞనిచ్చె నా రాఘవుండు
హనుమ సుగ్రీవ జాంబవదాదు లెల్లఁ దోడురాఁబోయి రావణి దునిమి రాగ. 167
ఈమహాత్ముఁడుమంత్రిసహితుఁడు దైత్యమాయల నెఱిఁగువాడును మాన్యుడితఁడు
తోడువచ్చు విభీషణుఁగూడి చనుము నా నికుంభిల కిప్పుడే యనుఁ జంప. 168

లక్ష్మణుఁడు నికుంభిలఁ జేరుట

కవచ శరాస్త్రవార సిత ఖడ్గధనుస్సులఁ బూని అన్నరా
ఘవునకు మ్రొక్కి యర్కజుని గాలికుమారుని జాంబవంతు శా
త్రవతతిఁబోరఁగాగలుగు తక్కిన వానరవీరకోటి దై
త్యవిభుసహోదరుం గొనుచు నంతట లక్ష్మణుఁడేగె ధీరుఁడై. 169
ఆ నికుంభిలఁ జేరె రామానుజుండు విపుల సైన్య పరీవృతవీరు నింద్ర
జిత్తు యాగవిఘ్నార్థియై చేసె రణము కఱకుటమ్ముల వీడె రాక్షసులమీద. 170
అంగద విభీషణాంజనేయాదు లతని చుట్టును బరివేష్టితముగాఁ జొచ్చెవైరి
దైత్యబలగంబు సౌమిత్రి; దానవాళి భీకరాకృటి నింద్రజి వెంటనుండ 171
ఆవిభీషణు హితమెంచి యంత లక్ష్మణుండు దైత్య సైన్యంబు నుద్దండ రీతి
చెండి చెండాడుచుండె నఖండలమ్ము గా విశిఖముల వర్షింపగాగ వీడి 172
వృక్షపర్వతాయుధముల వృక్షచరులు డీకొనిరి దైత్యసేనల డీడి యనుచు
రాక్షసుల సేన కపిసేన రణ మొనర్చె లంకను బ్రతిధ్వని కడుఁజెలంగు నటుగ
వృక్షశిఖరాగ్రనఖములవృక్ష చరులు దైత్య సంహార మూన నింద్రజియుఁగాంచి
యాగము సమాప్తిగాకుండ నంత రథమునెక్కిరణ మూనె గపులపైదిక్కు లదర
ఖండన భీముఁడింద్రజి విభాసురమౌ తురగంబు లూని, యు
ద్దండ గతిన్ రథంబుపయి దండధరుండన నుండి కోతులం
జండతరప్రచండగతిఁ జంపుచునుండఁ జూచి యాంజనే
యుండొక పెద్ద చెట్టు, గొని యుక్కడఁగన్ వధియించె దైత్యులన్. 175

భీకరాకారమూర్తి యవ్వీర హనుమఁ జంపఁ దలపెట్టి యతనిపై సాగుచుండె
లక్ష్మణా వెంటనే పొమ్ము రావణి పయి వాని యాగంబు విఘ్నమై పాడుబడఁగ
ఇదియ సమయంబు యమపురి కేగవాడు నీదు దివ్యశరములచే నిలుపు డింక
యని విభీషణుఁ డా సుమిత్రాత్మభవుని వెంటఁగొని దారిలో నికుంభిలకుఁజనియె.
కను మిదియె వాని యాగవృక్షంబు దీని క్రింద వ్రతమూన ఇంద్రజి కెరలివచ్చు
నిటకు వాని నప్పుడె చంపుమీ నృపాల నీదు శరముల వా డీల్గు నిజ వరాన 178
వాడు హోమము సల్పెడి వాటిక యిదె యిటకు వాఁడరుగెంచెనా యెవరి తరము
వానిఁ జంప, నదృశ్యమౌ బలము హెచ్చు దేవతాశక్తి బొందు నిదే స్థలంబు.179
ఆ విభీషణు మాటల నాలకించి కాంచనాంచిత ధనువు సారించుచుండి
నిలిచె న్యగ్రోధవృక్ష సాన్నిధ్యమందు హనుమ వీడుచు నింద్రజి యటకు వచ్చె.
రావణి యా విభీషణుని లక్ష్మణుఁ జెంతను గాంచి పల్కె, నీ
కావర మిప్డె దీర్తు నినుఁ గాలుని యొద్దకుఁ బంపువాడ నా
రావణ సోదరుండ వయి రావణుఁ బెంపున బెద్దవాడవై
నీ వహ, ద్రోహమున్ సలుపుదే పినతండ్రివి నాకు నీ వితుల్. 181
రాక్షస రహస్యముల్ నీ వరాతుల కిడి చేసెదో కులద్రోహంబుఁ జెనటి వౌచు
బాంధవుల వీడి వైరుల పంచఁ జేరి వీడి యభిమానమునుగూడ వెంగలి వయి.
సవనముఁ బాడు సేయ నిటు శాత్రవు దెచ్చిన వాడ వీవె, యీ
భువి దనవారి వీడుటయ? మూర్ఖులు గ్రూరులు వారలైననున్
జవమున నిన్నుఁ జంపఁ జెయి సాగకయున్నది దుష్టచిత్తుఁడా
చివఱకు నీవ యెవ్వరిని జేరితివో నిను వారె చంపుగా. 183
ఆనుచుఁ గొమరుఁడాడు నా మాటల విని తనయతోఁబినతండ్రి యనియెను నిటుగ.
తనవారైన విరోధులైన సుగుణుల్ ధర్మాత్ములౌ పూజ్యులౌ
దన వారైనను దుష్టబుద్ధులు విడన్ ధర్మంబు న్యాయంబునౌ
వనుజాధీశ్వరుఁ డెంతయో కుటిలుఁడై ధర్మంబు బాటింపకే
మనుచుండం గని వాని వీడుట యధర్మం బౌనొకో రావణీ. 185
కొమరుఁడ వీ వటంచుఁ గడు గూరిమిఁ గల్గినవాడనే సుమా
అనుజుల వైరి వైతి సుజనావళిఁ జంపెడివాడ వౌచు వే
సమరములన్ జయించితివి సాధుజనార్తియె నిన్నుఁ గొట్టడే
యమపురి కేగువాడ విక ఆయువు దీరెను నీకు రావణీ. 186

జన్మమున రాక్షసుఁడ నైతి సాధువృత్తిఁ గొంటి రాక్షసతత్త్వంబుఁ గోలుపోతి
నెవరు తనవారుఁ పెఱ వార లెవరు భువినిఁ సాధుజనతతి గొల్చుటే జన్మఫలము.

పర ధనమ్ముఁ గొంట పరభార్యలను గొంట హింస సేయుచుంట నెంచువాని
పంచ వీఱుటొప్పుఁ బ్రబలాగ్ని హోత్రంబు పాలఁబడిన యిల్లుఁ వదలు నటుగ.
ఇట్టి దోషంబు లెన్నియో చుట్టు ముట్టి యుండె నా యన్నయందు నేనుండఁగలనె
వాని ప్రాపున దుష్టుల వదల పలదె నీవు, నీ తండ్రి దుష్కర్మనే వరింత్రు.189

తిట్టుము బ్రువ్వ దిట్టు మిక దీరెను గాలము నీకు రావణీ
గుట్టుగ నున్న లంకయను గూలెడి రాక్షసనాశనమ్మునై
చుట్టలతోడ రావణుఁడు సొంపఱి చచ్చెడివాడు సుమ్మి యి
ప్పట్టునఁ గావఁగాఁ గలుగు వారలు లే రిల మీకు రావణీ. 190

మాయ సీతను జంపి రామనరసింహు న్యూన మొనరించి యాగంబుఁ బూనినావు
విఘ్నమయ్యె నీదు యాగంబు వీడు దీవు బ్రహ్మవరమున జీవమ్ము రావణి విను.
అంతట గ్రోధుఁడై యా ఇంద్రజిత్తు పంతాన సౌమిత్రిఁ బసి గట్టి పలికె. 192
మొన్ననే యన్నదమ్ములు మూర్ఛఁ గనరె నాదు విశిఖంబువలన నీనాడె మఱల
దగుదు నంచని వచ్చి యుద్ధంబు సేతె సిగ్గు లే దొక్కొ మరణింప సిద్ధపడితె.
మాయయుద్ధంబుఁ జేయవే మాయ మగుచుదొంగవలె వీరవరుఁడనుదోర్బలుండు
జేయ నిచ్చగింతురె యట్టి చేత, ముందు నిలిచి యుద్ధంబు సేయుమీ నేడు నీవు.
అనునంత సౌమిత్రి యా ఇంద్రజిత్తు తన బాణముల వీడెఁ దక్షణమందె. 195

అంత రణంబు సల్పిరి మహాస్త్ర శరంబుల విల్లు బూని భూ
కాంతుని తమ్ము డాసురుల కాంతుని పుత్రుఁడు ఘోర రీతి లో
కాంతకులో యనన్ దిశల జ్యానినదంబు ప్రతిధ్వనింప వే
యంత మొనర్చి యొండొరు జయంబును గాంచి కృతార్థులౌ గతిన్. 196
కవచంబులు బద్ధలుగా వివశులుగా మూర్ఛఁజెంది విల్లులు విఱుగన్
దివియును భూమియు వణకఁగ సవనస్థలి పోరు సల్పసాగిరి వీరుల్. 197
తేరు విల్లును విఱిగె సారథియుఁ జచ్చె రణ మొనర్చెడి మధ్య నింద్రజితుఁడంత
మాయఁగా లంకఁ జొచ్చి వేసాయుధుఁడయిక్రొత్తతేరెక్కియనికి నాయత్తుఁడయ్యె
ఇరువురు వీరులున్ బలులు నిర్వురు విక్రమశాలులున్ మహా
శరవివిధాస్త్రకోవిదులు సాటి మరెవ్వరు లేని వార లి

భళుఁ గడు దుర్జయుల్ గదన భూమి సమానులు పోరునందు నొం
డొరు గజసింహరూపముల నుద్ధతి దాకి రణంబు సల్పుచున్. 199

హనుమ మూపు పైన నాసీనుఁడై లక్ష్మణుండు యుద్ధ మూనియుండె నపుడు
రావణి హనుమంతు రయమునఁ దూపులఁ గొట్టి నొవ్వఁ జేసె దిట్టరి యయి.200

విసుగు విరామముం గనక వీరుఁడు లక్ష్మణుఁ డట్లు యుద్ధమున్
వెస నొనరించుచుండగ విభీషణుఁ డంతట మంత్రియుక్తుఁడై
యసురులపైఁ బడెన్ దునిమె నాశరకోటిని వానరాళికిన్
బస మెయి పోర మద్దతిడె మారణ సేయఁగ రావణాత్మజున్. 201

జాంబవంతుండు భల్లూక సైన్య తతులు దంత నఖశిలాయుధముల దైత్య వరులఁ
జావఁగొట్టిరి హనుమయు సాల మొకటిఁ బూని యసురులతో ననిఁ బూనె నంత.
ఇంద్రజి పినతండ్రిని గని యినుమడించు కోపమున గసి దీరఁగాఁ గొట్టె మఱల
లక్ష్మణునిపైన బాణపరంపరలను వీడసాగెను జయ మొందు వేడ్క మీర. 203
నలు మూలల వానర వీరులు దన సైన్యంబుఁ జంపఁ రోయుచు వే డై
త్యుల పతి తనయుఁడు విడెఁ దూపుల రవి గ్రప్పుచు వెలుంగు బోయెడి రీతిన్.
కసి దీరఁగఁ బినతండ్రిని మసి సేయ యముండొసఁగిన మార్గణ మంతన్
వెస వీడుట సౌమిత్రియుఁ బస గల ధనదుం డొసఁగిన బాణము వీడెన్.
రెండు నొండొంటిని దండిగాఁ దాకి మొండెంబులై పడె భువి గ్రుక్కలొచ్చు.206

వారుణాస్త్రము వీడ వర లక్ష్మణుండు రౌద్రాస్త్ర మింద్రజి రయమున వీడె
ఆగ్నేయ మింద్రజి యంత వీడంగ సౌరాస్త్రమును వీడె సౌమిత్రి వెంట
అసురాస్త్రము వీడె నా ఇంద్రజిత్తు ఆ మహేశ్వరము రామానుజుఁడు విడె
అటు వీడ నస్త్రంబు లవి యొండు నొంటి పటుతర శక్తిమై వ్యర్థంబు సేసె 207

సతత ధర్మాత్ముఁడౌ సత్య సంధుఁడేని పౌరుషంబున నెన లేని వాడ యేని
రామచంద్రుండు దశరథ రాజతనయుఁ డీ శరమె చంపుగావుత నింద్రజిత్తు. 208

ధర్మాత్మా సత్య సంధశ్చ రామో దాశరథి ర్యది
పౌరుషేణా ప్రతిద్వన్దశ్చ నైనం జహి రావణిమ్''

మూలము:- ఇది రామాయణ మూల మంత్రము. దీనిని జపించుచో సర్వారిష్ట
ములు నివారణ మగు నని పెద్ద లందురు.

అని యభిమంత్రితాస్త్రశర మంతట వీడఁగ లక్ష్మణుండు వెం
టనె యదె ఇంద్రజిత్తును దటాలునఁ జంపె శిరస్సుఁ ద్రుంచి భూ
మినిఁ బడవేసె మొండెమును మేదినిపై రుధిరంబుతోఁ బడెన్
గని దివిజుల్ మునీంద్రులును గాంచిరి మోదము నెంత నెంతయో. 209

ఆడిరి పాడి రంత దివిజావళి దుందుభి ప్రేమొగి మింట ప్రే
లాడుచుఁ గొమ్మలం గిలకిల ధ్వని వానరకోటి సల్పె. న
వ్వాడ క్రతుప్రదేశములు వానర దైత్యుల వల్ల కాడుగా
జూడఁగ నయ్యె దక్కుఁ గల సోకులఁ జంపఁగఁ బూని రా కపుల్. 210

దిక్కు లేక పాఱె రాక్షస తండంబు దిక్కు దిక్కులకును నొక్క సారె
లంక దారిఁ బట్టె రంకెలు విడనాడి ఆయుధంబుం విడి యంతఁ జనియె. 211

అంత లక్ష్మణో జయతి యటంచు గపులు స్తోత్రములఁ జేసి లక్ష్మణుఁజుట్టినారు
లక్ష్మణుండంత నేగె నా రాముకడకు జాంబవంతుండు హనుమయు సరసనుండ.

ఇంద్రజిని జంపె సౌమిత్రి యింత జేసె నతని శిరమును ఖండింపనవనిఁబడియె
నంచు రాముని కెఱిగించి రంతఁగపులు దాశరథి మోదముం గనె దమ్ముఁ గనుచు.

ప్రేమ, మూర్ధంబు, మూర్కొనివేగిరముగనంకమునఁజేర్చిదేహంబు నంతఁదాకి
విశిఖములు గ్రుచ్చికొనియున్న వీరవరుల దేహబాధను మాన్ప నాదేశ మిచ్చె
నా సుషేణున కపు డాతఁ డటుగఁ జేసె. 214

లక్ష్మణ విభీషణ హనుమలకును జాంబవంతునకుఁ దక్కుకపులకుఁ బరమయోష
ధి నొకదాని వాసన జూపి తీసి వేసె వారి దేహబాధ సుషేషణ వానరుండు. 215

సుఖముగనియున్న తనవారిఁజూచిసూర్యసుతుఁడురాముండుముదమునజొక్కినారు
వారిఁగని రాముఁడంతటఁ బలుకసాగె ముందు గల కార్య మెంచుచు మోదమలర.

రావణి చచ్చు నంతటనె రావణుఁడున్ హతుఁడైనవాడెగా
రావణితోడ యోధులగు రాక్షస వీరులుఁ జచ్చి రెల్లరున్
నే విజయంబుఁ బొంద నగు నే నిక రాజ్యము, సీతఁ బొందెదన్
రావణుఁ జంపువాడ రణ రంగమునం దిక వాడు దూకడే. 217

మూఁడహోరాత్రములు సల్పి పోరు జయుఁడవైతి నా పని స్వల్పమై వరలు నింక
పుత్రుని వియోగదుఃఖమ్ముఁ బొంచికూడ రావణుఁడు నిజబలముతో రాగలండు.

రావణుని పుత్ర వియోగ సంతాపము

ఇంద్రజిత్తు చావు నెఱిగిన యంతనే మూర్ఛ జెందె దైత్య భూవిభుండు
దీర్ఘకాలమటుగఁ దెలివొందకయె యుండి స్పృహను గాంచె కొంత సేపుగాగ.
పవనొకండు వేలు బాణాసిధరుఁతో నొక్క రీతిఁ బోర నొప్పు తనయ
ఇంద్రజిత్తు వీవె యిపుడు సౌమిత్రికి నెటుగ లొంగినావో: యెఱుక రాదు. 220
యమునిఁ మృత్యువు నా మందరాద్రి నేని భిన్న మొనరింపఁగలవాడవే శరాళి
లక్ష్మణునిచేత బాసితే ప్రాణములను యమపురికిఁ బోతివొక్కొ నా యనుగుబిడ్డ.
జనన మరణంబు లవి సహజంబులు గద యెప్పుడో చావు తప్పనె యిప్పుడీవు
వీరునకు వోలె జీవంబు వీసినావు పోరు సంపత్తమమయిన తీరుగాదె. 222
గురుని కార్యార్థమై పోరు జఁపినావు యుద్ధమునఁ ప్రాణముల వీడి యుంటివీవు
స్వర్గలోకంబె పొందెడి వాడ వీవు శోచ్యుఁడవు గావు దుఃఖించు చొప్పు లేదు.
ఇక సమస్త దేవతలును నింద్రజిత్తు మరణ మొందుట విని సుఖపరవశులగు
శూన్యమై తోచు నా రాజ్య శోభ యెల్ల నాకు మాత్రము నినుఁ గన లేక తండ్రి.
నిన్నుఁ బాయుట, దుఃఖించు నీమ సతుల యార్తనాదంబు వినఁగు నంతిపురిని
యీవ్వరాజ్యంబు లంకయు నైన వారి నెల్ల వీడుచు నెట కేగఁ జెల్లె నీకు. 225
నాకుఁ ప్రేత కర్మలఁ జేయ నీకు విధియ యదియ తారు మారాయెగా ననుఁగు బిడ్డ
రామ లక్ష్మణ సుగ్రీవ రాజ వరులఁ జంపకయ నీవు చచ్చితే శౌర్యధుర్య. 226
కోపతాపాగ్నిచే సదా కుములుచున్న దైత్యపతి కది మితిమీరె తనయు మృతిని
క్రోధవశబుద్ధి యోజించె గొడుకు మరణమునకుఁ బ్రతిగాగ జంపంగ జనకసుతను.
ముఖములు పదియుదీప్తాగ్నిఁబోలుకనుల గ్రోధభాయిష్టుఁడై కత్తిఁగొనుచు వెడలె
నెవ్వ రేమన లేరుగా నెదుట నిలిచి సచివ తతిగూడ వెడలె రాక్షసుని వెంట.228

సీత విలాపము

రావణు రాకఁ గాంచుచు ధరాసుత లో విలపింపసాగె నా
రావణుచేత ఖడ్గము విరాజిలు చున్నది నన్నుఁ జంపఁగా
నీ వని కేగు దెంచెడి మఱేమికఁ జేయఁగ నెంచుఁబుత్ర శో
కావిలమష్టబుద్ధి నెది యైనను జేయఁ దలంచు మూర్ఖుఁ డై. 229
అతని భార్యగ రమియింపు మనుచు నుడివె రాఘవానుజ్ఞత నను నీ రావణుండు
నన్నువలపింప విఫలుఁడై తెన్నుఁగనకగడకుననుఁజంపఁబూనె దుష్కర్మపరుఁడు

రాము సౌమిత్రుల వధింప లేమిఁ గక్ష బుత్రశోకార్తి ననుఁ జంపఁబూనె నేమొ!
రామలక్ష్మణ వీరుల రావణుండు చంపియుండడు గద! యట్టి చావు వినిన. 234

అత్త లెంతగ నార్తి నల్లాడువారొ కైకకతమునఁ బ్రాప్తించె గర్మ మిటుగ
మూఢురాలను హసుమయ్య మూపుమీదఁ గొనుచురాముఁజేర్పఁదలంచె వినుదాని
కుబ్జమంధరగాధ యీ గోడు దెచ్చె దల్లి కౌసల్యకును నాకు దాశరథికి
వగవఁ బనియేల అని సీత వగచుచుండె కష్ట సంతతిఁ గొనితెచ్చెఁగాల గతియె.

ఇంతలో రావణుఁడు సీత చెంతకేగె సచివు లాడిన హితమును సరకు గొనక
అంతటసుపార్శ్వుఁడనుమంత్రియసురరాజుఁగనుచుఁబరిశుద్ధచిత్తుఁడై యన గడంగె

ఆసురనాథ ఆడుది గదా జనకాత్మజ ఆడుదానినిన్
నీ సరివారు జంపుదురె నేర్చినవాడవు సర్వశాస్త్రముల్
వాసిగ సత్కులీనుఁడవు వంశమొ గొప్పది నిత్యకర్మలం
జేసెడి వాడవుం దగునె చెండగ స్త్రీని ననాథ నీ గతిన్. 235

రూపవతియగు సీత నీ ప్రాపు గాంచు రాము వధియించితేని వే రణముఁబూని
నేడె చని రేపె విజయమ్ము తోడ రమ్ము ఆ అమావాస్యనే జయమంద గలవు.

శూరుఁడ బుద్ధిమంతుఁడవు సొంపగు సీత వధించుకంటె, వే
బోరున రామునిం దునిమి పొందుట జానకి నుత్తమం బహో
ధీరుఁడ, బ్రహ్మ మున్నిడిన దివ్యశరంబును విల్లుఁ బూను, నీ
వేరణమందు గెల్చెదవు వేగమె పొమ్మనిఁ జేయ రావణా. 237

ఆ హితుండు సుపార్శ్వుని యా హితంబుఁ జెవిని బెట్టి యింటి కరిగెఁ జేరె నోల
గంబు స్నేహితులను బంగంబుఁగూడి పలుకఁదొడఁగెను గర్వ్య భార మెంచి.
సుతువియోగార్తిభరమున స్రుక్కి స్రుక్కి దీనవదనుండు క్రుద్ధుండు తీర్చి కొలుపు
ప్రాంజలిని బల్కసాగె సభాసదులకు రాము నిర్జింపఁ గలుగు మార్గంబు నరయ.

చచ్చిరి యోధు లెల్లరును జచ్చిరి సైనిక ముఖ్యు లెల్లరున్
జచ్చినవాడు రావణియుఁ జంపఁగ రాముని శక్తి గల్గు వా
డిచ్చట లే డొకండును రణం బొనరింప నౌను నేనె నా
కిచ్చె నభేద్యమౌ కవచ మేర్పడ విల్లు శరంబు బ్రహ్మయే. 240

కాన మీ రెల్లరును వేగ గదన మూన గజ తురగ పదాతులఁ గలిసి పొండు
సర్వసైన్యంబు రాము నే సమయఁజేయఁ జుట్టు ముట్టుఁ బోరుడు దిట్టరు లయి.

మీరు రాముని జంపగా లేరొ యేమొ, మీ విశిఖ వృష్టి గొట్టు డీ మేనదెల్ల
హీనబడునిగ జేసిన వాని రేపె కాలు జేర్చెద నుండి లోకంబు గనగ. 242
ఆ మాట లాలించి యాసుర బలము రాముని జంపగా రణమూన వెడలె. 243
రాక్షస సైన్యంబు రాముని బలము కక్షతో బోరాడ గడగి నా రంత. 244
పరిఘుల గత్తుల బాణాలతోడ దుర మొనర్చెరు దైత్యదోర్బలబలము. 245
ఘనభూజ గిరులతో వనచరావళి దనుజుల బరిమార్చ దలకొనె నపుడు. 246
ప్రొద్దుదయింపగా బోరు మొదలాయె అద్దిర! లోకంబు దద్దరిల్లంగ. 247
అతిభయంకర రీతి మితిమీర బోరు వితతపరాగమ్ము వినువీథి కేగు. 248
చెలరేగు దుమ్మున జిందు రక్తంబు గలియుటనది శాంతి గాంచెను గొంత 249
వరదలై రక్తంబు పాఱగా గడగె మరణించి భువి గూలె మత్తేభచయము.250
విఱిగి గూలిన రథ వితతియె యచట పఱగె దీరము రక్త వాహినీ తతికి. 251
ఆ రుధిర వాహినీతతి నశ్వతతులు మత్స్యముల వలె నున్నవి మహితమౌ క
శేబరస్తోమలు తెప్పల రీతి దేలి కనబడుచునున్నవి భయద కదనమందు. 252
మునిగి తేలుచు రుధిరాన వనచర తతి రక్కసుల గొఱకుచు గీజి పెక్కుగతుల
నాయుధంబుల నెరుగుచు నందుకొనుచు విఱిచి వైచిరి దైత్యులు భీతి గనగ
కోతులు నూర్గు రొక్క పరి కోయని దైత్యుల నొక్క రొక్కరిన్
జేతుల గాళ్ళచే చెఱికి చిందర వందర సేయ రాక్షసుల్
భీతిని బొంది వానరుల వేనకు వేలుగ గత్తి వేటులన్
ఘాత మొనర్చిరంత గపి కాండము రాఘవు జేరె గావగన్.
శరణు జొచ్చు కపుల సంరక్షణార్థంబు ధనువు బూనితోడ దాశరథియు
రణము సేయ నెంచి రాక్షస సైన్యంబు మగ్గ నిలిచె వీడె మార్గణముల 255
రామబాణాగ్ని వర్షించె రాము నెదుట నిలువ నోపరు దైత్యులు నీరదములు
మండు వేసవి రవి దరి నుండలేని గతిని రాముండు విలుబూని కదన మూన
రాఘవ శరపరంపర రాక్షసాళి గాలి తాకున భూజాళి గూలు నటుగ
జిక్కిపడుచుండుటయె గాంచ శక్యమగును గాలికలె రాఘవుండును గానరాడు
రణములో రాఘవుని హస్త లాఘవమున గాననగు దైత్యశవములే కదన భూమి
రాముకార్యమే గననౌను రణమునందు రాఘవుని జూడ జాల రరాతు లపుడు
కాలు సేతులు విఱుగుచు గూలు వారి బాణ హతి రూపుమాయుచు బడిన వారి
దునకలై ద్రెళ్ళిబడుచున్న దనుజ తతుల రాక్షసులుజూచుచున్నారురామునగనరు.

రాము సంచార కోదండ లాఘవములు గోచరింపక యెల్లెడ గోచరించు
నిక్క డక్కడఁ బలుచోట్ల నేకరీతి రాఘవుడు గోచరించెడి రాక్షసులకు
వీడె రాముఁడు పట్టుడు వీడె రాఘవుండు కొట్టు డటం చని మెండు గాగ
కెవ్వు మని దైత్య సైన్యంబు కేక లిడుచు. 260

రాముఁడని వారిలో వారె రాక్షస తతి యొండొరులఁబట్టుకొని కొట్టుచుండి రపుడు
రాఘవుని బాణహతులైన రక్కసులను గాంతురే గాని రాముని గానరారు 261

కాంచనాగ్రంపు ధనువును గైవహించి మండలాకృతిఁ దిరిగి నుద్దండ గతిని
రాక్షసులఁ జెండు చుండినరాముఁ గనరు గాంచనాగ్రంబులనె కాంచఁగలరురిపులు
అపుడు గాంధర్వమహితాస్త్రమసురబలము మోహితులఁజేసియుండుటమూర్ఖ మతిని
రాక్షసుల సైన్య మెఱుగదు రాముఁ గనదు వారి లయకారకునిరామువారు గనరు.
ఒకడె రాముండు కనిపించు నొక్క మారు పెక్కురాములుగాగ వేరొక్కమారు
తాండవించుచు రాక్షస తతుల నెల్ల రణమున దునిమె రామ నారాయణుండు.264

సర్వ దివ్యాస్త్ర శక్తి రాక్షసులఁ జంపు సకల గుణుఁడు సుదర్శన చక్రమనగ
గాంచగలిగిరి లోకులు కదనమందు ప్రజలు జ్యోతిర్మయునిగాగ రాముఁ గనిరి.
ఒక్కడై యొకమారు పెక్కురై పలుమార్లు రాముండు దనుమాడె రాక్షస తతి
వర సప్త కోటుల యిరవది తొమ్మిది లక్షల రథముల రాజి నెల్ల
పదమూడు కోటులఁ బండ్రెండు లక్షల యిరువది వేల మదేభ వితతి
పదికోటులను నిరువది లక్షలఱువది వేల యశ్వంబుల గ్రాలు బలము
నూట నలుబదై దు కోటుల యెనుబది లక్షలైనఁ బదాతుల బలగమ్ము. 266

మూఁడుముక్కాలుగడియలో బూడిదయయె రాముబాణాగ్నిలోఁ బడి రాక్ష సేంద్రు
మూలబలమంత హత మాయె లీల గాగ రాఘవుని మహిత బలమప్రతిహతమ్ము
ఒక్కొకనికి నొక్కకఁడయి పెక్కురు రాము లుదయించి విహరించె ననిన్
గ్రుక్కఁగ దైత్యులు, రాముం డొక్కఁడె నారాయణుఁడన నొప్పెడివాడై. 268

హతశేషులగు వార లా లంక కేగి గతము దెల్పిరి దైత్యపతి కంత నంత. 269

ధ్యేయుఁడు రాఘవుండు జగదేకబలుండగువాడు రామ నా
రాయణుఁ డట్ల మూల బల మంతయుఁ బూడిద పాలు సేసి, రా
మాయ నమో యటంచనెడి మాన్యుల వానర కోటిఁ జేరి మో
దావహచిత్తుఁ డయ్యె నమరాధిపు రాక నిరీక్ష సేయుచున్. 270

హత మదేభ శవంబుల పతిత సైన్య తతి కళేబరములఁ జచ్చి ధరను బడిన
యశ్వములఁజూడ రణభూమి యపుడు దోచెఁ బ్రళయకాలరుద్రుని యాటపట్టుగాగ
దేవత లంత గీర్తించిరి రాము డైవంబుగా నెంచి తగు వాక్య సరణి 272
తన చెంతనే యున్న తనమిత్రు హనుమ ఇనపుత్రు భల్లూక వనచరేశ్వరునిఁ
గని పల్కె రాముండు కడు నయంబునను నని సుప్ప నీగతి నన్యుల కగునె
ఏనును హరుఁ డొండె యిటు శత్రులయము పూనఁగాఁగల మహో పుడిమియందెల్ల
మూల బలంబు నెల్ల రథముల్ గజముల్ తురగంబు లాదులన్
వేల కొలంది రక్కసుల వీరుల సైనిక కోటి నెల్లయున్
మూలము తోడఁ ద్రుంచెఁ దృటిఁ బోరున రాముఁడు సూచి, వింటచే
గోలను బెట్టుచుండి రహ ఘోరముగా దనుజాంగనావళుల్. 276
ముసలిది ప్రేలు కాడు కడుపుం గల భీకరమూర్తి కందునిం
బసఁ దులయైనవాని రఘువర్యుని శూర్పణ కెట్లు డాసె, నా
మిసమిస లాడు చక్కని యమేయగుణాన్వితుఁడా వరించు, రా
క్షసిని గురూపిణిం బ్రభమ కారణ మయ్యెదె యిట్టి చేటుకున్. 277
ఈపె రాఘవు వరియించి యింత సేసె చచ్చిరి ఖరదూషణలును సైన్య మెల్ల
దీన రామునిపై వైర మూని దైత్య పతియు సీతను దెచ్చెను బలిమి నిటకు. 278
తన చావు దాఁ గోరి తాఁదెచ్చె సీత ధనుజాధిపుఁడు సీత గననొల్ల దతని.279
సీతాపహరణంబు సేయ దలంప నాతతాయి విరాధు నతఁ డొక్కరుండె. 280
మును జంపె ననుటయేకానంగఁజాలు మనుజాధిపుఁడె గాంచు ననఁగ జయంబు.
ఖరుని దూషణుని ద్రిశరు గాలుఁజేసి జేసె రాము డొకరుఁడె యా చేత చాలు
వని కబంధుని వధియించెననుటచాలు దశరథునిసూనువిజయంబుతథ్యమనఁగ.
ఆ మహాబలసంపన్నుఁడైన వీరు నమర పతి పుత్రుఁడౌ వాలి నాహవమునఁ
జంపియుండెను రాముండు చాలు నిదియె దశరథునిసూనువిజయంబుతథ్యమనఁగ
దీనుఁడై ఋష్యమూకంబునఁ దిరుగుచున్న రవితనూజుని సుగ్రీవు రాజుగాగ
లీలగాఁజేసె రాముండు చాలు నిదియె దశరథునిసూనువిజయంబుతథ్య మనఁగ
ఆ విభీషణుఁ డనిన సత్యాభిరతియు హితము ధర్మార్థములు రెండు నేకగతిని
రావణునకును రాక్షస రాజి కెల్ల మంచిగా నుండె విన డాయె మంచి మాట 285
ఆ విభీషణుఁ డాడిన యటుగ సీత రామున కొసంగియున్నచో రావణుండు
ఏప తతులఁగూడి లంక శ్మశాన గతినిఁదెచ్చుకుండెడి దార్తనాదంబు తోడ 286

కుంభకర్ణుని ఇంద్రజిఁ గూల్చియుండె లక్ష్మణుఁడు దీని వినియును రావణుండు
రాఘవ పరాక్రమ మెఱుంగ రాని వాఁడె బుద్ధి కర్మాను సరణిఁ బోవు నౌక్కా.
తనయులు దండ్రు లాది గల తమ్ములు నన్నలు బంధుకోటి నీ
యని మరణించిరే బ్రదుక నౌ నెటు లింకఁ బదాతు లెందఱో
చనిరి మదేభ వాజి రథ సంచయముల్ నశియించె నంచు నా
వనితలు దుఃఖపూర్ణ లయి పల్కుచు నుండిరిగా గృహంబులన్. 288
కాఁడుఁ గదా నరుండు కనఁగా మనుజాకృతిమాత్ర మెంచ నా
పోఁడిమి వీర్యముం దలఁప బోలెడి రుద్రుని విష్ణువున్ యమున్
వాఁడు సురేశ్వరుండొ మనవారలఁ జంపగ వీరలేరొ యీ
నా డిటు రాము డౌచు జననం బయె నంచని స్త్రీలు దుఃఖితుల్. 289
వరబలంబున గర్వించు వాఁడు గాగఁ దననుఁ జుట్టిన సుప్పఁదా గనకయుండె
రావణుఁడు రాము దృష్టి నరాతి యెవఁడుఁ బడిన వాని రక్షించెడి వాఁడు లేఁడు
యుద్ధమునుఁ బూన మనవారు సిద్ధులైన నంత నుత్పాతములె యెదురౌచు నున్న
వగుట రాముఁడే రావణు నాలమందు జంపఁగలఁడంచు సూచించు సత్యమిదియ
బ్రహ్మవర మిచ్చు నప్పుడు రావణుండు దేవ దానవ రాక్షస ధీరు లెవరు
తన్నుఁ జంపఁ జాలని వర మెన్నెఁగాని కోర డభయంబు నరులచేఁదూలకుంట
దాననఁ గల్గె నే డిటుగ దైత్యుల కెల్లరకుం బ్రమాద మీ
మానవు వల్ల దైత్యకుల మాన్యుఁడు రావణుఁ డిప్డు రక్షణన్
బూనఁగలేడు బ్రహ్మ వరముం గొని యంతట లోకకంటకుం
డై నరదేవతాదులు పిలాయన మొందఁగఁ జేసె యుద్ధమున్. 293
దేవతలు ప్రాణభీతి విధిం దలంచి తపముఁగావించి సంతృప్తిఁ దనర లేక
త్రిపుర రాక్షస సంహార దేవు శివుని గూర్చి ఇంద్రాదులు గొల్చి గొనిరి వరము
రాక్షస వినాశమున కొక్క రమణి పుట్టు గలుగు మీకప్డు మేలని దెలిపె శివుఁడు.
ఆమెయే యీమె సీతగా నవతరించె రాక్షసుల నెల్ల భక్షించు రామ యీమె. 295
దుర్వినీతుఁడు రావణు దుష్ట బుద్ధి వలన మేమందఱముఁ జావవలసివచ్చెఁ
బ్రళయ కాలానలము బారిఁబడిన యటుగ నున్న మమ్మెవఁ డాపదనుండి బాపు.
ఆ విభీషణుఁ డొనరించి నట్టి పనియె మంచి దనఁదగు నాతండు మాన్యు నెంచి
రక్షణముఁ గోరె రాముని రక్షణమున సుఖముగానున్నవాడు విశ్రుతుఁడతండు

అనుచు రాక్షసస్త్రీలు దుఃఖార్తిఁగనుచు నొండొరుల గౌగిలించుచు నోర్వలేక
పెద్ద పెట్టున నేడ్చుచు దద్దరిలుచుఁ బరమ దీనులుగానున్న వార లపుడు. 298

రావణుని యుద్ధము

సాకము నంటు రక్కసుల నారుల సల్పు విలాప మంత నా
సోకుల తోడు వించుఁ గడు క్షోభ జనింప నిజాత్మలోన నే
కైకమతిన్ విచారము నదే వెలిబుచ్చుచుఁ దేరి చూచెడిన్
భీకరరూపుఁడై యొకట భీతికరంబుగఁ జూచు నల్దెసల్. 299

క్రోధమున రక్తనేత్రాలఁ గొఱుకుఁ బెదవి దీర్ఘనిశ్వనముల నలుదిక్కుల గను
బ్రళయకాలాగ్నివలెమండిపడుచుసుండుమూర్ఛనొక్కెడబడు దైత్యభూమిరాజు
తనచెంతఁ గల దైత్యవీరులను గని పల్కె, బలమెల్లఁ జన రణమ్మున 301
ఆ మాట వినుచు మహాపార్శ్వుఁ డంత వేమారుఁ బల్కక విశదంబు సేసె 302
సైనిక పతులకు సైన్యంబు గూర్చ సేన కంతట వారు శీఘ్రంబు గాగ 303
తోని కట్టెదుట నిల్పిరి దైత్యరాజు సైనికులను జూచి సంతోష మొంది 304
ఆ మహోదరు విరూపాక్షులఁ గాంచి ఆ మహాపార్శ్వుని నంతటఁ గనుచు 305
ఎవరు కుంభకర్ణుని బ్రహస్తుఁ నింద్రజిత్తుఁ జంపినారలో వారలఁ జంపు దిపుడె
విశిఖముల గుంపుగుంపుగా వీడువాడఁ బ్లవగములమూకమూకఁగావధనొనర్తు 306
బాణబాణములకుఁ బది పదులు గాగ వానరుల వృక్షాయుధులను వధ నొనర్చి.
భర్తలను బుత్రులను బాసి బాధఁ జెందు నసురసతులుశాంతినిబొందునటుగఁజేతు
అని మహాపార్శ్వుని మహోదరుని రథంబు నందుఁ జేర్చి విరూపాక్షుఁడండ గాగ
దైత్య సైన్యంబుతో భూమి దద్దరిలఁగఁ బ్రళయకాల యము గతిరావణుఁడువెడలె
రయముగాఁ బోవు తురగాల రథమునెక్కియుత్తరద్వారమునఁ జేరెఁదత్తరమున
రామ లక్ష్మణు లున్న సంగ్రామ భూమి విలయతాండవ మూనెడి విధము దోప.
అంతట కాంతి వీడె రవి యన్ని దిశల్ తిమిరావృతంబు గా
వింతగ నార్చెఁ బక్కిగమి వీనులు చిల్లులు బోవు రీతిగా
సాంతము రక్తవర్షమున సైన్యము మున్గెను గద్దలే పతా
కాంతమునంపు నిల్చి శవకాండము జూచుచుఁ జేసెఁ బెన్వసిన్. 310

ఎడమ కన్నుఁ జేయి యదిరి తడబడియెనుగుఱ్ఱములముఖంబులయందుగోడువోయె
కంకనాదంబు సడలె, రాక్షసవిభుండు గాంచె దుర్నిమిత్తంబులఁ గదలు నంత.

మరణ మాసన్నమైయున్న సరణిఁ దెలుపు దుష్టశకునంబు లాయెను ద్రోసిపుచ్చి
వాని మృత్యుముఖమున రావణుడు సొచ్చె కాలమును మీరఁజాలెడి కర్మ గలదె.
రావణుఁడు సైన్యయుక్తుఁడై రణముఁ బూనె వానర బలంబు సిద్ధమై వానిఁ దాకె
కపులు దైత్యులు తుములంబు గాగఁ గదన రంగమున భీకరగతిఁ బోరాడిరంత.
కొందఱు వాడి తూపులను గొందల మందగఁ జేసె, నందఱున్
బిందఱు నందఱై చనఁగఁ జేసె శరంబుల డుల్లఁ జేయుచున్
గొందఱు శోత్రముల్ గనుల గొందఱు చేతుల గాళ్ళఁ బాయగా
వందలు గాగ రావణుఁడు వానరులం బడఁగొట్టె నాజిలో. 314
రణరంగమందున రావణుం డంత గుణము మీటుచు దిరుగుచునుండి కపుల.315
చెండుచు విహరించుచుండ వానరులు భండనమును వీడి భయమొందినారు 316
దిక్కుదిక్కుల కంత దిక్కు లేనటుగ నొక్కుమ్మడిని బాఱుచుండంగ గపుల.
కనుచు సుగ్రీవుండు గాంచి సుషేణుఁ దన సైన్యమును నిల్వఁదగు నాన నిచ్చె.
వానర సైన్యంబు బాఱఁగా జేసి దానవ నాథుఁడు దశరథసూను. 319
పై రణమూనఁగా వడివడి నేగ నా రాముఁడా రాక్షసాధిపుఁ దాకె. 320
రవి సుతుఁడంతట రాళ్ళఁ గురిపించి దివిజారి బలమును భువిగూల్ఁ జేసె
వృక్షంబుఁ జేఁగొని రాక్షస వితతిఁ గిక్షగాఁ జంపగ గడగి నాడంత. 322
శిరములు బ్రద్ధలై శిలలచే నపుడు పరుగెత్తి దనుజులు పాఱుచుండంగ. 323
అది గని నా విరూపాక్షుండు తోడ రథమును విడి దూకి మదగజం బెక్కి.

సుగ్రీవుఁడు-విరూపాక్షుని చంపుట

వాడి తూపుల సుగ్రీవుతోడఁ బోరె బాధ గలుగఁగ నొప్పింప బాధ కోర్చి
రవిసుతుండు విరూపాక్షు భువిని గూల్ప సతని ఏసుగు తలఁగొట్టె నవనిఁబడఁగ.
గిరగిరఁ దిరుగుచు గిపెట్టి యిభము ధరమీదఁ బడి చచ్చె దైత్యాళి వెఱువ.
తనదు వాహనమట్లు ధాత్రినిం గూల దనుజుండు రోషించి కొనుచు ఖడ్గంబు.
రవితనయుని దాకె రయమున వాఁడు దివి దద్దరిల్లగ భువిపైన వారు. 328
కపుల బలసముద్రుండురక్కసులబలసముద్రుఁడునునొండొరులఁదాకిముష్టులనని
సల్ఫఁ బూనిరి తుదకు రాక్షస వరుండు నొసలు రవిజుండు గ్రుద్దుట నోటి వెంట
రక్తమును గ్రక్కి గ్రక్కి శై లసమూవలె ధరఁ బడుచు నార్చుచు వీడె జీవంబు నంత
సహజమగు విరూపాక్షుండు చచ్చునపుడు కన్నులఁగవ లెట్టనై భయంకరములయ్యె.

ఆ విరూపాక్షుఁ గడు విరూపాక్షు చావు రాక్షసుల పలాయనమునురావణుఁడుగని
ఆ మహోదరుఁ డుమహోదరాహ్వయునకుఁగదనమొనరింపఁజెప్పెరాక్షసవిభుండు
దైవమె విముఖుఁడైన విధాన మెంచి దైన్యమునుగోపమునుగాంచి దైత్యవిభుఁడు
కష్టకాలాసఁదన స్వామికష్టగతిని మాన్పఁ గోరె, మహోదరు మహిత బలునిలిలె
భీకరార్భటిని భయద విగ్రహుండు స్వామి వాక్యంబు దలఁగొని భక్తి సంగ
రంబుఁ బూనెఁ గపులతోఁ బరాక్రమమున వనచరులఁజంపుచున్నాడు పరుసఁబెట్టి
పాదయుగళంబు నూరువుల్ పాణి యుగము బాణవితతిని ఖండించి వానరులను
మొండెముల జేసెను మహోదరుండు కపులు భీతిమైపలాయనమూనివెడలునటుగ
వానర పరాజయము గాంచి వనచర పతి ఆ మహోదరు మార్కొనె నంత వేగ
పర్వతము వోలు శిల వానిపైకి విసరె దాని దూపుల ఖండించి దానవుండు. 335
చెట్ల శిలలఁ బోరాడుచుఁ జివర కొక్క పరిఘమును గేల గొని దాని గిరగిరంగ
ద్రిప్పి, కొనచే రథాశ్వముల్ ద్రెళ్ళిపడఁగఁజేసెరవిజుండు,గదగొనెనాసురుండు
పరిఘ గదలను జేఁ బూని వైరు లపుడు బోరి రాబోతు లన నొప్పి ఘోరముగను
గదయుఁబరిఘంబునొండొంటిగదిసివిజిగెముక్కలైభూమిఁబడ,రవి పుత్రుఁడంత
పుడమిపైఁ గల రోకలిఁ బూనె నపుడు వేరు గద బూనె నాసుర వీరుఁ డంత
నివియు ముక్కలైనొండొంటనిలనుబడుటముష్టియుద్ధంబుఁ బూనుచు బోరిరంత
ద్వంద్వ యుద్ధంబు సల్పిరి ధాత్రి నిలిచి విసివి వేసారిరే గాని విజయ మొందఁ
జాలరొండుపై మఱియొండుఁ జంపఁజాల కొక రొకరిఁ గత్తిడాలును నూనిరంత
దనుజు డా కత్తి, సుగ్రీవు తలను గొట్ట విసరె నయ్యది గురిఁదప్పె విసరనద్ది
గ్రుచ్చుకొనఁగ రవిజు డాలుఁ జెచ్చెర జనిదానినూడబెఱుకఁబూనదనుజవరుఁడు
వాని తల గోసె గత్తిచే వానర పతి. 340

రాముఁడానంద మొందెను రావణుండు దుఃఖితుండాయె సురలు సంతుష్టిఁగనిరి
ప్రమద మందిరి వానరుల్ రాక్షస తతి దీనవదనాలఁ బరుగెత్తఁ బూని రపుడు
ఆ మహోదరుఁ డాగతి హతుఁడు గాగ గని మహాపార్శ్వుఁడంతట గదనమూని
యంగదుని సేనఁ జొచ్చి మహోగములఁ గపుల శిరముల ఖండింప గడఁగినాడు
ఆ విరూపాక్షు తూపుల నలసియున్న నిజబలము గాంచి యంగద భుజబలుండు
విసర నినుప పరిఘ అది యసురుఁ దాక సారథియు దాను బడిరి వే తేరునుండి
ధరణిఁబడి మూర్ఛగనియున్నదనుజ వరుని ఆగవాక్షుండుజాంబవం దాదులపుడె

తురగము ల జంపి తేరును విఱుచు నంత దెప్పరిలి మూర్ఛ రాక్షస ధీరవరుఁడు
తెప్పరిల్లి మూర్ఛ గుప్ప తెప్పలు గాగ బాణవితతితో గవాక్షు వాలి
సుతుని జాంబవంతు స్రుక్కఁగాఁ జేయఁగా నాసురుండు పరిఘ నంగదుండు
కొనుచు బాణసహితమైన దనుజుదనువు భూమిఁబడఁగొట్టె, వే కర్ణ మూలమందుఁ
జఱచె నరచేత బిమ్మటఁ జచ్చునటుగ గుండెకాయయుఁ బగులంగ స్రుద్దెఱొమ్మి
నా మహాపార్శ్వనటుగ నాయంగదుండుచంపఁగపులురాముఁడుగడు సంతసంబు
గనిరి రావణుం డాశరశ్మావిభుండు నసురతతియును దుఃఖంబు నందినారు.347

రామరావణ యుద్ధము

తనను వెన్నంటివచ్చిన దైత్యవరులు మువ్వురును జచ్చియుండుటఁబొక్కుచుండి
యిమ్ముమడించిన కోపాన నని నొనర్ప రాఘవునిమీదకే వచ్చె రావణుండు 348
అంత లక్ష్మణుఁ డసురేశు నని నెదిర్చి నిశిత విశిఖవితతి గడు నేర్పు మీర
వీర నవ్వాని ఖండించి పృథివి బడఁగ రామచంద్రునిపై కేగె రావణుండు 349
రామసాస్త్రము వీడె నా దైత్యరాజు వానరులు గుంపు గుంపుగా బడిరి భువిని
దాశరథి గాంచి దాని, గోనండమూని బాణముల వాన ముంచె రావణు శిరంబు
సంధింపన్ ధనువున్ శరంబు రఘువంశస్వామి సంగ్రామమూ
నం దమ్ముండును దాను విష్ణు వల ఆ నాకేశునిం గూడునా
చందమ్మొప్పెను దీర్ఘబాహుఁడును నజ్ఞాతాత్ముఁ డా రామునిన్
సౌందర్యాతిశయున్ నృపాలసుతు కక్షం గాంచె లంకేశుడున్. 351
రావణ బాణ సంజనిత రావము రాముని నారి ధ్వానమున్
రావణ వీరు సైనికులు రాముని వానర సైనికుల్ గడున్
నేవల భీతి మాత్రమున గీడ్పడినారలు గుంపు గుంపుగాఁ
జేరఁ దలిర్పఁ బోరిరి విశేషముగా రఘురామ రావణుల్. 352
రామరావణు లిరుర్వురు రణమునందు స్రళయ కాలయము లనంగ బాణ వితతిఁ
బోర సకలభూత తతియుఁబొందెభయము గగనమెల్లయునిండె మార్గణ చయమ్ము
రామ రావణబాణముల్ రాతి గాగ గగన మెల్లయుఁ గప్పఁగా గాంతి తొలఁగె
సంధకారంబు నిండె నా ఆహవమున లోక మెల్లయు భీతిల్లె నాక మదరె 354
ఒండొరుల బాణముల్ ద్రుంచుమండినారలొండురులఁ జంప యత్నించుచున్నవార
లా రణ సమీపముంజేర నలవి గాద చింత్య మాయె నేరును గూడ చెంతలేరు. 355

ఇరువురు గొప్ప యోధులును నిద్దఱు దివ్యమహాస్త్రవేత్తలా
యిరువురు నేక రీతి విహరించిరిగా రణభూమియందు వా
రిరువురు వీకుచుండిరి రహిన్ శరజాలము వెంట వెంటనే
యిరువురు ఘోరమౌ రణము నేర్పడఁ జేయుచు నుండి రయ్యెడన్. 356

ఇరువురు నీగతిఁ బోరుచు సరకుఁ గొనరు బాణ తతుల సకలాస్త్రములా
యరి వీరు లొకరిపైన నొకరు పరుషఁగ సాగి రంత ఖండింప నొరున్. 357

రౌద్రమంత్రాన మంత్రించి రావణుండు కనుబొమల మధ్య గొట్టె రాఘవు శరాళి
రుద్రమంత్రితశరముల రోష మూని రావణుని బాణములఁ గొట్టె రామవిభుఁడు.
అయిదు తూపుల రాఘవుఁ డాసురేశు పైన వీడె నైదు తలల పాముల గతి
యవ్వి రావణు కవచము నందమణఁగఁ జేసియు వితిగి భువిఁగూలి చేర్పడినవి.
అంత రాముండు మరియొక నాశుగంబు వేయ నద్దాని ఖండించి యసుర నాథుఁ
డాసురాస్త్రంబు వీడఁగ నందు బుట్టి సింహ శార్దూల నాగవిచేష్ట లూను. 360
వివిధ మృగముల ముఖముల విశిఖ జాల మొక్క పట్టునఁ దాకె రాముని రయాన
నంత నాగ్నేయ మహితాస్త్ర మసురుపైన విడిచె రముండు నందుద్భవించి యగ్ని
చంద్రసూర్య గ్రహముఖ్యాల శర వితతియు ధూమకేతుసమానమౌ తూపుల గమి
యాసురాస్త్రంబు సంహార మంతఁ జేసె దానిఁ గని రావణుఁడు కోప మూనియంత
ఆసురాస్త్రము సంహార మగుటఁ జేసి రాఘవుని గాంచి సుగ్రీవ రాజ సఖుఁడుఁ
దక్కఁగల వనచరులును నంతసంబుఁ గనిరి రామసైన్యంబు సంతోషరాశియయ్యె
తనదు దివ్యాస్త్రము లొకండు దాశరథిని భంగ మొనరింపఁ జాలమి పౌరుషంబు
రౌద్రమును బెచ్చు పెఱుగగా రాక్షస పతి వేరు దివ్యాస్త్ర మొకదాని వెడలఁజేసె
దశకంఠుడంత రౌద్రాస్త్రంబు వీడ దశరథసుతుఁడు గాంధర్వాస్త్రము విడె. 365
గాంధర్వ మారీతిఁ గమల నేత్రుండు సంధింప రౌద్రంబు సమసి చల్లారె. 366
సౌరాష్ట్ర మంత రాక్షసపతి వీడె నా రాముఁ డద్దాని నంతంబు సేసె. 367
సౌరాష్ట్రముననుండి చక్రాయుధములు వే రహిఁబుట్టి సల్పినవి తాండవము.
ప్రతిహత మవ్వాని రాముండు సలుప నతిగఁ గోపముఁ గవి యా రాక్షసుండు.
పది శిరంబుల వాఁడు పది శరంబులను పదునైన వానిని బట్టి రాఘవుని 370
గొట్టె మర్మస్థాన కూటంబునందు గట్టిగా తగిలిన కఱకు తూపులను. 371
లెక్క సేయక దైత్యు నొక్క పట్టుననె దిక్కు దిక్కుల వాఁడు తేరిచూడంగ

సర్వావయవముల శరతతితోడ గర్వంబు వాపుచు గట్టిగాఁ గొట్టె. 373
రాక్షసేశుని నొప్పించి రాముఁడంతఁ గొంత విభ్రమించుచునున్న యంత లక్ష్మ
ణుండు వే నేడుచూపుల ఖండములుగ రావణు ధ్వజంబుఁ దెగగొట్టె వ్రాల భువిని
అంత రథసారథి శిరంబు నవనిఁబడఁగనొక్కతూపునఁదెగవ్రేసిముక్కలగుచుఁ
గూల రావణుని ధనువు గొట్టెఁదోడ నా విభీషణుఁడు గద నశ్వాళిఁ జంపె.375
ధ్వజము గూలుట నశ్వముల్ ధాత్రిఁ బడుట గుపితుఁడై విభీషణునినాక్రోశమూని
చంప రథము వీడుచు వైచె శక్తి దానిఁ ద్రోవలోఁ గొట్టె సౌమిత్రి తూపుల విడి
సౌమిత్రి యడ్డమై శక్తిని గొట్ట రాము తమ్ముని పైన రావణేశుండు. 377

మహాశక్తిని లక్ష్మణునిపై వీడుట

మరియొండు శక్తిని మహితమౌ దాని దూరుచు లక్ష్మణుఁ ద్రుంపంగ వైచె.
అది లక్ష్మణుని ఱొమ్ము నందున నెనిమిదిఘంటలును మ్రోగి యెగురుచుఁ జొచ్చె
రుధిర పాతంబుగాఁబడి రోయుచుండి ప్రాణ భయ మొందియుండిన భ్రాతనపుడు
గాంచుచుండియుఁబళయాగ్నిమించు రీతిఁ గదన మొనరించి దైత్యేశు గర్వముడిపి
లక్ష్మణుని ఱొమ్ము భేదించి రయముతోడ వెలికి వచ్చిభూమినిజొచ్చివెలయుచున్న
నా మహాశక్తిఁ జేనెత్తి యంత విరిచె దాశరథి యొక్క పెట్టున దైత్యుఁడు గన.
అటుగ శక్తి విఱుచు నా రాము గొట్టెను బటుతరశరపంక్తి బాహుబలుఁడు
రావణుండు వాని లక్ష్యంబు వెట్టక పలికె రాఘవుండు వానరులకు. 382
చూచి సూర్యప్రభంజన సుతుల నపుడు లక్ష్మణున కప్రమత్తత రక్షణ మిడ
గోరెఁ జిరకాలముగ వేచి కోరుచున్న రావణుం డెదరుగా నేడె రాఁగడంగె.383

చంపెద రావణున్ విడువఁ జాలను నెంతయొ కాల మీతనిం
జంపఁగ వేచియుంటి ననిసల్పఁగఁ బూనినవాఁడు నేటికిన్
దెంపున వర్షకాలమున దీరఁగ దాహము వేచు చాతకం
బింపుగ దప్పి దీర్చి కొనదే జలమున్ లభియించునంతనే. 384

రావణ రాజొ లేక రఘు రాముఁడొ చచ్చుట తథ్య మింక, మీ
రీ వచనంబు నమ్మి సిపుడే శపథం బొనరించుచుంటి, నీ
భూవలయంబునం దొకడె పొంసుగ నుండెడి యిర్వు రందునన్
జావఁగ గొట్టుటో యసురుఁ జచ్చుటయో నిజమౌను నేడెగా. 385

పాయుచు రాజ్యమున్ విపిన వాసము సేయుచు దండకాటవిం
బాయఁగ నయ్యె భార్య సతి పాపి మహాశరుఁ జేతఁ జిక్కుటన్
బాయని దుఃఖ మొందితిని బ్రాపిలి యుండిన ఘోరదుఃఖమున్
ద్రోయుదు రావణున్ రణములో దునుమాడిన పిమ్మటం గదా. 386

ఎవని వధింప నెంచుట సురేశుని సూనుని జంపియుంటినో
ఎవని హతం బొనర్పఁగ గపీంద్రుగ నర్కజుఁ జేసియుంటినో
ఎవని నిమిత్తమై కడలి కేర్పడ సేతువు నిర్మితంబొ వా
ని విభువఁ జంపకుండఁగ ననిన్ విషసర్పముఁ జంపు రీతిగన్. 387

వానరులార మీర లిక స్వస్థతఁ గాంచుడు, పర్వతాగ్రముల్
బూనుచు రామరావణుల పోరు, త్రయీజగముల్ సురాదులున్
గానెడివారు రాముఁ డనగా నెవఁడో తెలియంగ నౌను లో
కాన స్థిరంబుఁగాఁ బలుకఁగా నగు రావణ రామ యుద్ధమున్. 388

నాశలు సోకులు మౌనులు లోకులు దలపంగ నెపుడు లోకోక్తిగనౌ
ఏ కదనం బొనరించెదఁ బోకార్చెద దైత్యరాజు భూమిని వీడన్. 389

అనుచున్ రాముఁడు కదనం బునఁ గడు దైత్యేశుని గొట్టె బోరును విడి వే
జనఁగఁ బరాజయమున రాముని దూపుల వానముంచి ముంచియుఁ దుదకున్.

కయ్యా మొనరించుచుండియే కాంచుచుండె రక్తసిక్తుని తమ్ముని రామ విభుఁడు
అ సుషేణునిఁ గని పల్కె ననుజుఁ గూర్చితనకుజేయాడదనుచుయుద్ధంబు సేయ.

అని నొనరింప హస్త మెటు లాడెడి నా కిక యుద్ధమందు భూ
మినిఁ బడి రక్తసిక్తుఁ డయి మేదినిపై బొర లాడుచున్న త
మ్ముని గని యెట్లు శాత్రవుని బొక్కఁగఁ జేయఁగలాడ, వీరుఁ డీ
యనుజుని కన్న మిన్న యెఁ దొదురు ప్రాణ సమానుఁ డీతఁడే. 392

పడయఁ గావచ్చు భార్యల బంధు తతుల దేశ దేశంబులందు సందియము లేదు
దేశ దేశంబులందు నెందేని గాని భ్రాతను సహోదరుని బొందు వాడు లేడు.393

ఇతఁడు పరుండ భూమి మన మెంతయొ గుంచుచు నుండెఁ జేయి కా
లితనిఁ కనంగఁ జచ్చుపడె నేల రణంబున గెల్పు జానకీ

సతి యిక నేల యీ ధనువు సాకుట యేల మహాబలుండ భూ
పతనుఁడు సోదరుం గనుచు బాహుబలంబుఁ దలంప సిగ్గగున్. 394
కనులమ్రోలనె చచ్చెడి యనుజుఁ గాంచ నంగములు శక్తిహీనము లయినవిగద
బ్రదుకఁ జాలను బ్రతికియుఫలమదేమియనుచు విలపించు రాఘవుఁడనుజుఁగాంచి,
స్రుక్కఁగా నౌనె! రాఘవ చూడు మితఁడు చావలేదయ్య; చచ్చులక్షణముగూడ.
లేదు ముఖదీప్తి సడలదు లేదు మృతుని బోలు లక్షణ మొక్కఁ బైఁబూజ్యచరిత
హృదయకంపనముండె రాజేంద్ర రామ బ్రదికియుండె నీ లక్ష్మణ భ్రాతయంచు
నా సుషేణుఁ డోదార్చి రామయ్య నంత హనుమఁగనిపల్కెఁగర్తవ్యమరయవేగ.
వీర హనుమంత పొమ్ము వే వేగ దెమ్ము జాంబవంతుండు మునుపన్నచక్కఁ కేగి
సకల సంజీవ కరణీ విశల్య కరణి తగ సువర్ణ కరణిని సంధాన కరణి. 398
వాయుసుతుండు వేగమున వచ్చె, మహౌషధి పర్వతాగ్రమున్
వాయు సమాన వేగమునఁ బట్టి కరంబున దెచ్చి లక్ష్మణుం
డీ యసమాన మూలికల నిప్పుడె వే గ్రహియించి ప్రాణముల్
పాయక యుండు గాక యని పల్కఁ సుషేణునితోడఁ గూర్మితో. 399
ఒడలఁగల యలుగు లప్పుడెయూడిపోయి సహజ దేహంబుగాంచిలక్ష్మణుఁడు లేచె
ఆ మహౌషధిమహిమచే నాయువుఁగని సుఖముగానున్న సౌమిత్రి చూడనయ్యె.
వానరులు దేవతలు దైత్య వార మెల్ల హనుమ నాశ్చర్యమగ్నులై కనిరి యంత
ముక్కఁలో సుషేణుఁడు బిండె మూలికలను ఆ రసముఁబీల్చిలేచెరామానుజుండు.
అంత నానందబాష్పము లవతరింప రాఘవుఁడు కౌగిలించుచు లక్ష్మణుఁ గని
లక్ష్మణా నీవె మరణింప రణ మదేల పృథివిసుత యేల? ప్రాణమే వీడఁదలఁతు,
ఓయి సత్యపరాక్రమా, యెప్పునొక్కొ బాస నొనరించి వీడుట పాడియగునె
రావణు వధించి లంకకు రాజుసేయ నా విభీషణుని బ్రతిజ్ఞ నీపు గనవొ. 403
అనుజుని నిమిత్తమై యీ నిరాశ తగదు రాక్షసేశ్వరుఁ జంపుచు రణమునందు
ప్రతిన నెరవేర్చి కొనఁదగు రామ విభుఁడ పెద్దలగువారి లక్షణ మిద్ది యగుట.
వీరుఁడ రాక్షసేశ్వరుని వీరరణంబునఁ జంపుమీ వెనన్
ధీరుఁడ, జానకీ సతిని దేవి గ్రహింపఁగఁ బూను నిన్నుఁ దాఁ
జేరిన నా విభీషణుని చెప్పిన చొప్పున రాజు సేయుమీ
ఆ రవి పశ్చిమాంబుధి లయం బగు లోపల రామ భూవరా. 405
అని పల్కె లక్ష్మణుండంత రామునకు.

రామ రావణుల కడసారి రణము

మును పరాజయ మొందిన దనుజ విభుఁడు వేరు తీరున రణమూన వెడలి వచ్చి
రాఘవుని దాకె; రాముండు రయముతోడ దూపులను వీడె దైత్యుని దూల గొట్ట.
ఘోరరణము సాగె ఘోషిల్ల దైత్యులు రామ రావణులకు రక్కసులకు
దైత్యనాథు నస్త్ర తతులను రాముండు వారణ మొసఁగించి వరలుచుండె 407
అసురుడంత గాంధర్వమహాస్త్రము విడ దానినే వీడె రాముండు దనుజుఁడపుడు
వీడె, దైవాస్త్రమును దానె వీడె రాఘవుండు నొండొంట విఫలమై పోయిన వవి
దైత్యనాథుండు రాక్షసాస్త్రమును వీడె పాము తలకంటి తూపులు బయలు వెడలి
దశదిశలు గ్రమ్మి రామునిఁ దాక రాగ గారుడాస్త్రంబు వీడె రాఘవుఁడు తోడ.
గరుడపక్షుల శరతతి గడగి దాని దెసల నంటిన పాములఁ దినఁ గడంగె
రాక్షసాస్త్రంబుగూడఁ బరాజయంబు గాగ గోపించి మించె రాక్షస విభుండు 410
తేరున నుండి రావణుఁడు ధీరుఁడు రాముఁడు నేల నుండియున్
బోరుటచే సమాన మగు పోరుగ లేదని యింద్రుఁ డెంచి కం
గారుగ దేవతారి కనఁగా గల డంచు జయంబు, తోడనే
తేరును వింటనిన్ శరతతిన్ గవచంబును శక్తిఁ బంపుటన్. 411
ఘోరకలి తేరును గొనుచున్ భూతలికిం దెచ్చి రామ భూపతి కిడఁగా
నాతఁడు దాని గ్రహించుచుఁ బ్రీతిని బోరాడసాగె వీరరణంబున్. 412
ఇరువురు వీరులు నొప్పించి రొకరి నొక రని ధ్వజముల ఛేదించుచునున్
దురగములం గొట్టుచు వే మరణంబు గనంగ వైరి మార్గణతతులన్. 413
సురరాజు రథమున వరలి రాముండు సురవైరిఁ జంప నాతగ పంక్తి విడువ
గుక్క ద్రిప్పుటకైన గుదు రేమి లేక గ్రక్కునఁ బడెడి మార్గణములచేత. 415
ఒడలెల్ల రక్తంబు జడివానఁ దడియ బడలిక గాంచె రావణుఁడంత కొంత. 416
తనదు దివ్యాస్త్రములుగూడ రాఘవుని గొంచమైనను నొప్పింప కుండ వ్యర్థ
మగుట నొకమహాశూలంబు నపుడుచేతఁ గొనుచు గిరగిరఁ ద్రిప్పుచు గనుచునాము
నీపును నీదు సోదరుఁడు నిల్వరు జీవముతోడ నింగికిన్
బోపఁగలారు రాక్షసులఁ బోరునఁ జచ్చిన వారిఁ జేసి నా
దేవవరప్రసాద మిది దీనిని వైచెద శక్తియుక్త మం
చా వరశూలమున్ విడిచె నయ్యది సల్పె మహాధ్వనిన్ వెసన్. 418

భూమీ కడలీ నింగి భూతంబు లన్నియు గంప మొందె శక్తిఁ గదులు నంత
రాఘవుండు వైచె దన కింద్రుఁ డంపిన శక్తి నంత శూల శక్తి పైన. 419

శక్తు లొండొంటిఁ దాకగ శకల మౌచు నాశరుని శూలము పుడమి నంతఁ గూలె
వానరులు సురలును మోద వారాశు లనఁగ జయ మహా నినదంబుల సల్పినారు.

రాముఁడు తృప్తిఁ బొందఁ డటు రావణు శూలము ద్రుంచి వేసియున్
గోమునఁ బోవు గుఱ్ఱములఁ గొట్టె సురారిని మొమ్మునందినన్
మోమునఁ గొట్టె గట్టిగ నమోఘమహాశిఖత్రయంబునన్
రాముని దెబ్బకాయ సురరాజు కడుం గడు విహ్వలుండుగాన్. 421

దైత్యరాజుఁ గాంచి రాశరథి పలికె వీరవరుఁడ వీవ, వీరు రీతి
మాట లాడెదవహ! మాటాడఁ జెల్లునే? దొంగఁ వగుచు సీతఁ దోడ్కొనితివి.

కానన సీమయం దొరులు కానని రీతిని దొంగవై జన
స్థానములోన నొంటరిగ జానకి యుండుట గాంచి బల్మిచేఁ
బూని హరింపవే యపుడె పో నిను జంపెడివాడఁ జూచినన్
గాని యదృష్టవంతుడవు కానఁగఁ జాలను నేటి దాక నిన్. 423

భర్త లేని యెడల భార్యను హరియించి యేనె శూరుఁడ నన నెటుగఁ జెల్లు
దుష్టకార్యపరుఁడ దుర్బుద్ధి గర్వింప నగునె, నీచ, శూరుఁడ నన తులువ. 424

శూరుఁడవే కుబేరు ననుజుండవు సర్వతపోబలంబునున్
గ్రూరుఁడవై త్యజించితివి కొంకక సీత హరించి పూజ్యు లె
వ్వారలు గాని మెత్తు రొకొ, పాప ఫలం బిపు డొందు కాలమే
చారసిలెం గదా, యముని చగ్గర కంపెద నిన్ను నే వెసన్. 425

అస్మదీయ శరంబుల నవనిఁ గూలు దీప్తకుండలయుతము త్వదీయ శిరము
సీడ్చు కొనిబోవు నక్కలే యింకఁదూపు గమి స్రవించురక్తముద్రావుగద్దలగమి
అని రాఘవుఁడు వైచె నాయాశరు పయి కని విననట్టివో కఱకు తూపులను.

అప్పుడు రామమూర్తి విదితాత్ముఁడు గాంచెను గంటి మింగలం
దొప్పుగ నెల్లె యస్త్రతతి యుద్ధము మౌట, మఱింత శక్తిమై
యొప్పుచు రాఘవుండు సుర యోధుని రావణుఁ గొట్టె తూపులన్
జెప్పఁగఁ జాలఁ డేమియును జేష్టల దక్కొ ననిన్ విడెన్ వెసన్. 428

భ్రాంతచిత్తుఁడాయెఁ బట్టు దప్పెను మెయి హస్త మాడ దాయె నని నొనర్ప
అమ్ముఁ బట్ట లేదు స్వాధీనమున లేవు మనసు నొడలుగూడ దనుజ పతికి. 429

అది గమనించి సారథి మహారథమున్ మరలించె వెన్కకున్
బదిలము గాగ నుండు నొక వాడకుఁ దీర శ్రమంబు తీనికిన్
బది తల లున్న రావణుఁడు భగ్నుఁడ సారథిపైన లేచి యి
య్యది యొకొ నీవు చేయఁ దగునాఁ అవమానము గాదొ నా కహో, 430

సారథి వైరినిం దునుమఁ జాలని పంచగ నం దలంచితో
ధీరుఁడు గాడు వీడని ముదిం దల పూనిన వాడ వొక్కొ, నన్
బౌరుషహీనుఁ డీతఁ డని భావనఁ జేసితివో పరాక్రమం
బూరయ లేని వాడ నని యస్త్రవిహీనుఁడ నుంచు నెంచితో. 431

మాయ లెఱుంగ జాలని యమాయకుఁగా ననుఁ లక్ష్యపెట్టవే
స్వీయమతాను సారమునఁ జేయవె శత్రుసమక్షమందు నా
యీ యరదంబు దోలితివె యీ గతి వెన్కకు రావణుండు వె
న్నీయ డటంచు నీ వెఱుగ వే అరితంత్రములోనఁ జిక్కితే. 432

చికకాలానుగతంబు నా యశము నీచేఁ ద్రోయఁగా నయ్యె నా
శరనాథుండు మహాబలుం డని మొనన్ సాధింపఁగాజాలు దు
ష్కర కార్యంబుఁ బరాక్రమాన్వితుఁడు ముక్కాలంబులం దాతఁడే
యరులం గెల్చు నటన్న నా యశము రాయం జాలితే నేలపై. 433

శాత్రువులు లంచ మిచ్చిరాఃశత్రుభయమె నీకుఁ గల్గెనాఃయిటుచేయనాకుఁ దగునె
మిత్రుఁగువార లీగతి మెలగుదు రొకొ, నిన్నెగనితిఁ గృతఘ్నుని నీచ హృదయ.
అనుచున్ నిష్ఠుర మాడిన దనుజేశ్వరు గాంచి నయము దనరఁగ సూతుం
డనియెన్ నీయెడ భక్తి నె యనిసుండి మరల్చినాడ నరదము రాజా. 435

నీ యన్నము దినుచుండియు నీ యుపకృతి మరుపగలనె నీపన బాధం
జేయఁగఁ జాలమి యలసట వాయఁగ ననుఁ దెచ్చినాడఁ బ్రొక్కకు రాజా. 436

ఈ రథాశ్వములునుగూడ నెండ వలనఁ జెమట వానచేఁ దడియుట చేత రయము
వీడినవి యుద్ధసరణిని ఁజాడలెరిగి సారథి ప్రవర్తిలుట మంచి సారథి కగు.
నీ యాజ్ఞ నెఱవేర్చి నీ ఋణం బేసు వాయుదు నని సూతి వాక్రుచ్చె నపుడు.
అసుర రా జంతతో నా సూతి మెచ్చి వ్యసనంబు విడనాడి వే బహుమతుల. 439

ఆతని కిచ్చుచు నరదంబు నడిపి సీతేశు నెదురుగాఁ జేర్చఁగాఁ జెప్పె. 440

సారథి తేరును సవ్యంబు గాగ నా రాము కభిముఖమొ రీతి నిల్పె. 441

అగస్త్యుని ఆదిత్యహృదయోపదేశము

వచ్చె నగస్త్యుండు వరరాము రణము మెచ్చుచు విజయంబు వెచ్చుగాఁ గోరి.
అలయుట రణమున నసురుండు రాగ సొలయుచుఁ జింతించు శూరుని రాము.
కనిరామ, రాఘవా, యని చెప్పఁ దొడఁగె నెనలేని అదిత్య హృదయంబు నంత.
వడి నాదిత్య హృదయము నెప్పుడు మూడు తడవులు చదువు బూర్తిగ భక్తిన్
విడువక వాడే సతముం గడుగడు బలవంతుఁ డగుచు గాంచెడి జయమున్.445
ఉపదేశ మొనరించె నొందఁగా జయము రిపులు నశింపగ సఫలంబు గాగ.
పాపహరము భయహరమ్ముఁబరజయమ్ముగలుగుభాస్కరస్తోత్రంబుసలుపునంత
అనియగస్త్యుండు వెడల నా యాత్మవిదుఁడు స్తోత్రమొనరించె ముమ్మారు
సూర్యుఁడలఁచి. 447

అంత నా హిరణ్మయవపుఁడా దినేశుఁ డంబర చరుండు దివ్యతేజంబు వాఁడు
ప్రీతి బ్రత్యక్షమై పల్కె వీర రామ రావణుఁడు చచ్చు, నింక వే రణమునందు.
ఆ మాట లాలించి యా రాము విభుఁడు ధీమంతుఁడై బోరఁ దే కెక్కి చనియె.
అప్రదక్షిణముగ నారావణుఁడు వ్రపసమానమౌ వర రథం బెక్కి. 450
వచ్చుచుండుటయుంగాంచి చచ్చు నితడు మాతలీ చూడుమంచనె సూతుకపుడు
రావణాభిముఖంబుగ రథము నడుపఁ గోరె రాముండు దేవేంద్ర సారథి విని.
రాము నాజ్ఞను బాటించి రావణాభి ముఖముగా రథము నడిపెఁ బోవు నపుడు
దుమ్ము లేచి రావణు దేరుఁగ్రమ్ము కొనఁగగోపమునరావణుఁడువీడెతూపుగముల
అంత నింద్రుఁడంపిన విల్లు నాశుగములఁ బూని రాముండు పోరాడఁ బూనినాడు
రామరావణ యుద్ధాన రాము జయముఁ గోరు వారెల్లరును మింటఁ జేరినారు.
ఆ పరస్పరాభిముఖులు మహారణమ్ము సేయుచుండి రుత్పాతముల్ సెలఁగి రావ
ణుండు చచ్చు సూచనఁ జేయుచుండుట నవిగాంచియునురావణుండనిగడగినాడు
పిడుగులును బెద్దకొఱివులుఁ బడినపపుడు మింటిపై నుండి రావణు వెంటనంటి
గ్రద్దలు తిరుగుచున్నవి కటికి నిశగఁ బగలె లంకాపురంబు చూపట్టె నపుడు
నక్కగమి యఱచుచు నిప్పు గ్రక్కుచుండెఁ బెద్ద నుడి గాలి దుమ్ముతో వేగలేచి
రావణుని కన్నుఁగప్పుచు రణ మొనర్ప బ్రతిహతంబుగ నుండె రావణునకపుడు
రామునకు శుభము సూచించి రావణునకశుభనిమిత్తముల్సూచించుచుండదనుజ
వారము గనెను భయము గనిరి రాముఁ డా శుభ సూచనస్తోమముఁగని.
రావణుఁ జావును రాముదు గమ్ము జయము నుతాహంబు జనియింపఁ బోరు. 458

చూరి ద్వంద్వయుద్ధంబంతఁ బ్రబల మయ్యెనుభయ సైన్యంబులనివీడియుభయవీర
పరులఁ జూచుచు విజయంబు నరయుచుండ విజయ నాదంబె యిరుదెసఁబెద్దవయ్యె
అద్భుతంబైన ఆ పోరు నసురబలము వానరబలంబు నాశ్చర్య మూని గనుచు
సాయుధంబుగ నెత్తిన హస్తమటుగ నుంచుమఁ జలింపకయె నిల్చియుండెనంత.

రాము ధ్వజముఁ గూల్చ రావణ బాణంబు వ్యర్థ మయ్యె రాము నాశుగంబు
దైత్యనాథుఁ జెండ ధాత్రి గూల్చె దానఁ గుపితుఁడయ్యె దైత్య విభుఁడు. 461

రామ రథాశ్వముల్ బడ ధరాస్థలిపైఁ బదునైన మార్గణ
స్తోమముతోడ రావణుఁడు భూరుఁడు గొట్టఁజలింపకుండుటన్
రాముఁడు లోకరక్షకుఁ డరాతిభయంకరుఁ దేరుతోడుతన్
భూమికిఁ బ్రగుంగ వైచె శరముల్ పరిఘుల్ ముసలాదు లెన్నియో. 462

అన్నియును వ్యర్థమై పోయె నాకసంబు నిండునట్లుగఁ దూపుల దండు విడిచె
రాఘవుఁడుగూడ విడె బాణరాజి వీరు లిరువుర శరపంక్తి గగన మెల్ల నిండె.

ఒకరి నొకరు నొప్పించుచు నొచ్చుచుండి యొకరిచేతకు బదులు వేరొకరి చేత
యొప్పి తీసిపోకుండఁగా నొకరి కొకరు యుద్ధ మొసరించుచుండి రాయోధవరులు
జలధులు భీతిఁ జెందినవి సర్వజగమ్ము భయమ్ము నొందె భూ
స్థలియు వడంకెగా కుతల దానవులుం జలియించినారు మౌ
నులు తపియించి రంతట నినుండు దివిన్ వెలుగుం ద్యజించెడిన్
జలనము వీడె గాలియును సంగర రంగ భయంకరస్థితిన్. 465

బ్రాహ్మణులు గోవులు సుఖాన వరలుగాత సృష్టి సర్వంబు శుభమునఁజెలఁగుగాత
రాముఁడె జయించుగాత యీ రావణునని జపము సేసిరి దేవతల్ సకలమునులు
సాటి యాకసంబున కాకసంబె యగును సాటి సాగరంబున కెంచ సంద్రమె యగు
రామ రావణ భయద సంగ్రామమునకు సాటి రామరావణ ఘోరసంగరమ్మె
అనిరి గంధర్వ్ లాయని గాంచుచుండి కనుచు నాశ్చర్య మాకాశ మందుండి

రాముఁడు రావణ శిరంబులఁ ద్రుంచుట

అటుగ మహారణంబు వివిధాయుధముల్ గురిపించుచుండి వే
పటుతర శక్తిదాకి రథు వర్యుని నొవ్వఁగఁ జేసి సారథిన్
గటు వగు సాయకవ్రతతిఁ గట్టిగఁ గొట్టి యతండు నొవ్వగా
నట విడి రాఘవున్ వనచరావళిపైఁ బడె వారిఁ జంపఁగా. 469

అని గని రాఘవుండు విదితాత్ముఁడు దాకుచు రాక్షసేశునిం
బసులును నూరు వేలుగను బాణ పరంపరఁ బోరు సల్పుచున్
దుడుకహి వంటి బాణముల తోడ సురారి శిరంబుఁ గొట్టఁగా
దృటిఁ దెగి నేలఁ గూలె తల తీఱగు మండల మండితమ్ముగా. 470

పది తలలవానితలభూమిఁబడినయంతమొలిచెఁదలయెండుదానిరాముండు ద్రుంచ
మరల మొలిచెను వేరొండు శిరను దానిఁ గూడఁదెగఁగొట్ట రాముఁడుతోడఁదోడ.

శిరము వెంబడి మొలకెత్తె శిరము నవ్వి భూమిఁబడునంత వేరొండు పుట్టుచుండె
నటుగ నూరు నొనటిఁ ద్రుంచె నా రఘుపతిరావణాసురశిరముల రయముతోడ.

అంత రాముండు చింతించె నంతకంత నేవి మును జంపె మారీచు నేవి ఖరుని
దూషణు వధించెనో కబంధు దునిమెనొ విరాధుఁ బరిమార్చెనో యాశరంబు
లిపుడు వ్యర్థ మాయె రావణుఁ జంప ననుచు మదిని. 473

అంతఁదలపోసి రణ మూనె నంతకంతఁ దీవ్రతరముగ రాముండు దీనిఁగనుచు
రావణుఁడు గోప మూనుచు రాముపైనఁ గదల ముసలంబులను వాన గాగవిసిరె.

ఆగ్రహాయత్తచిత్తుఁడా యసురరాజు రావణుని జంప యత్నించు రామరాజు
రథమేతులై దివిఁజేరి రణమొనర్చ నొకటదిగి భూమి రణమానుచుండి రొకట.

విలుకాం డ్రిద్దఱు యుద్ధ లాఘవ మహా విజ్ఞుల్ సదా వీర వ
ర్యులు శస్త్రాస్త్ర యుతుల్ సముల్ దపసులున్ రోషించి విశ్రామముం
దలపం బోవరు సప్తరాత్రములు యుద్ధం బూనినా రీ గతిన్
గలతం జెందక రే బవల్ క్షణమ యేన్ గాలంబుఁ జేఁజాలకే. 476

అటుగ నొండొండుఁ జంపెడి యత్నమెల్ల విఫలమై పోరుచున్నారు వీరవరులు
రాఘవుని సూతుఁడది గని రాముతోడఁ బలికె విజయంబు గాంచెడి పరమవిధము

అరి కాయువు దీరెనుగాఁ బరిమార్చ ముపేక్ష యేల? బ్రహ్మాస్త్రమునన్
వరుణంబిదెగాఁ బన్నఁ రె సుర లంచనె మాతలి రథ శూరున కంతన్

అగ్నిసమానంబు ననిలు వేగసమంబు నతుల దివ్యంబు బ్రహ్మాస్త్ర మపుడు
సకలభూతంబుల సారాంశనిర్మిత మహితతేజమ్మ బ్రహ్మాస్త్ర మపుడు
సర్వాస్త్రశస్త్రాది సకలంబు సమయించు నదిభయంకరము బ్రహ్మాస్త్ర మపుడు
వజ్రాయుధము మించు వరబలయుక్తంబు ననిజయంబిచ్చు బ్రహ్మాస్త్రమపుడు

అల అగస్త్యుండిడిన బ్రహ్మాస్త్రమపుడుఆయహి పతితుల్యంబుబ్రహ్మాస్త్రమపుడు
రహి రయంబున రాఘవ రామ మూర్తి గొని శరంబున మంత్రించి కూర్చెవింట
ఆకర్ణాంతము నారి లాగి విడ బ్రహ్మాస్త్రి ప్రబాణంబు నా
సోకున్ బక్షమునందుఁ జొచ్చి కడు సంక్షోభంబు సంధిల్లగా
వీకన్ జంపుచు వానినిన్ వెలికిరా వీ పంతయుం జీల్చుచున్
దూకెన్ భూమికి రక్తసిక్త మగుచుం దూణీరముం జేరఁగన్. 481

ఆ భయంకరమూర్తి దైత్యాధినేత ఆ మహాతేజుఁడు పరాక్రమాన్వితుండు
శరహతిని జేసి ప్రాణముల్ జారవిడిచి రుధిరమునఁగూలె భూమికి రథమునుండి.
హతశేషమైయున్న యాశరబలము మతి చెడి పాఱెను మఱలి చూడకయె. 483
రావణ మరణంబు రాముని జయము నా వనచర తతి కానంద మొసఁగె. 484

అరిఁ బరిమార్చి రాముఁడు మహాగుణవంతుఁడు మిత్రకోటితోఁ
బరివృతుఁ డౌచు వా రొనరుపం గల పూజల నందుచుం సురే
శ్వరుఁ డనఁ గొల్వు దీర్చెఁ దన వానరు లాడు సుభాషితంబులం
బరమ సుఖావహుం డగుచుఁ బట్టిన యట్టి ప్రతిజ్ఞ దీరుటన్. 485

రాఘవుని చేత మరణంబు ప్రాప్తమైన అన్నఁగని విభీషణుఁడు మహార్తిఁ జెందు
సోదరవియోగ మెంచుచుఁ జూచి శవము నతని సద్గుణంబులనెంచునతులవ్యథను

రావణ వీరమూర్తివి, పరాజయ మొందనివాడ వెప్పుడున్
నీ వహా పండితుండవును నేర్చినవాడవు సర్వవిద్యలన్
నీ విల దుమ్మునందు శయనించితివే యిటు లుత్తమోత్తమా
నీ వల పాన్పు వీడి కన నేరవుగా విధి వ్రాత మిందుగా. 487

వినవే నా నుడి నేను ము న్ననితిఁ బాపించెం గదా యట్లె భూ
తనయన్ రాఘవు కప్పగింపవు గదా, ధర్మంబుఁ బాటించి నీ
తను రాఘవున కిచ్చి యున్న యెడలన్ దైత్యోఘ మెల్లన్ వినా
శన మీ రీతిగఁ గాక యుండెడిది దోషం బూని పాడైతివే. 488

ఇంద్రజి ప్రహస్తుఁ డాదుల నీవు నమ్మి కుంభకర్ణుని బలమెంచి కోతుల గమి
సరకు సేయవు రాఘవు నరుని గాఁగఁ దలఁచి నశియించినావహా దైత్యనాథ.

మోహవశుఁడ వౌచు మూర్ఖుండ వైతి నీ యెవరి హితము చెవికిఁ జేర్పకుండ
తుదకు రణమునందె తుదముట్టి జీవంబు అన్న వగుట నార్తి యలముచుండె.
సర్వ నీతు లెఱింగిన సకలుఁ డరిగె లోకముల నెల్ల బలుఁడు భూలోకము విడె
అతుల ధర్మస్వరూపుండె యరిగె దివికి వీరవరుల నుత్తముడహో వెడలినాఁడు.
రవియె భూమిఁ బడినటుగ భువిని బడితె! తమమునందలి శశిరీతి ధాత్రి బడితె.
అగ్ని చల్లారి నట్లీవె యవనిఁ బడితె తొలఁగె నుత్సాహశక్తికిఁ దోడు భూమి.
ధృతియె చిగురుగ సహనమే యతుల పుష్పముగుచుఁ దపమెన్న దార్ఢ్యమై
యమిత శౌర్య
మూలమైన రాక్షస రాజ భూమిజంబు మహినిగూలె రాఘవ మహా మారుతమున.
రావణ నుదేభ మిష్వాకు రాజసింహమునకుఁ జిక్కి ప్రాణము వీడి భూమిఁ బడియె
రాఘవపయోధరం బార్చె రావణాగ్ని నింక బలుకండు సోదరుఁ డింక లేఁడు.
అని విలపించు విభీషణుఁ గని యోదార్చుచు రఘువరు డనియెం దగ నా
తనికై దుఃఖింపం దగ దనిఁ బోరుచు వీరుని వలె నరిగెన్ దివికిన్. 495
క్షత్రధర్మంబుఁ బూనుచుఁ జచ్చియుండె వీర ధర్మంబు నేర్చిన శూరుఁ డాతఁ
డని మృతినిగాంచి స్వర్గమ్మె నభిలషించియుండె నతనికై దుఃఖించుచుండరాదు.
వైరిఁ జంపునో దాఁ జచ్చునో రణాన నిశ్చయింపంగ దరమె యేనికిని గాని
జయ మపజయమ్ము రెండును సమములె యగు శూరునకు నీ వెఱుంగవే శుద్ధచరిత.
పుట్టువాఁడిల నెప్పుడో గిట్టఁడొక్కఁ; డాని గమనించి వరమార్థదాయకంబు
నైన ప్రేతకర్మలఁ జేయఁబూను మింక ననుచు రాఘవుఁడనె రాక్షసానుజునకు.
తాకి చెలియ కట్ట సంద్రంబు భగ్న మయ్యెఁడి గతి రావణుఁడు ని న్ననిని దాకి
యపజయం బొందె హతుఁ డాయె నతుల బలుడు మున్నెఱుంగఁ దపజయంబు
నెన్నఁడతఁడు. 499
మరణ మతడొందె వైరంబు మాసిపోయె మనకు గార్యంబు నెఱవేరె మరచి వైర
మతని కొనరింపు సంస్కార మనఘ నీవు బాంధవుఁడెయింక నాకునీవలెనతఁడు.
రామ జయంబు రావణ పరాజయమున్ మరణంబు వించు నో
రాముఁడ రాజపుత్ర యని రావణ నాథుఁడ యంచు నంగనా
స్తోమము రావణాసురు సతుల్ విలపించుచు నోర్వ లేక సం
గ్రామ తలంబునన్ శవము గాంచఁగ వచ్చిరి దుఃఖితాత్మలై. 501

జడలు విడిపోయి వెండ్రుకల్ బడ ముఖాల లేగలను బాయు గోవుల రీతి గాగ
బ్రధిత పతిఁ బాసి వనితలు రుధిరమయుని వెదకినేడ్చుచు గనిరంతఁ బీన్గులందు.
అతిపరాక్రమశాలి మహాశరీరు నతులతేజుని నీలాంజన తుల రాశి
విగతజీవుని రావణ విభుని భూమిఁ బడి కనుల మూసియుండిన పతినిఁ గనిరి.
విసశలై వారు జీవంబు వీడి దుమ్మునం గల శరీరమునఁ బడి ప్రెంగి ప్రెంగు
చుండి శోకంబు నేడ్చుచుండి రంత రావణుని భార్యలాహవ రంగ భూమి.504
ఒకతె కౌగిటఁ జేర్చి యొక లెల్ల వేరొండు పాదయుగళంబును బట్టి యేడ్చె
అతివ మఱొండు కంఠాలింగన మొనర్చి భుజమంటి యొక నారి పొక్కుచుండె
మొగమును గని యొండు మూర్ఛిల్లె నంతట నొకతె యొడిని దలనుంచి యేడ్చె
అంద ఱచ్చట సతు లాక్రోశవళు లౌచు కన్నీట శవమును గడిగి రంత 505
ఇంద్రు యముని కుబేరునినెవ్వఁడెపుడుభయమునొందించియుండెనోవాఁడెబుధులు
సురలు నెవ్వాని భీతిచే స్రుక్కువారొ వాఁడె భువిఁబడె రాముని తోఁడఁ బోరి. 506
సుర దానవ రాక్షసు లెవ్వరుఁ జంపఁగ లేనివాఁడె పడియెన్ భువిపై
నరుచేత హతుండయి, యే పరికరములు లేక నడిచి వచ్చియె చంపెన్. 507
హితుల మాట వినక యేల సీతను దెచ్చి హతుఁడవైతి వీవు యసుర తతియుఁ
జచ్చె బలము గలిగి చావు తప్పక బోయె బలము లేని వాని వలన నీకు. 508
ఇపుడు నీవు మేము నెల్ల రాక్షస తతి చచ్చినారము గద సకల లంక
పీన్గు పెంట యయ్యె వినవైతి నీ మేలుఁ గోరి చెప్పియున్నవారి మాట. 509
హితుఁడు విభీషణుండు తొలినే నుడివెన్ హిత మెంచి యట్లు భూ
సుత నిడవాయె రామునకుఁ జొప్పడ కుండగ దుఃఖ మిట్లు నీ
సతులకు వేరు దిక్కెవరు? చచ్చిరి మా కగువార లెల్లరున్
గతిఁ గన మాకు లేరు కల కాల మనాథలఁ జేసి పోతివే. 510
చింతింపఁ బని యేమి? చేసితీవిటుగ నింతకు విధియె చేయించె నీ రీతి
దైవవిధిని నెవరు దాట గా గలవార లర్ధ కాము విక్రమము లేని
రాజు నాన యేని రాకుండ దప్పింప నోపునే విధి: మీర నోప రెవరు 512
కానున్న దెప్పుడు కాకమానదని యెన్నుచు శోకింపుమన్నారు సతులు 513
అని విలపించెడి భార్యల గని విసఁడాయెఁ బలు కొండు గాంతల కనడా
చనిపోయిన రావణు డా తన మందోదరికిఁ గూడ ధాత్రిం బడుటన్. 514

మందోదరి విలాపము

ఓయి కుబేరు తమ్ముఁడ మహోన్నతుఁడైన సురేశుఁడున్ మునుల్
నీ యెడ భీతిమై నిలున నేరక నీ సును ముందుఁ బాఱిరే
యీ యెడ మానవుం డొకఁడె యీగతిఁ జంపినవాఁడు నిన్నహో
ఓ యసమానశక్తుఁడ, మహోజ్వల తేజుఁడ రావణేశ్వరా. 515

మానవులు చొరఁజాలని మహిత లంక నుండు రాజగు కామరూపుండ వీవు
మానవుడు రాముచేఁబడి మడియుట విన నమ్మఁదగినది యగు విషయమ్ముగాదు
అతుల దివ్యబలపరాక్రమాన్వితుఁడవు సకలసైన్యయుతుండవు చంపు టరయ
మనుజమాత్రుండు రాముని మహితకార్యమనఁగఁజెల్లదురాముఁడుమనుజుఁడొక్కొ
దాశరథి మనుజుం డని తలఁపరాదు ఆ జనస్థానమందు నీ యనుజు ఖరుని
మడియఁ జేసెను మానవ మాత్రుఁ డగునె రాముఁడుమనుజమాత్రుండెరాఘవుఁడు

వనచరుఁడైన నా హనుమ వచ్చుట లంకను జొచ్చి యుంటయున్
విని కని యున్ననాఁ డతని వీర్యము పెంపు గ్రహించి యాతనిం
బనిచిన వాఁడు మానవుఁడు మాత్రము గాడని నాడె యెంచి నా
మనమున భీతి వుట్టె రఘు మాన్యుఁడు రాముఁడు మానవుండొకో.

బంటెంత యెంతయో బలవంతుఁడైన బంటు బంపిన వాని బలమెంత యెంతొ
అనినాడె నా మది యలజడి వుట్టె హనుమంతు విభుఁడెంచ నవతారమూర్తి 521

భయకరాకారవానరుల్ వనధి కెపుడు సేతువును గట్టియుండిరో చిత్త మపుడె
శంకఁగనెమానుషుఁడుదాశరథియనుచు మనుజమాత్రుఁడెరాముఁడమానుషుండు.

కాక రామ రూపంబునఁ గదనమందు హత మొనర్పగ వచ్చెనో నా యముండె
కాక సురరాజు వచ్చి లోకైకవీర రాము రూపాన జంపెనా రణమునందు. 523

ఇంద్రుఁడు యముండు నీ దరి కెటుగ వచ్చు వారు నినుజూచునంతనే పాఱువారు
వారి రూపంబుఁ దాల్చినవాఁడు గాడు దాశరథి వారి మించుచుఁ దనరు వాఁడు.

అల్ల సనాతనుండు పరమాత్ముఁడు పుట్టుక చావు లేని వాఁ
డెల్లత్రయీజగంబులను నేలు మహామహితుండు శాశ్వతుం
డెల్లపుడున్ సృజించుచు లయించుచుఁ బెంచెడివాఁడు సృష్టి నా
సల్లలితస్వరూప రఘుచంద్రుఁడు రాముఁడు మానవుండొకో. 525

శంఖచక్రగదాధర సకలమూర్తి సతము శ్రీపత్సవక్షుండు శ్యాములుండు
నా యజయ్యుండునాదినారాయణుండెరాముఁడగుఁగాడు మనుజమాత్రంబువాఁడు.

సకల ముసీశ్వరుల్ సురలు సాధుజనాళియు క్షోభఁ జెంద నో
వికలదురాత్మదుష్కృతుఁడ, వీరుఁడు రాముని గాగ విష్ణువే
ప్రకట నరాంశతోఁడ భువి వర్ధిలి నిన్ను వధించె, లోక కం
టక, ప్లవగంబులై సుర గణమ్ములు వుట్టి సహాయ మూనెగా. 527

ఇంద్రియంబులజయియించి యీపుసున్ను మూఁడుజగములవిజయంబె పొందినావు
ఇంద్రియవశుండవై నే డిల నీల్గినావు నీ తపము సకలమ్మును నేలఁగూలె. 528

పలుమరు చెప్పియుంటి పగ వద్దని రామునితోఁడ నీకు నీ
విలఁ గని యున్న సీత నిడి వీరుని రాఘవుతోఁడ సంధికై
పలయు బ్రయత్న మూను మని వీనుల కెక్కెనె నాదు మాట నా
ఫలితము నేడు పొందితివి పాపఫలం బిది కాదె నాథుఁడా. 529

కామివై సీతఁ దెచ్చితి వింతవఱకు వచ్చె గదఁ యకారణముగా వైర మబ్బె
స్వజనము చచ్చె సిరియును సమసెఁ దుదకు నాథ, నీ శరీరమును వినాశమయ్యె.
ఆ యరుంధతి రోహిణి నతుల సతుల మించుఁ బాతివ్రత్యమున నంచెంచవైతి
పూజనీయను సీతను భూమిపుత్రి నీవు చెఱబట్టితే యది నీకుఁ దగునెఁ 531

భూమి కెనయగు నోర్పున భూమిజాత మంగళకరంబు శ్రీ సమ మాన్యచరిత
భర్తృపాదానువర్తిని వనజనేత్ర యామె యసురె గొట్టి నిను లయంబు గాంచ
మైథిలిని గూడ నెంచి కామమున నామెఁగుటిలగతి దెచ్చియుంటివా యటవినుండి
ఆ పతివ్రత తపసు మహాబలంబె వాంఛితము దీరకుండ దహించె నిన్ను 533

సీతను మించి రూపమునఁ జెల్వగు చేడియ లెంద లెందఱో
ప్రీతి గలట్టివారు కలరే భవదీయసతుల్ గనంగ నీ
సీతకుఁ దీసిపోవుదురె చేతులఁ దోడ్కొని వచ్చినావె యీ
సీతను నీదు మృత్యువును జీపము వీడితె కాముకుండవై. 534

ఏ నిమిత్తముఁ జూపక ఏనిఁగాని లయము గాలింపఁడా యమ రాజు నిజము
జానకీ కారణంబుగఁ జంపె నిన్ను లేక నీ వహా సీత నిట్లేఁ తెత్తు. 535

వీర మృతుఁడవై తివి నేనొవిధవనై తిబాములుదొలంగియిక సీతవడయు సుఖము
ఏ ననాథనై యే పంచ కేగఁగలనుఁ దిక్కు కాగల వారెల్ల దివిని గలరు 536

తండ్రి విశ్వకర్మమయుండుఁదనుజవిభుఁడుభర్తఇంద్రజిపుత్రుడై వరలుచుండ
నేను కష్టంబు లెప్పుడు గాన నంచు మదిని గర్వంబుఁగనితి నయ్యది నశించె.

సుందర నాథ బాహుపురి శోభిత కుండల మండితుండ ఆ
నందముతో విమానముల నాకమునన్ సుమనోమనోజ్ఞసం
క్రందన పుష్పవాటికల రాజి సమానపు పూలదోటలన్
డెందము గందళింప సుఖలీల జరించుచు రాణిగా సదా. 538

నే డొక విధవరాలుగ నిన్ను వీడి బ్రతుకగా జాల, నానాథ, బ్రదుకజాల
చంచలము శ్రీ యటంచని చాటిచెప్పు నాదు బ్రదుకింక సిరియెల్ల నాశనమయి.
కనక భూషణ కాంతులగ్రాలు మోము దుమ్ములోబడితేజంబు తొలగి పోయె
ఆ కిరీట తేజంబుతో నలరు మోము తే జుడిగె గాలవిధి యిట్టిదే తలంప. 540
ఓయి దశకంఠ, మాటాడ వోయి నీవు దీర్ఘనిద్రను మునిగితో దివికి జేరి
యిప్పుడైనను రోయుదే యిహ సుఖంబు సతులతోగూడ బలుక నాసక్తి లేదొ.
మాన్యుడా విభీషణుడొండె మహిత ధర్మవిదుడు రామశరణమొందవెడలెమున్నె
అతని హిత మూన నొల్లక అవనిబడితొ అఘు ఫలానుభవంబు నీపంది యిటుగ.
వివిధ రత్నంబులు వేర్వేరు రాసులై పడియుండ భోగించు వా డెవండొ
మూడు లోకంబులు ముప్పిరి గొనురీతి వర్తిల జేసెడి వా డెవండొ
లోకపాలురనెల్ల బ్రాకట బలమున పణకించుచుండిన వా డెవండొ
లోకంబు లన్నింటి బ్రీకాకు పఱచుచు బరమసంతసమొందు వా డెవండొ
పరగర్వితుండయి బలముచే కైలాస పర్వత మెత్తిన వా డెవండొ
పేన వేలుగ యక్ష దానవ కోటుల వధియించియుండిన వా డెవండొ
యజ్ఞంబు లెన్నియో యనవరతంబును బాడొనరించిన వా డెవండొ
దేవ దానవ యక్ష భూవర కన్యల బలిమిమై తెచ్చిన వా డెవండొ
శత్రుసంహారకుండయి శత్రు సతుల సతము విలపింప జేసిన సాహసుండు
శిరములను వ్రేల్చి శివుని బూజించినట్టి ప్రబల తపమున వరశక్తి వరలు వాడె
రాఘవునిచేత జచ్చెనా రామరామ యనుచు మరణించె నొక్కొ మా రావణుండు.
భక్తినో భీతినో రామ భావ హృదిని స్వర్గమందెనో రావణ సకలు డిపుడు.
లంక రక్షించు నా భర్త రావణుండు ఆప్తతతి రక్షకుండహ అంత మొందె
నొక్కొ ముంగాచు వారు లే రొక్కొ భర్త వీరుడరిగె దీనుల జేసి వీరసతుల
అనుచు మండోదరి హా యని యేడ్చి తన పతి పొడలుపై దా బడు నంత

తనుపు బాల్య కౌమార యౌవనములఁగని వార్ధక మరణము లను న స్థ లొంది
మాఱుచుండునుగద మన మగడు నటుగ దేహమును వీడె నని నీకు తెల్లమై యని
సఁతు లామె నోదార్చిరి శాంతిఁ గనఁగ. 547

పరపు దుఃఖమ్ము నొందెడి నారి సతుల నా విభీషణుఁ డోదార్చి యంపి వారిఁ
బుడికి రామాజ్ఞ సోదరు బొందె కంత విహిత దహన సంస్కా-ర సవ్విధులఁదీర్చె.

మౌనులు యోగులున్ సురలు మాన్యులు సృష్టిని నెల్ల వారలున్
బూనిరి సంతసం బసుర భూవిభుఁ డీల్గుట నంత రాఘవుం
డూ నదీక్ష వైత్యతతి డుల్లగఁ జేయు ప్రతిజ్ఞ దీరుటన్
వానరసైన్య మెల్ల గపినాథుఁడునున్ ముద మంది రంతటన్. 549

ఆడిరి పాడి రా యప్సరస్త్రీలు వేడుక సుర దుంధుభిధ్వని చెలఁగె. 550

మాతలి గొగిలించి రథు మాన్యుఁడు దెల్పెఁ గృతజ్ఞతన్ రథిం
జాతఁడె పూనుటన్ జయము నందె నటంచని దేవతావిభుం
బ్రీతిఁ దలంచి తేరు గొని వెంటనె ఇంద్రున కప్పగింప నా
సూతునిఁ గోరె, రాము నుడి చొప్పున నాతఁడు నేగెఁ దేరుతో. 551

సూర్యసుతునంత రాముండు చూచి, చూపె నమిత సంతోష మాతని యతులమైత్రి
వలన లభియించె జయమంచుఁ బలికి కొగిలించెఁ బొమ్మునఁ బొమ్మువిగించిపట్టి. 552

విభీషణ పట్టాభిషేకము

రాముఁ డంత గనుచు లక్ష్మణు సోదరు ప్రేమ మీరఁ బలికె విధిఁ దలంచి
ఇంకఁ జేయ నొప్పు లంకాధిపతి గాగ నీ విభీషణు సఖు నిపుడె సుమ్మి. 553

ఇదియ నా ముఖ్యమగు కోర్కి యితని నెపుడు లంకఁ బట్టాభిషిక్తుఁడై రాజిలంగఁ
జేతు ననుఁ నాతురంబునఁ జూచనుంటి భక్తుఁడు హితుఁడు, నుపకారిపరమసఖుఁడు.
అను రామవాక్యంబు లా లక్ష్మణుండు విని నియోగించె నా వనచరాళిని. 555

వివిధ నదీ నదంబుల పవిత్రజలంబుల వార్ధి నీరముల్
ప్లవగులు దెచ్చి రంతటనె స్వర్ణ ఘటంబుల లక్ష్మణాజ్ఞమై
జవమునఁ బోయి యంత కలశం బొకదాని జలంబుతోడ రా
ఘవ సహజున్ము డాశరుల కాంతుగఁ జేసె విభీషణాగ్యునిన్. 556

కలశ తీర్థంబంతఁద లపైనఁ బోసి లలితసింహాసను రాజుగఁ జేసె. 557

చుట్టాలు పౌరులు చూచుచుండంగ పట్టాభిషేకంబు ప్రముదాన సలిపె. 558

పట్టాభిషిక్తుడై పౌరులఁ గనియె అట్టహాసము లేక నా విభీషణుఁడు. 558
వేవేగ రాఘవు వీక్షింపఁ జనియె నా విభీషణుఁడు రాజ్యాభిషిక్తుండు. 560
పురజన బహుమానముల నందె నతఁడు పరమ మంగళకర బహుమానములను.

రామ రామానుజుల కిచ్చె రహి జెలంగి వారలు పరిగ్రహించిరి వాని, వారి హితుని ప్రీత్యర్థమంత భోగేచ్ఛ గనని తమిఁ గృతార్థులు భక్తవాత్సల్యపరులు.

ఆశ్వాసాంత పద్యములు

అరిషడ్వర్గముఁ జంపఁగాఁ గలుగు వీరా బాల్య మందే నిశా
చర నారిన్ దునుమాడి దారి నల విశ్వామిత్రు యాగార్థమై
యరులన్ దైత్యులఁ బాఱ దొట్టితి వహా యింత సంరంభమా
హరి, సీతాపహరున్ వధింపఁ గని మాయామానుషాకారమున్. 563

ఏ రూనం గల రీ విచిత్ర జగతిన్ సృష్టించుచుం దానిలో
జేరం గల్గుచు లీనమై పరుఁడవై చేడ్పాటు గావింప, సం
హారార్థంబుగ దుష్టులం బుడమి మాయారూపముం దాల్చుచుం
బోరన్ యత్న మడేల నీకె దగుపో పూజ్యుండ నారాయణా. 564

లోకం బెల్లయు రామనామ మయమై లోకుల్ దరింపంగ రా
మాకారంబును దాల్చినావె యిలపై మాయావతారుండ, సీ
తా కాముం డగు రావణున్ దునుమ గాదా నీదు జన్మార్థమున్
లోకం బెల్ల వినాశ మొందదె తృటిన్ లో నెంచు మాత్రంబునన్. 565

విమల నేత్రాబ్జ సత్కృపావీక్షణుండ, పరమధర్మసంరక్షణ పరుఁడ దేవ
'రామ ఓం రామ రాంరామ' రమ్మనంగ వచ్చి భక్తులఁ గాపాడువాఁడ రామ.

ఇది శ్రీ గోవింద రామాయణ, పట్టాభిరామ కావ్యమున,
ద్వితీయ ఖండమున విజయాశ్వాసము సమాప్తము.

పట్టాభిరాముఁడు_రెండవ భాగము

శ్రీ పట్టాభిషేకాశ్వాసము

ధర్మాధర్మ విచక్షణ కర్మానుష్ఠానపరుఁడ కార్ముక వీరా
మర్మం బింతేని గనని వర్మా పట్టాభిరామ వైరినృసింహా.

లోకము శాంతిఁ బొందె బుధలోకము వీడె భయంబు మౌనులున్
నాకులు పోరుఁ జూచి రఘునాయకుఁ డాసురరాజు జంప, నా
లోకన మూని వే రఘువరుం గొనియాడిరి వాసరాళి, య
స్తోకముదంబునన్ రఘువసుంధరనాథుని గొల్చి రంతటన్. 2

చేతుల మోడ్చుచున్ నిలిచి చెంతనె యుండిన వాయుసూనునిం
బ్రీతిని గాంచి పొమ్మనియె వేగ విభీషణు నాజ్ఞఁ బొందుచున్
సీతను గాంచ, లంకను వసించుచు నుండిన దాని దెల్పుమీ
సీత జయం బటంచు మన క్షేమము, నారయు మామె క్షేమమున్. 3

రావణాంతఃపురంబున రమణి యుంట నపుడె లంకాధినాథుని యనుమతిఁ గొని
రాక్షసులు గొల్వ హనుమయ్య లంకఁజేరి రాక్షస స్త్రీలతో దీను రాలిఁ గనియె.
చేయిఁ జెంప నిడుచుఁ జెట్టుక్రిందను గల మలినవస్త్ర దీన మహిజ మనుచు
ముందు నిలువ హనుమ మోము పైకెత్తుచు తొలుత గుర్తు గనకఁ దొట్రుపడుచు
కొంత తడవు లోన గుఱుతించి హనుమను సుప్రసన్న యగుచుఁ జూచునంత
రావణుండు సచ్చె రాముఁడు సౌమిత్రి కుశల మమ్మ మిత్ర కోటిఁ గూడి.
ఆర్క-సూతి విభీషణుఁ డార్యసుతుఁడు క్షేమమమ్మ రాముండు నీ క్షేమ మడుగ
నన్నుఁ బంపించె రామాజ్ఞ నిన్నుఁ గంటి శాత్రవుని జంపెఁ దొలఁగెఁగా శత్రుభీతి
ఆ విభీషణుఁ దోడ్పాటు హరుల కలిమి లక్ష్మణుని నీతి, మూడింట రామ విభుఁడు
రావణు వధించి విజయుఁడై రహి.వహించియుండె, శుభమెంచినీదుమగండునేడు
సీత జానకి కష్టాలఁ జెందియుండి జీవముల నున్న దానపు క్షేమమె కద
అది మదీయభాగ్యంబు నే నరి వధించి నాడ స్వస్తిఁజెలఁగుమింక వీడి భయము.

లంకా నగరము మన వశ మింక, నరి నిహతుఁడయ్యె నీ వికనేమీ
సంకటమును గనఁ జాలవు పంకజముఖి సుఖంబె వడయఁగ వచ్చున్. 10
సీతరొ నీ నిమిత్తముగ సింధువు దాటఁగ లంకఁ జేరగన్
సేతువు గట్టితిన్ నిదురఁ జెంచను శాత్రవునిన్ వధించి నీ
చేతము శాంతినిం జెలఁగఁ జేయఁగఁ జేసిన నా ప్రతిజ్ఞ వి
ఖ్యాతము గాగఁ దీరె గద యాసురరాజును సంహరించితిన్. 11
లంక మనదాయె జోడాయె రావణానుజన్ముఁడు విభీషణునకు రాజ్యంబు నిడితి
స్వగృహమందె యుండిన రీతి భయము వలదు వచ్చెడి విభీషణుండు నీవద్దకింక.
అనుచుఁజెప్పగ నీకు ననుఁబంపె విభుఁడు మనవిఁ జేసితిని రాముని మాటనేసుమ
అనెడి హనుమ పల్కు లాలించి సీత కని కడు మోదంబు ననియెఁ దా నంత14
వాయుజా, మున్ను పచ్చిన వాడవె యని గుఱుతుఁబట్టక క్షణమాత్ర గుఱుతుఁబట్టి
నీదు శుభవార్త ముదమున నిండ మనసు మాఱు మాటాడ లేనైతి మఱి క్షణంబ
అనుచు నానందబాష్పము లలము కనుల మందహాసంబుతో హనుమంతుఁగనుచు
దెలిపెను గృతజ్ఞతను మేను పులకరింప ననిలజుని మెచ్చి మేలెంచి యతివమిన్న
అనుపమ శబ్ద వాచ్యము సుమా, కొనివచ్చిన మేలు మాట నే
గన నిపు డట్టి శబ్ద ముల గారవ మొప్ప నినున్ నుతింప, ఏ
కనక విభూషణంబు సరి గాదు కదా? బహుమాన మీయ నెం
చిన మఱి యేది యేని సరి చెప్పగ నేనె బహూకరింపగన్. 17
ముల్లోకంబుల రాజ్య మిచ్చిన సరే పోల్చన్ సమానంబె, అ
త్యుల్లాసప్రదమైన నీ నుడికి, సంతోషంబు సేకూర్చెగా
గల్లోలాబ్ధిగ నున్న నా మనమునం గల్గెం గదా శాంతి, యీ
వాల్లభ్యంబున కీవెగాఁ దగును వెవ్వారీ భువిన్ బోలు నిన్. 18
అమ్మ సీతమ్మ భర్తృప్రియంబు హితము దలఁచివిజయంబుగాంక్షించుదాన నీవు
చెప్పఁదగినట్టి మాటను జెప్పితిపుడ యనుచుఁ జేమోడ్చి హనుమ మారాడె నంత.
మహితభావార్థమగు నొక్క మాట చాలు పల్కనావమ్మ దేవేంద్ర పదవి కంటె
స్వర్ణ మణిమయ భూషణ ప్రాప్తికంటె నుత్తమంబగు నీకృప బొందియుంటి. 20
రాము గనినాడ శత్రు విరాము గంటి విజయ రాముని సంగర వీర రాము,
లోక మాతను నిను గంటి నాకికేమి యాశ లేదు ధన్యుండ నేనైతి సీత. 21

అని పల్కి హనుమంతు నాసీత గనుచు గొనియాడె బలశౌర్య గుణముల కతని

సీత హనుమతో రాక్షస స్త్రీల వధింపరా దనుట

అంతట జానకి నా హనుమంతుం డనుమతిని వేడె మడియింపంగా
పంతలఁ బెట్టిన రాక్షస కాంతలఁ గసి దీర నిపుడె కాల మటంచున్.
భర్త నెడబాసి దుఃఖాబ్ధిఁ బడిన నిన్ను వెతలఁ బెట్టిన దైత్య వనితల నిపుడె
చంపువాడను నెల విమ్ము సమయ మిదియ దుష్టశిక్షణ మూన సంతుష్టితోడ. 24
మంగళస్వరూపిణి నీ కమంగళమ్ముఁ జేయఁ బూనిన దైత్యుల చేడియలను
దునుమ వర మిమ్ము వీరలు దుష్టులగుట వివిధరీతుల నధియింతు వీరి నిపుడె. 25
ఆమాట వైదేహి ఆ జనకసుత రాముని సతి విని రాక్షస స్త్రీల 26
దునుమాడ నెంచిన హనుమంతు కనియె వనితలు వీరు రావణుని దాసీలు.
రాజాజ్ఞఁ బాటించు రాక్షసస్త్రీలు రాజాశ్రితలు వారల ననంగఁ దగదు.
ఏ పాపం బొనరించినానొ మును నా పాపార్థమై దుఃఖమే
ప్రాపింపంగ స్వకీయసంచితమునే భావింపఁగా జెల్లు నా
లోపంబే యగు కర్మఁ గష్టతతి గూడుం గట్టి వేధించె దు
ర్వ్యాపారం బగు రాజసేవకుల జీవంబుల్ గొనం బూనినన్. 29
స్వేచ్ఛ ననుభాధ వెట్టిన స్త్రీలు గారు రావణుఁడు నిహతుఁడగుట రాక్షసులిక
జేయరేకీఁడు, వేఁబగఁ బాయువారు వీరి క్షమియింపఁ జెల్లునో వీరహనుమ 30
అపకారికిఁ బ్రత్యపకృతి నెపుడుం బ్రాజ్ఞుండు సలుప నెంచడు తా మా
రుపకార మొనర్చుట శ్రేష్ఠపు పనిగ దలంచు టొప్పు సత్యార్థులకున్. 31
పాపుఁడొ శుభుండొ వధియింపఁ బడఁగఁదగిన దోషియైనను వాని నిర్దోషుని నిలె
చలచి కృపఁజూపి రక్షింప వలయు ననుటమతము నాకు శిక్షింపసమ్మతముగాదు.
తలఁప నపరాధి శిక్షింపఁ దగినవాఁడటంచు లోనెంతువేమొ ఓ హనుమ చెపుమ
కొలఁదియేయైన దోషంబు సలుపనట్టి నిరపరాధి యెవఁడుండు ధరఁ దలంప.
కామరూపులుఁ గడు దుష్ట కర్మరతులు పాపమొనరించుటయె స్వభావంబు వారు
వారినై నను బాధించు భావమీవ హనుమ విడనాడు మీ యనె యసనిజాత. 34
సీత జానకి ఆదిలక్ష్మీసమాన రాఘవేశుని సతి కీర్తిరాశివైన
నీకె తగు నిట్టి కృపఁజూప నేరరెవరు పోయివచ్చెదనని వాయు పుత్రుఁడనియె.
అన విని సీతమ్మ ఆ రాము నాథు గననెంతు నేనని యనె వాయుజునకు. 36

జానకి చూతు వింక రఘుచంద్రుని లక్ష్మణమిత్రయుక్తుఁడౌ
వాని యరిన్ వధించి కపివర్గసమన్వితుఁడౌ సుఖాసనా
సీను ముదంబుతోఁ గనఁగ సీత ముఖాబ్జము వేచియున్న భూ
జాని మహాపతివ్రత, యశస్విని రామపదానువర్తినీ. 37

సీత సాక్షాత్కరించిన శ్రీయనంగఁ గనుచు నామెమాటల విని హనుమ యంత
వేగముగ రాముఁజేరుచుఁ బ్రియ మెసంగ రామునకుఁ దెల్పె జానకి రాఁదలంపు.

ఎవ్వతె నెంచి నీవు వధి యించితివో రణమందు వైరినీ
వెవ్వతెకై మహాకృషిని నింతటి దీక్ష జయంబుఁ బొందితో
ఎవ్వతె నీ నిమిత్తముగ నేడ్చి సతంబుఁ గృశించుచున్నదో
అవ్వనజాక్షి సీతఁ గనుమా రఘునాయక జాగు సేయకన్. 39

బాష్పపర్యాకులేక్షణ పరమ ముదము గాంచె నీ విజయము విన గలుగునంత
నను సలక్ష్మణు విజయునిఁ గనఁ దలంపు చెప్పుమని చెప్పె సీతమ్మ చెప్పుచుంటి
హనుమంతుఁ డారీతి నా సీత మాట వినయంబుతోఁ దెల్ప విని రాఘవుండు.
ధార్మికోత్తముఁడంత సీతమ్మ మాట వినుచు గన్నీరుఁ గార్చుచు మనమునందు
చింతిలఁగ సాగె ధర్మవిశిష్టతఁ గన తొట్రుపాటు తటాలునఁ దోచ మదికి. 42

దనుజేశుండు గృహంబునం దునిచె సీతన్ జానకిన్ సంభవి
ల్లును నామెన్ గ్రహింప నే నిపు డహో లోకాపవాదంబు చె
ల్లునె సాధ్మిన్ ద్వజియింప ధర్మమగునే లోకాపవాదార్థమై
జనకక్ష్మాపతిపుత్రికన్ విడువ దోషం బేమి గుర్తింపకే. 43

రాజధర్మంబుఁ దలఁచు నా రామవిభుఁడు ప్రజలయపవాదమెంచుచుభయముఁ నొందు
భర్తధర్మంబుఁ దలపోయుఁబరమవిదుఁడుసీతయెడఁజూపఁగాఁదగుచేతఁ దలఁచి.
వేడి నిట్టూర్పు విడుచుచుఁ బృథివిఁ జూచుఁజెంత గల విభీషణుఁదోడ ఁజెప్పె,వేగ
భూసుతను దేగఁ దలయంటుఁ బోసి, మేన నంగరాగాదులలది భూషితోడ.45

ప్రీతిని రాము నానను విభీషుఁ డేగి సతీసమేతుఁడై
సీతను గాంచి స్వీయ సతిచే వచియింపఁగఁ జేసె సీతతో
భూతనయం దలంటుకుని పూసుచు వే నవవస్త్రభూషలన్
బూతను జూడ రమ్మనిన భూపతి రాము ననుజ్ఞ నంతటన్. 46

ఆలసింప దలఁప దా యవనిజాత విభుని జూడంగఁ దోడనే వెడల నెంచి
యున్నరూపంబునం బోవ నుత్సహింప నా విభీషణు సతి రామునాన మీర. 47

దలఁతువే యన రామాజ్ఞఁ దలఁచి యంత వల్లె యనఁగ విభీషణు పత్ని సహజ
రమణి యగు ధాత్రిజాత నలంకరించె స్త్రీ జనంబులతోడుత సీత జనియె. 48

కాల గతిని విశ్లేషంబుఁ గాంచియుండి భర్తసంశ్లేషభాగ్యంబుఁ బడయఁ గోరు
సీత కాలయాపన మెంచుఁ జిత్త శుద్ధి దేహశుద్ధిఁ దలఁపదు వై దేహి యపుడు.49

దేవదర్శన మొనరింపఁ బోవు నపుడు చిత్తమును మేను శుద్ధిగాఁ జెలఁగ వలయు
ననఁగఁ దోచెడి రామాజ్ఞ యని గ్రహించి సీత దేహ శుద్ధినిగూడఁ జేసికొనియె.

మాసిన చీర మార్చి తల మాపుసు మాపుచు స్నాత గాగ మున్
దీసిన భూషణావళుల దేహ మలంకృతమై చెలంగఁగాఁ
జేసి విభీషణాంగనలు సీతను దోడ్కొని పోయి చేర్చి రా
వాసి గడించి యున్న రఘువర్యుని పల్లకి మీదఁ బెన్ రహిన్. 51

శిబిక డిగి రాముఁ జేరెడి సీతఁ గనగ గోతి మూకలు రాక్షస కోటి గుంపు
గుంపులుగ ముందుఁ గన నెంచు కోర్కిమీర నొండొరులఁ ద్రోసికొంచును
నుండి రపుడు. 52

రాము నాన నెంచుచురాముకడకునంత జానకిని దోచ్కొనుచు విభీషణుఁడు పోవు
చుండి చుట్టమూగిన వారిఁ జూచి యతఁడు రక్షకభటుల రావించె రాజవిధిని.53

ఆ శిరోవేష్టకుల వేత్రహస్తులు భటు లదుపు నందుంచఁ బ్రజ వచ్చి యాజనమ్ముఁ
దఱుమసాగిరి వానర దైత్యతతులు గుంపులై చని రవలికి గోల వీడి. 54

రాజపురుషులు కపుల వేత్రములతోడ తఱుచుచుండఁగఁ బుట్టిన ధ్వనిని వినుచు
దాశరథి యంత కోపించి దైత్యపతికి నటుగ నొనరింపరాదని యపుడె సెప్పె.

ఓయి విభీషణుండ యిటు లొప్పునె యీ ప్రజ నెల్లఁ ద్రోయ గా
నీయమఁ జూడవచ్చుటయె నెట్టపరాధ మగున్ ధరాత్మజన్
వే యిటు దేఁ దగున్ బ్రజలు వీక్షణ సేయ నిరోధ మేలహో
త్రోయఁగ నౌనె వీరిఁ బ్రజఁ దొందర పాటున నా స్వజనమ్మెగా. 56

ఆవరణమ్మ దేల? జనకాత్మజ కిప్పుడు నా సమక్షమం
దే వనితాళికెన్ సుగుణ మే పరదాయగు మేల్ దుకూలముల్
గావు, గృహంబులుం దెరలు గావహ నావరణమ్ము లెంచఁగా
భూవర లాంచనమ్ము లివిపో, యవి యేల విభీషణోత్తమా. 57

యుద్ధభూమి వ్యసన మొదవిన యప్పుడుఁ గ్రతువునందుఁ బెండ్లి కాలమందు
స్త్రీలు, పురుషులఁ గనఁజెందదు దోషంబు సీత రాగదయ్య శీఘ్రముగను. 58

రాము మాటల నాలించి లక్ష్మణుండు హనుమ, సుగ్రీవు లాశ్చర్య మందినారు
సీత యెవ సుముఖత లేక చెప్పినటుగ రాఘవుని మాట వారి కర్థంబు గాగ.59

సీత వచ్చుట వినునంతఁ జిత్త మందు హర్ష దైన్య రోషంబుల నంత గాంచె
చాల కాలంబునకుఁ గాంచఁ జాలు కతన హర్ష మొందెను రాఘవుఁ డాత్మయందు.

ఁర కాలంబుగఁ గాంచమిన్ మరల నా సీతం గనన్ హర్షముం
బరు నింటం గల దంచు వే విడువ పాపం బంచు దైన్యంబు నా
శరు నింటం గలదాని జేఁగొనగఁ రోషంబుం ద్రయీభావముల్
వర రాజన్యుఁడు రాఘవేంద్రు మదిలో వర్తించు చున్నంతలో. 61

శిరమున మోడ్చి హస్తముల సిగ్గున వంచి శిరంబుఁ గొంత, నా
సరసిజనేత్ర సీత రఘుచంద్రు సమీపమునందు నిల్చె ఓ
నరగుణ రామ యార్య యని పల్కుచు రోదన మూని ప్రేముడిన్.
ధరణిజనాథునిం బ్రియుని దాశరథిం గను నేకదృష్టితో. 62

ఇప్పటికి గాదె ప్రియుఁగాంచు చొప్పు గలిగె యెప్పుడొదవునొ యిటులంచు
నెంచుచుంటి

నుచు విస్మయంబును హర్షమునుఁ బెనగొన స్నేహభావంబుతోఁ బతిసీతచూచు
సీతమ్మ విభు గాంచి చెందె మోదమ్ము వీతదుఃఖార్తయై విభుని చెంగటను 64

లోన దాగియున్న క్రోధంబు పైకుబ్బి పలుకఁ గడఁగె రామ పార్థివుండు
కాంతఁ గాంచి చాల కాలమై నను, గూడఁ దెలుపఁడాయెఁ బ్రేమఁ దెలుపు మాట
తన శీర్షంబును వంచి సిగ్గు మెయి చెంత న్నిల్చి యున్నట్టి సీ
తను వీక్షించుచు రామభద్రుఁ డనియెం దన్వీ నినుం బొరుషం
బున సంగ్రామ మొనర్చి వైరి ననిలోఁ బోకార్చి యార్జించితిన్,
వనితా, పౌరుష మూని చేయ గల సర్వం బేను గావించితిన్. 66

వైరి వహించి నట్టి పగ వాపితి, వానిని జంపివేసితిన్
మూరుగఁ దీరె నాదు యవమానము కిన్కయుఁ గూడఁ జూచె నా
బొరుష మెల్ల లోకమును బట్టిన నాదు ప్రతిజ్ఞ నెగ్గె నే
బోరున శాత్రవుం దునిమి పొందితి నష్టయశంబు నింతటన్. 67

నేను లేనట్టి సమయాన నిన్నుఁ గొనియె ననురపతి దైవకృతమగు నపయశంబు
బొరుషంబునఁ దొలఁగించి వరలుచుంటి సకలకష్టంబు ఫలియించె సంగరమున.

నా ప్రతిజ్ఞ దీరె నా సరివారికో శిరము నెత్తి మరలఁ దిరుగువాఁడ
స్వేచ్ఛఁ బరుల బల మపేక్షింపకయె యింక మెలఁగఁ జాలువాఁడ నిలను సీత.
జలధి లంఘనమ్ము బలవంతుఁడగు రిపు పురినిఁ జేరి భంగము గలిగించి
యున్న వాయిసుతుని యుద్ధతి నేడెగా సుమ్ము సఫల మయ్యె సుందరాంగి.
అతిబలుండు వానరాధిపుఁడు హితుఁడు యుద్ధవిక్రముండు నిర్దయశుఁడు
సర్వసైన్యయుతుని సహకార మెల్లయు సఫల మయ్యె నేడె జనకతనయ. 71
దుష్టుఁడగు తోడు విడనాడిశిష్టగుణుఁడునన్నుఁదనయంతఁదా జేరి యున్నవాఁడు
భక్తుఁడు విభీషణుఁ డితని పట్టుదలయు సఫల మాయెను నేడెగా జలజనేత్ర. 72
అంచుఁదన మాట నొకయింత యనని యట్టి రాఘవునిఁజూచి కనులనీరంబుఁగార్చు
సుదతిని గృపార్ద్రదృష్టిని జూడకుండఁ వేరు దృష్టిని గను రామ వీరవరుఁడు
కోపము నటించు రాఘవ కోవిదుండు వానరుల రాక్షసులమధ్య వనితఁగనుచుఁ
బలికె నిష్ఠుర వాక్యంబు లెలమి వీడి యెల్ల రాశ్చర్యమును బొంది తెల్లఁ బోవ74
వచ్చితివా యనండు కడు, భామలఁ బొందితివా యనండు నీ
పొచ్చెము దీరెగా ననఁడు పొందెద వింక సుఖం బనండు తా
నచ్చపు కూర్మిఁ జూపు పలు కాడ డొకండు స్వకీయ కృత్యమే
మెచ్చుగఁ దెల్ప రాముడు మహీసుత దీనఁగ నిల్చి యేడ్చెడిన్
కనుల మూసి విప్పు గబగబ యోజనఁ దగిలియున్నవావి పగిదిఁదోపఁ
బూర్ణదృష్టిఁ బ్రేమ పొలుపారఁ జూడడు చాలకాల మయ్యెఁ జానకిఁ గని. 76
దైవవిధిని నమ్ము దాశరథియును బౌరుషంబుఁ బూను బనులయందు
పౌరుషంబుఁ గూడ బరమధర్మమె యని దైవవిధికిఁ దోడుఁ దలఁచుచుండు. 77
పౌరుషంబుఁ బూను పనియుఁ ఫలింపమి దైవవిధిగ దానిఁ దలపవలయు
గాని పౌరుషంబు గడకంటఁ జూపుట ధర్మ మనుచుఁ దలచు దాశరథి యనె. 78
జానకి విధిఁ బ్రాప్తమైన వంచన మేగఁ బురుషఁ డూనుకర్మఁ బూర్తిజేసి
దానిఁ దొలఁగఁ జేయు ధర్మంబుఁజేఁగొని విజయ మొందినాఁడ వినుము నేడు.
మున్ను వాతాపి నిల్వలు ముని యగస్త్యుఁడెటుగఁజంపి దక్షిణమున కిచ్చెశాంతి
నటుగ నిన్ను హరించిన యసుర పతిని గొట్టి దక్షిణంబున శాంతిఁ గూర్చినాడ
భాగ్యవతి సంగరంబునఁ బడితిశ్రమనుహితులసహకారమున వైరి హతునిఁ జేసి
జయ మొనగూర్చు కొంటిని వీరు రీతి నిది త్వదర్థంబు కాదని యెంచుమీవ.

వంశకీర్తిని నిలబెట్టి వరలుకొఱకు జనఁగ నపవాదమును సదాచార మెంచి
యింతగాఁ బట్టుదలఁ బూని యే దురంబునగెలుపొందుటకును గారణమ్ము సుమ్మి.
కనులఁ గలకవాని కను ముందు దీపంబు బాధ నొసఁగు భంగి పడతి నీవు
యెమట నిలువ బాధ యొదవుచు నుండెగా శంక దగులు నీదు చరితవలన. 83

ని విక బొమ్ము నెచ్చటకి నేని దిశావలయంబు నందునన్
ని విక స్వేచ్ఛగా మనుము నేనె యనుజ్ఞ నొనంగినాడ నీ
త్రోవకు నడ్డు రాను సుమ దొంగిలి పోయిన వాని యింటిలో
నీవ వసించి యుండుటను నే గొనఁగా నపవాద హేతువౌ. 84

సత్కులీసుండు వీరుండు సాహసించి పరుని యింట వసించిన భార్యఁ గొనునె.
అసురపతి యంకమందున నధివసించి యెంత కాలమొ దిగి వచ్చితీవ యిపుడు.
మన్మథాకుల దృష్టిచే మహితరావణుండు నినుఁ జూచెఁ జెడితి వనుచుఁ దలంత్రు
ప్రజలు దైత్యాంకపతితవు పరమ దయను నిన్ను గ్రహియింపఁజాల నీ తెన్నునీది.

అవమానంబుఁ ద్యజింపఁ గోరి యని దైత్యాధీశ్వరుం జంపితిన్
స్తవనీయం బగు వంశ కీర్తి నిలుపన్ సాధించితిన్ యత్నమున్
భువి పాలైన మదీయ సద్యశమునే పొందంగ నే పూనితిన్
జవరాలా, చను మీవ యేరి దరికేన్ సాగింపఁగా జీవమున్. 87

ఆత్మ సుఖియింప సౌమిత్రి యండ గొనియె భరకు నండనొ జీవింప నరుగుమింక
వానరేశ్వరు సుగ్రీవు వాడ యందొ ఆ విభీషణు వాడనో యతివ మనుము. 88
సంశయము వీడుచుఁ గృతనిశ్చయుఁడనై తిబాగుగా యోజనము సేసిపలుకుచుంటి
నెచట సుఖపడ నాత్మలో నెంతువొ యట జీవితంబును గడుపుమీ సీత యింక.

దివ్య రూప మనోహర తేజము గల నిన్ను, మన్మథాక్రాంతుడై యున్న చపల
చిత్తుఁడా రావణుండెటు చెఱపకుండు నింత కాలంబు దాక సహించు నొక్కొ.
వనవాసం బొనరించి నాథుని జతన్ బాపాత్ముఁడౌ దైత్యుచే
తను గొంపోఁబడి లంకలో నునుప సంతాపంబు సేకూర, రా
ముని గాంచం బరితాప మొంది తుది రాముం జేరి సౌఖ్యంబునే
కనలో నెంచెడి సీత రాము నుడిచే గంపంబు వే బొందుచున్. 91

ప్రియ వచనంబులన్ వినుచుఁ బ్రేముడిమై రఘు రాము సన్నిధిన్
లయ మొనరింప బాములు ధరాసుత నిల్చియు, రాము ముందు ని
ర్భయు డయి, రాముఁ డాడు నుడిఁ దా వినవచ్చుట దుఃఖితాత్మయై
దయ గలిగించు చూడ్కులను దాశరథిం గనుఁ గంపితాంగియై. 92

పలుకుల ములుకులఁ బతి గ్రుచ్చ హృదిని లలితాంగి సీతమ్మ తల వంచి పలికె.
పదిమంది గల యట్టి పట్టునఁ దనకు హృదయాధినాథుండె యెంచ శీలంబు.94

కన్నీటిఁ జెంగుతోఁ గరముతోఁ దుడిచి చిన్న గాత్రంబున ఖిన్నయై పలికె.
వసవాసం బొనరించు కాలమున దేవా ఒంటిమై వీడఁగా
దనుజాధీశ్వరు చేతఁ జిక్కితిని నా తప్పేమిఁ నే స్త్రీనిగా
మనుజాధీశ్వర యంతనే నబలనై మాఱేమియుం జేయఁ జా
లనుగా ఆతని యంకమందు ననుఁ జాలా బల్మిమై పట్టెగా. 96

శ్రీ రామశ్మరణమ్మటంచుఁ దలఁపే చిత్తంబునం దుంచి లం
కా రాజ్యంబున, రావణాసురు వనిన్ గాలంబు దుఃఖించుచుం
దిరం జేసితి నింత కాలముగ నే నే పాపముం జేయ లే
దో రామా విజయున్ నినుం గనుచు సంతోషించు సాధ్విన్ సుమా. 97

అనఁగరాని యట్టి వినఁజాల నట్టివి పలుకులాడఁ దగునె ప్రభు వరేణ్య
నాదు శీల మిపుడ నా రామ శంకింతొ కారణంబు లేక కంజనేత్ర. 98

ఆతఁడు కాముకుం డనుచు నాత్మఁ దలంప నొకప్ప డేనియున్
జేతమునం దిగుల్బడి వశీకరణం బొనరింపఁ జాలమిన్
భీతిని గూర్చి కష్టములఁ బెట్టె సతంబు వనీస్థితన్ ననున్
ఖాతర సేయ లే దతని కష్టపరంపర నిన్ దలంచుచున్. 99

ఈవు పంపిన హనుమంతుఁడే యెఱుంగుఁ గనియు వినె నాతఁడే నాదు కష్టతతుల
నా మనోభీష్టముంగూడ రామ భక్తుఁ డెఱుగుఁ బ్రత్యక్షమగు సాక్షియే యతండు.
జనకుని పుత్రి నంచు భువిజాతనుగా మఱి పొందినావె రా
ముని సతి నౌచు బెక్కు దినముల్ గడుపన్ ననుఁ గాంచినావె నే
వనమున నీదు వెంబడినె వాసము సేసిన దాన గానె; భ
క్తిని ననుఁ గొల్చు దాన గద కీర్తినె యెంచితి నే పతివ్రతన్. 101

అసదృశంబగు పల్కుల నాడనేల? శ్రవణరూక్షంబులగు మాట లనఁగఁదగునె?
ప్రాకృతుఁడు ప్రాకృతఁ దలంచి పలుకు రీతి విజ్ఞుడవు నీవు పలికితె వీర రామ.
మాన్యశీలంబుపై ననుమాన మున్న నమ్మగాఁ దగు నొక ప్రమాణంబు పైన
నాదు సచ్చరిత్రమున నాన యిదె పెట్టి పలుకుచుంటిని నమ్ము మీ ప్రాణనాథ. 103

బల్మిమైబట్టె దేహంబుఁ బాతె వాఁడు నతని పట్టుఁ దప్పుకొనంగ నబల కొనె
అతఁడు దేహంబుఁ దాకిన యట్టి తప్పు దైవ మొనరించె నాదగు తప్పు గాదు.
బలుఁడుబలహీనులను బట్టవలను బడును గాని వారి మనసుఁబట్టఁ గలుగు నొక్కొ
మనసు నా యధీనమె కద మానవేశ! అది త్వదధీనమైయుండె ననవరతము.
ఇర్వురము నొక్కరీతిగా నిల జనించి కలిసి మెలసి యుండిన సంసర్గమునన్నైన
నాదు గుణ మీవు కనివెట్టలేదె రామ! యింత కాలంబునుండి నీవింత దనుక.106

శంక గలిగిన యెడ జంకక మునె నీవు లంక నున్న యపుడె పంకజాక్ష
కబురుఁ బంప వేల! కన నన్ను హనుమను బంపినపుడె! యిపుడ పలుక నేల!
హనుమ చెప్పనంత హనుమ చూచుచునుండఁ బ్రాణము విడుదాన బ్రదుక నేల
ప్రాణనాథుఁ డెంచి ప్రశ్నింప శీలంబె చావు మేలు గాదె సాధ్వి కరయ. 108

అటు లొనరించి యుండు నెడ సాయువు దీరిన నా నిమిత్తమై
పటుతరశక్తి వంతులగు వానర కోటిని గూడి యుద్ధ మూ
నుటయు శ్రమంబుఁ బొందుటయునుం గన కుండఁగ నుండువాఁడ వే
కటువుగ మాట లాడెడి యకర్మ వహింపక యుండు వాఁడవే. 109

వినుత పతివ్రతా మహిమ వీరుని రావణు శాపదగ్ధఁగా
నొనరుపఁ జాలియున్ సహన మూనితి నాసుర బాధ కోర్చుచున్
ఘనుఁడు మదీయ భర్త నరకాంతు ననుజ్ఞను బొందలేమి స్వే
చ్ఛను శపియించ నెంచను నిశాచర నాథుని రాఘవప్రభూ. 110

ప్రాజ్ఞ, క్రోధానువర్తివై పలికి తీవు అల్పపురుషుని రీతి నన్నంటి వీవు
అగ్నిసాక్షిగఁ బరిణయ మాడినావు నేడు విడనాడ నుంటివా! నీవె నన్ను. 111

కమల కంజాక్షుఁ బాయని కరణి నేను అచలసుత శంకరుని వీడ నటుగ నేను
బ్రాహ్మి బ్రహ్మకు కవగూడు వహిని నేను రాఘవుని బాయనొల్లనో రామచంద్ర
నాకు నీయెడఁగల భక్తి నా చరిత్ర మెల్ల నప్రమాణమే యయ్యెఁ గల్ల యయ్యె
నాదు శీలంబె శంకించినావు నేడు భర్త శీలంబు శంకింపఁ బ్రదుకదేల! 113

సీత యగ్ని ప్రవేశము

భర్త విడనాడ స్త్రీ భువి బ్రతుక నేల, పావకోజ్వలజ్వాలికా పాత నగుచుఁ
బ్రాణముల వీడ నెంతునో లక్ష్మణ యని చితిని సమకూర్చుఁగోరె నా సీతయంత.

అటనె కల లక్ష్మణుండంత నామేఁగనుచు దైన్యవదనంబుతోఁ గాంచి దాశరథిని
నతని ముఖరీతి నెంచుచుఁజితిని బేర్చె రాఘవానుజ్ఞమై. చితి రాజు చుండె. 115

శిరమును వంచి మోడ్చి తలఁ జేతులఁ జేసి ప్రదక్షిణంబు దా
శరథికి దేవతాతతుల సంస్మరణం బొనరించి పావకుం
గరములఁ ప్రొక్కుచుం జితిని గాలుచు మంటల మండుచున్ భయం
కరముగ నున్న దాని దఱిగాఁ జని జానకి బాస సల్పెడిన్. 116

ఏను మహా పతివ్రతనె యేని సతంబు హృదిన్ రఘూద్వహున్
బూని చరింతు నేని మనముం గ్రియ వాక్కును మూఁడు జానకీ
జాని పరంబుగా నిలుపఁ జాలితి నేని మదీయ రక్షణం
బూనుము నీవ, దేవ గణ పూజిత పావనమూర్తి పావకా. 117

రామునే దప్ప నన్యుఁ దలంప నేని నన్ను దోష రహితగ నీ వెన్ను దేని
అఘ మెఱుంగని శుద్ధాత్మ నందువేని పావకా నన్ను రక్షింపుమీ పావనుండ.

రవియును జంద్రుఁడుం బవలు రాత్రియు సంధ్యలు భూమి వాయువున్
దివిజులు నన్ బతివ్రతగ దెల్లముగా గణియింతు రేని, రా
ఘవ పరమైన వర్తనమెగాఁ జరియించితి నేని సాక్షివై
లిపురము, రక్ష నిమ్ము, కడతేర్చుము, నా చరితంబు పావకా. 119

అనుచున్ జను లెల్లరుఁ గన ననలమునం జొచ్చె సీత నటఁ గల వారల్
మనమున దుఃఖితులై, ఆ జనవల్లభు రాముఁ గాంత్రు జనకజ గతికిన్. 120

చితిఁ బ్రదక్షిణ మొనరించి సీత యగ్నిఁజొరఁగి, హాహాయనుచుఁ బ్రజసూతురపుడు
కపులు నసురులు కన్నీరు గార్చినారు దిక్కులకు బాఱ వారల దృష్టి భీతి. 121

ఓహో సీత మహాపతివ్రత సుమా ఓ రామచంద్రప్రభూ,
ఓహో, రామపదానువర్తిని సుమా యుర్వీజ రామప్రభూ
ఓహో సృష్టికి మూలమూర్తివి సుమా యుందీవు నిత్యుండవై
దేహం బూనుట నీవు నిన్నెఱుగనా దివ్యాత్మ రామప్రభూ. 122

అను ఘోష నాకంబు నందుండి వెడలె వినఁగ లోకం బెల్ల విద్దూరముగను.

జగతి పర్వంబుఁ జూచె నా జానకి గతి స్త్రీలు విలపింపసాగిరి సీతఁ గనుచు
పూత సీతాచరిత్రంబు పూర్తి యగునె యంచు లోకంబు చింతించునార్తిఁబడుచు.

రాముఁడు సీతమ్మను గని ప్రేముడి చుట్టుకొన దుఃఖ పీడితుఁ డగుచున్
దా మనమున ధర్మజ్ఞుఁడు భూమీశుఁడు చూపఁ దగిన బుద్ధిని జూపెన్. 125
చర చర వచ్చినారు దివిజాధిపుఁడున్ యముఁడుం గుబేరుఁడున్
వరుణుఁడు శంకరుండు నల బ్రహ్మయు లంకకు రాము ముందు ని
ల్చిరి కయి మోడ్చి భక్తి మెయిఁ జెప్పిరి రాఘవు స్వస్వరూపమున్
బరమ పదంబు వీడి నరు భాతిఁ జరించెడి రామమూర్తికిన్. 126
సర్వేశ్వరుండవు సకలప్రపంచంబు సృష్టి స్థితులతో లయించు దీవ
సర్వజ్ఞ పుట్టుక చావును లేనట్టి మూలపురుష ఆది మూర్తి వీవ
పరమ స్వతంత్రుండ స్వయంప్రభుండవు లీలఁగా జగముల నేలు దీవ
శ్రోత్రము లశ్వనీ సురలుగా సూర్యచంద్రులు నేత్రములు గాగ వెలుఁగు దీవ.
సర్వశక్తియుతుండవు జానకి చితిఁ బడ నుపేక్షింపఁ దగునొకొ ప్రాకృతు వలె
సనుచు బ్రహ్మాది దేవత లనిరి రాఘవుండు లోక పాలుఁడు వారి యండ నిలిచి.
మనుజుఁడ నని దశరథుని తనయుఁడనని రాముఁడనని నే నన్నెంతు బ్రహ్మదేవ
నెవఁడ, నేరివాడ నిటు జనింపనేల తేల్పుమనియె రాముఁడు బ్రహ్మదేవుఁగనుచు
అన రాముఁడా బ్రహ్మ యతనికిఁ దెల్పె జననమాదిగ రామ చరితంబు నెల్ల.130
శ్రీనున్నారాయణుఁడవు రామా మా సతినిఁ గూడి రావణుఁ జంపన్
భూమి జనించినవాఁడవు నీ మహిమం బెఱుఁగఁ జాల నేనేనిఁ దగన్. 131
సతతంబు శ్రీ దేవి సహచర్య మూని పతితులఁ బ్రోవవే పద్మాక్ష నీవు. 132
శంఖ చక్ర గద శార్ఙ్గ సంయుతుండ వేదమూర్తివి నీవెగా వేద విదుఁడ
జగతియందెల్ల నీవెగా సంచరింతు నాదినారాయణుండవై యంతు లేక. 133
తెప్ప మూసినఁ దెఱచిన రేయిఁ బవలు నీదు హృదయంబు నేనెగా నాదు సతియె
నీదు గాత్రంబు దేవత లాది వారు నీదు రోమాలు గారె, ఓ నీరజాక్ష. 134
సత్యమును నిత్యమై వినాశంబు లేని ప్రణవవాచక బ్రహ్మ వీవై జగంబు

---

(1) మూలం-ఆత్మానం, మానుషం-మన్యే రామం దశరథాత్మజం
యోహం యస్యాయత శ్చాహం, భవాంస్తు బ్రవీతు మే॥

ఇందలి, రామ శబ్దమునకు, రంజించు వాడనియు-దశరథ శబ్దమునకు-పది దేహముల వాడనియు (అవతారములు) విష్ణుపరముగా నర్థము గ్రహింపదగును

నెల్ల వ్యాపించియుండెద వెల్ల వేళ నాల్గు చేతుల వెలుగొందు నళినగర్భ. 135
అనతారంబులఁ దాల్చినావు సుమ శిక్షార్థంబుగా దుష్టులన్
భువి రక్షోవిభుఁ జంపఁ బుట్టితివి మా భూపుత్రిగాఁ బుట్ట, నా
దివిజుల్ వానరులై చెలంగఁ బని పూర్తిం జేసి తీ విష్ణు వే
దివిఁ జేరం దగు రాఘవా విడి యిలన్ దేవీ సమేతుండవై. 136
అని బ్రహ్మ పలుకాడు నంత పావకుఁడు వనజాక్షి సీతతోఁ బ్రత్యక్ష మయ్యె. 137

అగ్ని హోత్రుఁడు సీతను రామున కిచ్చుట

అగ్నిఁ బడియున్న సీతమ్మ యందమేమి మొక్కవోలేదు, బాలార్కబోలుతేజు
చనదొకింతయు భూషలు సడల కుండనిండు మొగమున రాము సన్నిధిని నిలిచె.
రామ పరిశుద్ధహృదయ నీ రామ యిదిగొ చెక్కు చెదరని శీలంబు మొక్కవోని
గుణమునీకెగాఁదగుభార్య,గొలఁది సేయఁదగునెగ్రహియించుమీవింకదశరథసుత.
సకలముసమర్పణముఁజేతుసాకుమనుచురావణుఁడు పల్కఁగాని యీ రామవినదు
ప్రాణముల దీతు నంచని భయము వెట్టె నైనఁ జలియింప దీ సీత అజ్ఞవదన.
అని పావకుఁడు సీతఁ నప్పగింపంగ నినవంశజుండు గ్రహించె నా సీత. 141
అనలుని బ్రహ్మను గాంచుచు వనజాక్షిని సీతఁ గనుచుఁ బార్థివ రాముం
డనె నిజకర్మనిరూపణ మున జానకి శీల రూఢిఁ బొందె నటంచున్. 142

సీత మహాపతివ్రతగఁ జెల్లును మూడు జగంబు లందికన్
సీతఁ బరీక్ష సేయకయె చేకొన నన్ను జగంబు దూరడే
సీత గ్రహించె దాశరథి చిత్తమునం గల కామవృత్తిచే
పాతక మాచరించె నని పల్కదె లోకము నన్ను తాతరో. 143

నన్నెమదినుంచితలపోసినన్నెసతము, నన్ను గననుండె నంచని నాకుఁ దెలియు
నైన లోకాపవాదంబె యాత్మఁ దలఁచి నామెను బరీక్షఁ జేసితి నంతియ సుమ.
సత్యము నిరూపణము సేయ జానకి చితిఁ జేరఁగా నుపేక్షించితి సీతయందు
నిశ్చయంబుగ దోషమ్ము నేనుఁ దలఁప నామె మహిమయే రక్షించె నామె నేడు.
ఎవఁడు సీతను బొందఁగా నెంచ గలఁడు రావణుఁడ సీతఁ బొంద గలట్టివాఁడు?
మండుచుండెడియగ్ని నెవ్వండు దాకు పరమపూతయె సీత నా భావమందు 146
ఎన్నియో యిడుములనుబొందియీ శుభాంగి నిన్నెమదినుంచి జీవించినిన్ను గనియె
సకలసద్గుణరాశి యీ జనకపుత్రి కమలవాసిని కమలయే గాదె సీత. 147

అని పల్క విధియంత నాదిదంపతుల గని భక్తిమై నమస్కారంబు సలిపె. 148

శుభకరంబుగ బల్కె విశుద్ధపరము, సర్వగుణధాము శ్రీరాము శంకరుండు
గనుచు రాక్షసేంద్రుడు లోకకంటకుండు చచ్చె నంచనిముదమున మెచ్చుకొనియె
కమలనేత్ర విశాలవక్షంబువాడ ఓయి ఆజానుబాహుడా యుత్తముండ
రాఘవ పరంతపుండ నా రాక్షస పతి జంపి శాంతి స్థాపింపవే జగతిలోన.

చను మీ వింక నయోధ్యకున్ భరతు నాశ్వాసించి, ధన్యాత్మ, త
ల్లిని గౌసల్యను లక్ష్మణాంబ గని వా రెల్లన్ ముదం బంద, భూ
ప నరుల్ సౌఖ్యము బొంద రాజ్యమునకుం బట్టాభిషిక్తుండవై
జనకక్ష్మాపతి పుత్రి గూడి మనుమీ సంతానవంతుండవై. 151

అశ్వమేధంబు సలిపి యశంబు బొంది తరలి రమ్మివు వైకుంఠ ధామమునకు
రామ నీతండ్రిదశరథ రాజవరుడు నిన్ను గనవచ్చియున్నాడు సన్నుత కను.
అదె విమానము నందుండె నతని గనుము స్వర్గముననుండి వచ్చె నసత్యదోష
మంటకుండ గాపాడితి వతని దాన స్వర్గధామంబు నందున్నవాడు సుమ్ము.
ఆ మాట నాలించి రామ లక్ష్మణులు ప్రేమతో దండ్రిని వెంటనే కనిరి.
గురుని విమానమందు గని కూరిమితో నతి సల్పు పుత్రులం
గర మనురక్తి గౌగిటకు గాఢముగా గొని తృప్తు డౌచు దా
శరథికి బల్కగా గడగె సంగర మందు జయించి తీవు, సం
బరమున వే నయోగ్య నికం బాలన సేయుము భార్య తోడుతన్. 155

పదియును నాలు గేండ్లు వనవాసము సేయగ నిన్ను బంప నా
హృది విలపించు చున్న యది యేగన సౌఖ్యము స్వర్గ మందునన్
విదితము నీదు వీర్య మిక వీరుడ రావణు జంపినావు నీ
సుదతిని బొందినావు గద చూడు మయోధ్యను దమ్ములన్ వెసన్.
పట్టాభిషిక్తుండ వై రాజ్య మేలి పట్టుము పెద్దల పరమ ధర్మంబు. 157

పూరుషోత్తమ సౌమ్య నీ పుట్టు కతము గోచరంబయ్యే నేడె, నా కొడుకు గాగ
రావణవధార్థమై యీ ధరను జనించితీవయనియంతయునునేడె యెఱుకయయ్యె.
దాన బట్టాభిషేకంబు బూనకుండ సురలె చేసిరి రావణు దురుసునందు
జంప జేయగ నేవని కంపు నటుగ విధిని జపదాట లేనైతి విశ్వనాథ. 159

ధరఁ గౌసల్యకుఁ బుట్టి యుండుట మహా ధన్యాత్మ కౌసల్య యా
ధర నీతో సహచారి లక్ష్మణుఁడునున్ ధన్యాత్ముఁడే యయ్యెగా
వర మిత్రౌఘము వానరావళియు దేవా ధన్యులై నారుగా
పురి రాజ్యాధిపుగా నినుం గను జనుల్ పూజ్యుల్ గదా ధన్యులై. 160

తండ్రి మధురవాక్కుల విని దాశరథియు వినతుఁడై పల్కె, రాముని వనికిఁబంప
కైకను భరతుఁ ద్యజియింపఁ గలనటంచు శాపమిడినావువదలుమా శాపమిపుడు
రాఘవుని కోర్కి మన్నించె రాము తండ్రి కౌగిటనుఁ జేర్చి లక్ష్మణుఁగారవించి
సీతకును రామునకు సేవఁ జేసి, భక్తిఁ బొందితివిపురుషార్థముల్ పుత్రయనియె.

వనిలోనం బదు నాలు గేండ్లు ప్రతిదినం బాలించియున్నావు రా
మునివై భూమి జనించియున్న విధి సంపూర్ణంబుఁ గావించి నీ
పని నెల్లన్ నెరవేర్చినా వికఁ భువిం బాలింపు పెక్కేండ్లు నీ
యనుజుల్ నీవును సౌఖ్యముం గనఁగ భార్యం గూడి యో రాఘవా.

సుప్రసన్నుండు రాముని జూచునంత సకలసౌభాగ్య సంపద సంక్రమించు
ధర్మగతి స్వర్గమబ్బును ధాత్రిపైన నవతరించిన పరమాత్మ యతఁడె సుమ్ము
ఇప్పుడే గద బ్రహ్మయుఁ జెప్పె నిటుగ సురలు మౌనులు విజ్ఞులు చూతురతని
ఆదిపురుషునిగాగ ననంతుఁగాగ నతని కెడబాటు గాకుండ నలరు మీవ. 165

అనుచుం జెప్పెను జానకిఁ గనుచున్ దశరథుడు కూర్మిఁ గతినపు నుడి బ
ల్కెను రాముం డంచు హృదినిఁ గినుకం బూనక చరించి కీర్తిని గొనుమీ.166

నిన్ను శుద్ధవర్తన వని యెన్న జగతి రాము డిటుసేసె సీతమ్మ రాము మదిని
దోష మొకయింత నీయెడఁ దోచిగాదు రాఘవపదానువర్తిని లలితమూర్తి. 167

ధన్యురాలవు కాగల తన్వి వీవు నేను నీ కుపదేశంబుఁ బూన నేల?
నైన మామనగుట జెప్పఁ బూనితిగసంతతినిగాంచిమనుడింక జగతి సతము
అని పల్కి దశరథుం డంతవేవెడలఁ గని యింద్రుఁడారాముఁగాంచుచుఁ బలికె.

ఇంద్రుఁడు వానరుల- బ్రబదికించుట

రామ నిన్నుఁజూడ రంజించె హృదయంబు ప్రతిన దీర్చి నట్టి రాఘవుండ
చెప్పు మీవ నాకుఁ జేతనౌ పని నెల్లఁ జేయువాడ నిపుడె శీఘ్రగతిని. 170

అని ఇంద్రుఁడనునంత నా రామవిభుఁడు మనవి యొనర్చెను మమతతోఁ గోర్కి
దివిజుల తోడ యుద్ధమున దేహములన్ విడి రెంద రెందఱో
ప్లవగులు వారికిన్ మరల బ్రాణ మొసంగుచు వారిఁ బ్రోవుమీ

యవయవ హీనులై రణము నందు తపించుచునున్నవార లా
యవయవముల్ యథాగతిగ నంది సుఖింప వరం బొసంగుమీ. 172
వనచరు లుండెడి తావుల వనము సమృద్ధిని ఫలచయ వన్యాహారం
బును గోరిన యంత లభింపను గృపఁ జేయుము సురేశ వానర తతికిన్. 173
కౌసల్యా సుత రామా వాసిం గనినట్టి భక్త వత్సల రామా
నీ సహజంబే గద యిటు గాసిలి పడియున్నవాఁ గాచు తలంపున్. 174
దేవ నీదు కోర్కి దీర్చెద నిప్పుడె యదియ కష్టసాధ్యమైన దయ్యో
అనుచు నింద్రుఁడాడు నంతట నటఁ గల కపుల శవము లన్ని కదలసాగె. 175
కాళ్ళు చేతులు విఱిగిన కవులు మఱల వానిఁగని లేచి యాడిరి ప్రాణచయముఁ
బడసి నిర్జీవ వానరుల్ వరలిరపుడు వారిఁ గని రాఘవుఁడు మోదభరితుఁడాయె.
జల పూరితంబులై సర్వ వాహినులు సలలిత ఫలముల పాకుగా నింక. 177
నీ వానరుల్ నమ్మి నిన్నెద సతము జీవయాత్రల సౌఖ్య జీవులు గాగ. 178
మనగలవారలు మహిమోన్నతుండ నిను గొల్చువారలు గనరెప్డు కొఱత. 179
పొమ్ము నీ వయోధ్య కింక బూరుషోత్తమాప్రభూ ఇమ్ముగాగ రాజ్య మూని
ఇందిరా సమాన సీ
తమ్మఁ గూడి యేలు మింక ధాత్రిఁ బౌరు లెల్ల సౌఖ్యముతోఁ జెలంగ సోదరాళి
ప్రీతిఁ గొల్వగా. 180
అనుచుం జను దేవత లందఱు వే వనచారులు ప్రొక్క పార్థివ రా
ముని రాముఁడు వారల మోదమునం గని నిద్దుర బొండనె గాలగతిన్. 181
శుక్లపక్షరాత్రి శోభతో వెలుగొందు పూర్ణచంద్రురీతిఁ బొలుపు మీఱ
సైన్యయుతుఁడు జనకజా లక్ష్మణ సహిత రాముఁడు నిదురించె రాత్రి యంత.

రాముని విభీషణుఁడు సత్కరింపఁ గోరుట

తెల్లవారు నంత మెల్లఁగా రాముని ప్రీతిఁ గాంచి యనె విభీషణుండు
వీర, తెచ్చియుంటి వివిధ మాల్యంబుల స్నాన మాడఁ దగును జలజనేత్ర. 188
యుద్ధమున డిస్సినావేమొ, యిద్ధ చరిత స్నానమాడుము నూత్నవస్త్రములఁబూని
భూషితుండవు గుమ్మింక మోద మరల స్నానమాడిండుఁ గాంతలు సార్వభౌమ.
నే నొనరించు సత్కృతుల సీవ గ్రహించి యనుగ్రహింపుమీ
నే నెపు డిట్టి సత్కృతిని నీ కొనరింపఁగలాడ నింక నం

చా నయమూ ర్తి భక్తవరుఁడైన విభీషణుఁ డాడ, భక్తుఁడై
యానతి సేసి పల్కు నసురాధిపు రాముఁడు మెచ్చి యుండియున్. 185

భరతుని లోఁ దలంచి కడు బాధఁ గలంగగ నెమ్మనంబు నా
భరతుఁడు వేచియుండు వనవాస సమాప్తము నొందు నాడె నే
తిరిగి యయోధ్యఁ జేరమిని ధీరుఁడు చొచ్చెడి నగ్నిఁ గాన వే
మఱలెడి తీరు నెంచఁ దగు మాన్య విభీషణ యంచుఁ బల్కుచున్. 186

స్నాన మాడింపు మీకపి నాథుఁడాదికపుల నాకేల స్నానంబు కాలమెంచి
కూర్మితమ్ముని వేవేగఁ గూడుకొనెడి మార్గమెంచు విభీషణ మాన్యతముఁడ.
దుర్గమంబగు దారినే త్రొక్కి చాల దూరము వనియందుఁ జనఁగ వలయు
నాలసింపంగఁ దగదింక యసురరాజ పయన మొనరింపనుంటి నాభరతుకడకు.
అను రాముఁ గాంచుచు నాసురవిభుఁడు వెనువెంటఁ బలుకాడె విహితకార్యంబు.
అల కుబేరు జయించిన యన్న పున్నె పుష్పక విమానముంబొందె పోవు నదియ
స్వేచ్ఛ నెచ్చోటి కైనను వీడ దాని వాని కిడ లేదు రామ నద్దాని నేడు. 190
ఆ విమానరాజ మఖిలప్రపంచంబు మిగుల వేగ మూని మేఘము వలె
వెడలగలదు రామ వెడలు మీ యద్దాన నేడె తమ్ము భరతుఁ జూడఁగలవు. 191
నీ యెడ భక్తుఁడం గద వనీచరముఖ్యుని వంటివాఁడ నే
జేయు సమస్త సత్కృతులఁ జేయఁగ నిమ్ము గ్రహింపఁ గోరెదన్
నా యెడ సీవు జూపు కరుణం బలుకాడఁగఁ గల్గి తిట్లు రా
మా, భవదీయ భృత్యుఁడ సుమాఁ కృప సేయుము భక్తవత్సలా. 192
నీవు సౌమిత్రి సీతయు నేను చేయు నర్చనం గొని వెడలంగ నౌను నీవు
నీదు సఖులును సైన్యంబు నెమ్మి మీర నతిథులై యొప్పి నేడె వే యరుగవచ్చు.
అను నుడి నాలించి యారామ విభుఁడు వినయంబు స్నేహంబుఁ బ్రేమఁజూపించి.

ఓయి విభీషణుండ మునె నొప్పగ నీవ సహాయ మూనుచుం
జేయవె సత్కృతిన్ దనియఁ జేయవె నీ దగు భక్తిచేతనే
వేయన నేల పూజితుఁడ వేఱుగఁ గావలెనా సఖుండ ఆ
ప్యాయముఁ జూపుచుంటి విటు లంతియఁ జాలును బోయి వచ్చెదన్.

ఎవ్వఁడు చిత్రకూట గిరి కేఁపుడ వచ్చెనొ, జాడ లీయుచున్
ఎవ్వండు రాజ్యము గొనఁగ నెంతయొ ప్రార్థనఁ జేసియుండెనో
ఎవ్వఁడు నా నిమిత్తమయి నింతయుఁ గాలము వేచి చూచునో,
ఎవ్వఁడు భాతృవత్సలుఁడొ యేనిక నాతనిఁ గాంచఁబోయెదన్. 196

తమ్ములఁ దల్లులం బ్రజలఁ దక్షణమే కన దైత్యరాజ నా
యుల్లము తల్లడిల్లెడిని నోర్పు వహింపను నా ప్రతిజ్ఞ యుం
జెల్లె వనిన్ వసింప, నికఁ జెచ్చెరఁ బోయి, గృహోన్ముఖుండ నై
చల్లఁగఁ జూతు నా భరతు సన్నుతశీలు, నయోధ్య నా పురిన్. 197

పదియు నాలుగేండ్లు వనవాస కాలంబు ముగిసిన మరునాడె ప్రొద్దు పొడువఁ
జూడకున్న నన్నుఁ జొచ్చెద నగ్నిలో నంచుఁ బలికెను భరతానుజుండు. 198

అట్టి వైపరీత్యంబున కవధి నొసఁగ రాదు, సెలవిమ్ము నే జన రాక్షస పతి
పుష్పకవిమానముం దెమ్ము పూజ నీయ అన్యథా యెంచరాదు లంకాధిపుండ.
పుష్పకబొసంగుట నీదు పూజకాదె నీదు తోడ్పాటుచే గాదె నే జయించి
సీతఁ గొనుచుంటి వెంట నో పూతచరిత వేరు తలపోయవలదు విభీషణుండ.
అనుచున్ రాముఁడు దెల్పఁగ వినుచు విభీషణుఁడు తోడ వినతిఁ బుష్పకముం
గొని తెచ్చి సమర్పణఁ జెసెను రామ విభుండు సంతసించుచు నంతన్. 201

ఆ విమాన రాజము రాముఁ డధివసించి సీత నంకంబునం జేర్చి చెలఁగుచుండి
కాంచుచు విభీషణునిఁ బ్రేమఁ గపిచయంబుఁ బలికె వాత్సల్యమూనుచుఁ
బ్లవగులయెడ. 202

వేరావణుఁ జంపుట, లంకారాజ్యం బీవు, పొందఁ గల్గుట నెంచం
గారణ మీ కపివరసహకారంబే గద, తలంపఁగాఁ దగు రాజా. 203

రాముని వీడ్కోలు

కనుచు విభీషణున్ మిగుల గారవ మొప్పఁ గృతజ్ఞుఁడై యనెన్
వనచరవర్గ మెల్లఁ గడు భక్తిని మైత్రిని జూపి పోరి నా
రని గెలుపొందగాఁ గలుగు నట్టి పరాక్రమవీర్యవంతులై
ఘనభుజదర్ప మేర్పడఁగఁ గాంచరె వారె జయంబు మిత్రమా. 204

నేను సంతృప్తిఁ గాంచెద నిపుడె వారి రత్నవస్త్రాదులొసఁగి గౌరవముఁ జూప
నీకుఁ దగినట్టి రీతి వసీచరుల బహూకరింపు మహానంద మొంద వారు. 205

అనఁగ రాముండు భక్తి లంకాధినాథుఁ డుచిత సన్మాన రీతి జయోత్సవంబు
సలిపె వానర నివహంబు సంతసిల్ల రాఘవుఁడు మోదమంది విరాజిలంగ. 206

వనచరులార మీ సహజ వాసములం గొని సౌఖ్యజీవులై
మన దగు మీ వనంబు లసమానముగా ఫలమూలవంతమై
జనుచు సుఖాస్పదంబు లయి సాకెడి మిమ్ముల, మీ సహాయ మీ
మనమునఁ బాదుకొన్నది సుమా, కృతకృత్యుఁడ నే కృతజ్ఞుఁడన్. 207

ఓయి సుగ్రీవ నిన్నెటుఁ బాయువాఁడ మిత్రవర్యుండ వీవు నీ మేలు సేత
మఱపునకు రాదు కాని నీ మహిని నేలఁ గపులఁగూడుచుఁ బోఁదగు కపి వరేణ్య.

ఓయి విభీషణా, చనెద మోయి స్వరాజ్యము నేలు మింక నిన్
బాయఁగఁ జాలఁ గాని బుధ వర్గము మేలనఁ బాలనంబునన్
నీ యసమాన సద్గుణము నిల్పు సురేశుఁడు గూఢ నాజిలో
డాయఁగ లేడు నిన్ను ఘనుఁడా సుఖియింపుము రాజ్య మేలుచున్. 209

పోయివచ్చె దమింకఁ బొంది మీ సెలవు నా యయోధ్య కిపుడె నా వారిఁగనఁగ.
అనెడి రాముని గాంచి యా దైత్యరాజు వనచరాధిపు లంతఁ బలికిరి సతని. 211

రామా మేమును వెంట వచ్చెదము నీ రాజ్యాభిషేకార్థమై
క్షేమంబుం గని రాజ్య మూనిన విభున్ సింహాసనాసీను, నె
మ్మోమ్ముం జూచుచు సంతసింపఁగల మో పూజ్యా, త్వదీయాంబకున్
మేముం జేతుల మోడ్చి మ్రొక్కఁ దల పిమ్మి యాజ్ఞ నీ వెంట రా. 212

అను గపిరాజును నా విభీషణుని గని మోదమున వల్లె యనియె రాముండు. 213

అంతట నంక మందు జనకాత్మజఁ బూని సుమిత్రసూతి, దా
చెంతనె నిల్వ విల్లుఁ గొని చెచ్చెర నెక్కుఁగ వానరాళి సా
మంత విభీషణుండు దస మంత్రులఁ గూడి పమాన మెక్కి భూ
కాంతుఁడు రామచంద్రుఁ గొని గాలి విమానము పోవునంతలో. 214

జనకసుతాభిరాముఁడు నిజాంగనఁ గాంచుచుఁ జూపి యుద్ధ భూ
మిని, సతి యెందఱో యిట సుమీ విడె జీవములం ద్వదర్థమై
కను మదె రక్త కర్దమము గాంచుము లంకఁ ద్రికూటపర్వతం
బున శిఖరంబునం గలదు పూర్వము గట్టెను విశ్వకర్మయే. 215

ఇదె గదా! దైత్యేశుఁ డిల్లి యుండిన తావు కుంభకర్ణుండును గూలె నిటనె
ఇటఁబ్రహస్తుండును నిల వీడె నీలుచే హనుమచే ధూమ్రాక్షుఁ డంత మొందె
ఇటనె సుషేణుండు పటుబలుఁడైన విద్యున్మాలి హతుగ దునిమినాడు
ఇటనె యీ సౌమిత్రి ఇంద్రజిఁ బరిమార్చె అంగదుఁడు వికటుఁ హతమొనర్చె.
ఇట మహోపార్శ్వ మహోదరు లీల్గినారు ఆ యకంపనుఁడును విరూపాక్షు లిటనె
బలులు వధియింపఁబడిరి నిన్నట్టి సీత చూడు మీశ్మశానంబును సుందరాంగి.
మహితరావణు భార్య మండోదరి పతి నిహతుఁ గాంచి కడుగుందిన వాడ యిదియె.
ఇదె మహాజలనిధిఁ యద్దాని గాంచు మిచి దాటి యా రాత్రి యిట వసించితిమి.
ఇది చూడు మీసేతు విద్దాని గట్టె పదిలంబుగా నల ప్లవగుండు కూర్మి. 219
దీనిపై నడచియే వానర బలము నేను లంకకు వచ్చి నినుఁ జూచినాము. 220
మూఁడు లోకములందుఁ బూజితం బిద్ది జోడు పుణ్యక్షేత్ర మేడను లేదు. 221
వననిధి దాటెడి హనుమంతుఁ గాంచి తన మీద విశ్రాంతిఁ గనుమంచుఁ గోరె.
ఈతఁడే మైనాకుఁ డీతనిం గనుము సీతరో సుకృతిని జెందినవాఁడు. 223
ఈ విభీషణుఁడు రాజిచ్చోట గూడె దేవి యయోధ్యకు బోవుచున్నాము. 224
కను కిష్కింధను వానరేశునకు ముఖ్యస్థానమౌ పట్టణం
బును వాలిన్దును మాడినాడ నిటనే పూఁబోడిరో యన్న రా
మునికిం బ్రేముడి సీత వల్కఁ నపుడో పూజ్యుండ సుగ్రీవు భా
ర్యను దక్కుఁం గల ముఖ్య వానరసతుల్ రా వెంట గొంపోదగున్. 225
సీత కోరిక మన్నించి ప్రీతితోడ రవిజునకుఁ జెప్ప రాముండు రవిసుతుండు
భార్యయగు తారకుం జెప్పె పరమ ముదముగాంచియామెఁదోడ్తెచ్చెనా కపులసతుల
ఆగిన విమానమెక్కఁ నా రంత వారు రివ్వుమని యది యేగెడి ఋష్యమూక
గిరిని బంపాసరస్సును గేలఁజూపి రాఘవుఁడు దెల్పె సీతకు రవిజు గాథ. 227
సీతరొ యీ గిరీంద్రమునఁ జేసితి మైత్రిని వానరేశతో
శీతల వాయువుల్ జెలఁగు చెల్వగు పంపను గాంచుమీ సతీ
పాతకు నాకబంధు నిటఁ బట్టి వధించితి పుణ్యరాశియౌ
పూతచరిత్ర నా శబరి పొందెను స్వర్గము నా యనుజ్ఞమై. 228
పక్షిరాజు జటాయువు పద్మగంధి నీ నిమిత్తంబు దైత్యేశు నని నెదిర్చి
మడిసియుండవిన తావిద్ది మజ్జిచెట్టు గనుమిది జటాయువు వసించి మనిన చోటు

దూషణు ఖరుని త్రిశిరుల దునిమి యుంటి నిచ్చటనె మనయాశ్రమంబిదియ చూడు
లలిత సుందర పర్ణశాల యిదియ గద ఆసుకుండిటగాదె ని న్నుపహరించె. 230

కొమ్మా గాంచుము నిర్మలాంబుమయమున్ గోదావరిన్ దివ్యుఁడౌ
అమ్మానోత్తముఁడౌ యగస్త్య ముని వాడౌ నాశ్రమం బద్దెగా
నమ్మానీంద్రు సుతీక్ష్ణ నాశ్రమ మదే అబ్జాక్షిరో కాంతిఁ దో
రమ్మో నా దశరథంగు నాశ్రమ మిటన్ రక్షారి నం జూచెగా. 231

ఈ ప్రదేశంబున విరాధుఁ డీల్గెఁ గాదె యత్రి ముని దర్శనంబైన యట్టి వాడ
నిటనె అనసూయఁ జూచితి వీవు దేవి చిత్రకూటంబు పర్వత శ్రేష్ఠ మిదియె.

కను మిదె చిత్రకూట గిరి కాంతరొ మున్ మన మున్న తా విదే
తన పరి వారముం గొనుచుఁ దమ్ముఁడు నా భరతుండు గూడ జే
కొను మనె రాజ్య మిచ్చటనె కొంచెము దూరమునందు చిత్ర కా
నన యుతమైన పుణ్య యమునానది గోచర మయ్యెఁ జూడుమీ. 233

ఆమహర్షి భరద్వాజు నాశ్రమస్థలంబు నిదియె త్రిపథయౌ లలిత గంగ
అదియ గాంచుము వివిధ ద్విజాయుతంబు తీరములఁ బూలచెట్లున్న దివ్యనదిని.

పొలుపగు శృంగిభేరపురముం గను మియ్యెదె వచ్చియుంటి మా
వలనె యయోధ్య గన్పడెడి వచ్చితి మింక స్వరాజ్య సీమకున్
గలిసె గుహుండటన్ మనల గాంతరొ యంచు విమానయాన మం
దున మును బాదచారు లయి త్రొక్కిన వాడలఁ జూపు సీతకున్. 235

వనమునకు బోవు దారిలో ఁగనినవానిసతికిఁజూపించి రాముండు సంతసమున,
జనె భరధ్వాజునాశ్రమమునకుఁ దోడమహితమునిరాజునకుఁ బ్రణామంబు సలిపె.

రాముఁడు భరద్వాజాశ్రమ మందుండుట

చైత్రశుద్ధపంచమినాడు చనుట కడవి చైత్రశుద్ధచతుర్థికి సరిగ నిండె
బదియునాలుగేండ్ల వననివాసకాల మంత మఱల భరద్వాజ మేని జేరె. 237

మునివర్యుని గాంచుచు మోదముతోన్ జననాథుఁడు భక్తిని సల్పి నతిన్
వినఁ గోరెను క్షేమము వీటిని తమ్ముని పౌరుల తల్లుల మోదమునున్. 238

ఓ మహర్షి యయోధ్యలోనున్న వారు, కుశలమే మూవురమ్మలు కూడు గుడ్డ
తోడఁ బౌరవారంబు సంతుష్టినున్న వారె తెల్పఁగోరెద వినువాడ దేవ. 239

అతడు సర్వజ్ఞుఁడయ్యు నన్నడుగుచుండె నంచుఁజిరునవ్వు దోపంగననియె నంత
క్షేమముగ నుండి రెల్లరు క్షామ మనెడి మాటయే లే దయోధ్యను మాన్య చరిత.
భరతుఁడు నీదు పాదుకల పాలనముం గడు జాగరుకుఁడై
జరుపుచు నుండె నిన్ను గని సాగిలి మ్రొక్కఁగ నీదు రాకకై
కర మనురక్తితో నెదురు గాంచుచు నుండె జటల్ ధరించుచున్
శిరమునఁ దాల్చి నీ నుడిని సిద్ధుఁ డతండు కృతప్రతిజ్ఞుడై. 241
సర్వ సుఖముల వీడి లక్ష్మణునిఁ గూడి నార చీరల ధరియించి నారిఁ గూడి
కైకనుడిఁ జేసి నీ తండ్రి కాన కంప కాయగూరలె హారంబుఁ గాగ నడక
పనినుంతచ్చిన నిన్నుఁ గనుచు నాడు పరమదుఃఖంబుఁ బొందితిఁబరమపురుష.
కానన సీమలోఁ బడిన కష్టములన్ వినియుంటి రాఘవా
వాని జయించి శాత్రవులఁ వారణఁ జేసి కృతార్థతం బురిన్
గానఁగ వచ్చియున్న నినుఁ గాంచి ముచంబును బొందినాడ, నా
దానవనాథుఁ జంపి నిజధర్మము నిల్పితి వీవు దీక్షతో. 243
లోకకంటకు, దనుమూడఁ గలిగి యతని పుత్ర మిత్ర సంబంధవ వ్యూహమెల్ల
నాశన మొనర్చి రక్షించి తీశ జగతి విజయ మూనుచు వచ్చిన వీర రామ. 244
బ్రహ్మరుద్రాదులును సుర రాజు విజయు నిన్ను దర్శింపవచ్చుట నీకు వరము
లిచ్చుటయు దివ్యదృష్టివై యేను గంటి నేదియేయైన వరమిత్తు నేనుఁగూడ .245
వరగుణ రాఘవా వెడల వచ్చు నయోధ్యకు రేపు నీకు సా
దరమున నర్చనన్ సలిపి ధన్యుఁడగాఁ దలపోయుచుంటి నే
జరుపఁ దలంచు విందుఁ గొని సారసనేత్ర చనంగవచ్చు నీ
భరతుని గాంచి రాజ్యపరిపాలన మూనఁగ ధర్మవత్సలా. 246
మౌని యటుల్ గడు మాన్యతఁ జూపన్ భానుకులోద్భవ పార్థివరాముం
డౌనని స్వాగత మంద నయోధ్యన్ ధ్యాన మనోగతిఁ దాఁ దలపెట్టెన్. 247
వరమిత్తు ననుమేని వరదుండు గోరె వరమొండులో నెంచి వానరహితుల. 248
తా నయోధ్యకుఁబోవు దారియందెల్ల వానరకోటులు భక్షింపఁ దగిన. 249
లలితంబు సరిక్రొత్త రహి నిచ్చు వాని ఫలమూలములఁ జెట్ల వర్ధిల్ల జేయ.243
మునియంత సంతోష మునఁ జేసె నటుగ నినవంశజుఁడుగాంచియింపొందురీతి
వనచరు లెల్లరుఁ దిని ప్రమోదంబు గని తృప్తులై వారు గంతుల నిడిరి. 250

అంత హరిపుంగవుండగు హనుమఁ గాంచి యొప్పిదముతోడఁబల్కెనయోధ్యకేగి
తల్లులను గాంచి నృపు నింట, ధాత్రిపతికి భరతునకుఁ దెల్పఁదనరాకభద్రగతిని
దారి శృంగిబేర పురంబు దగులు నీకు గుహుఁడువనరాజునామిత్రుఁగూడుమచట
నాదుశాక నెఱింగిన మోదమందు నతఁడుఁ సకలసద్గుణసంతుఁ డతఁడు హనుమ
బోయ ఱే డయోధ్య బోవు మార్గము చెప్పు భరతు విషయ మెల్ల నరయుమచట
భరతుఁజూచి దెల్పు మరివర్గమును జంపి భద్రగతిని మఱలివచ్చితి నని. 253

చిత్రకూట మహాగిరి చెంతనుండి దండకారణ్య సీమలఁ దగఁ జరించి
పరియునాలుగేండ్ల వననివాస ముడుగ మఱలి వచ్చితినని తెల్పు మా హరీంద్ర.

వనిని విరాధునిన్ దునిమి పంచవటీస్థలిఁ జుప్పనాతి, ము
క్కునఁ దెగఁగోసి చంపి ఖరు ఘోర నిశాచర సైన్య సంతతిన్
దునుముట, లంకఱేడు కడు దోర్బలవంతుఁడు రావణుండు సీ
తను హరియింపఁగా నవనిజం గనఁ బోవుచు నిన్ను గూడుటన్. 255

రవిసుతు మైత్రిఁ బొంది సురరాజసుతుం బరిమార్చి రాజ్యమున్
రవిజున కీయ ని న్నతఁడు లంకకుఁ బంపుట నీవు వార్ధిఁన్
జవమున దాటి సీత గల జాడ నెఱుంగుచుఁ నాకుఁ దెల్పఁగా
నవనిజ లంకలోఁ గనగ నద్ధికి సేతువు గట్టు మెల్లయున్. 256

వనచరుల రాజు సుగ్రీవు బలము గూడి సేతు వాధారముగ లంకఁజేరి దైత్య
పతిని, బంధుమిత్రుల పరివారయుతుని మహితబలు రావణునిఁబరిమార్చియుంట.
జలధినాథుండు బ్రహ్మయు శంకరుండు నాకుఁ బ్రత్యక్షమౌటయు నాగురుండు
దశరథునిఁగూడఁ గాంచుట ధాత్రిపుత్రి యగ్గిఁజొచ్చుటఁ బరిశుద్ధ యనుచు నామె.
కొనుటయు విభీషణుని మైత్రి గూడినగతి లంకకు విభీషణుని నేను రాజు సేసి
లంకఱేనిని కిష్కింధ రాజుఁగూడి సతియుఁదమ్ముండు వనచర సైన్యమెల్ల.
వెంటరా బుష్పకం బెక్కి వీడు సేర మఱలిపచ్చి భరద్వాజు మౌని యాజ్ఞ
నాశ్రమంబున నేనుంటి ననుచుఁ దెలిపి రేవు రానుంటినని చెప్పు భూపునకును.
రాజ నీతి ధురంధర రామ విభుఁడు స్వీయవీరగాథఁ తెలియ జెప్ప హనుమ
నంపు భరతుఁడు వినునెడ నాతని ముఖ చిన్నలన్నియు గుర్తించి చెప్పగోరి.
భరతునితలంపుగ్రహియించిమరలిరమ్ము అతఁడెపరిపాలనంబూన నభిలషించు
నెడల వెంటనే పచ్చి నా కెఱుక పరువు మున్నె దూరంబు నే రాకపూర్వమనియె.

పదియను నాలు గేండ్లు వనవాసము సేసెడి కాలమందు స
మ్మదమున రాజ్య మేలి సుఖముం గనియుండినవాఁడు నేఁడు, వే
చదలునె రాజ్య మంచు మది భావనఁ జేసి యెఱుంగఁ దమ్ము నె
మ్మది మునుముందుగాఁ బనిచె మారుతినిన్ భరతుం గనన్ వెసన్.

హనుమంతుడు అయోధ్యకేగుట

మారుతి రామ భూవిభుని మాన్యుని మాటను, వాయు మార్గముం
జేరుచు శృంగిబేరపురముం గని యా గుహఁ జూచి రాముడే
తీరునఁ జెప్పెనో యటుగఁ దెల్పగ; నాతఁడు మోదచిత్తుఁడై
చారి నెఱుంగఁ జెప్పఁగ యథాగతిఁ జేరె నయోధ్య కంతటన్. 264

జానకినిగూడి లక్ష్మణ సహితుఁడగుచు రామచంద్రుండు సత్యపరాక్రముండు
మఱలివచ్చి భరద్వాజమహితుఁ జేరె పంచమిన రాత్రి యటనుండు బయలు వెడలి
రేపె యుదయ మయోధ్యకు భూపుఁ డరుగు. 265

హితుఁడవగునీకుఁదనక్షేమమిపుడెదెలుపఁబంపె ననుఁజూతువాతనిఁద్వరితగతిని
ననుచు గుహునకుఁ జెప్పి యా హనుమ గాంచి వాలుకిని గోమతీనదిలీలఁ జనియె.
గంగాయమునాసంగమ రంగముఁగని శృంగబేరి రయమునఁ జేరెన్
బొంగుచు శుభవార్తను దెలుపంగఁ దనకు లభ్యమైన పని నెంచుచునున్. 267

ఆరయ నయోధ్య కేగఁగ నచట నుండి కోశమాత్రంబు దూర ప్రదేశమందు
వృక్షముల దోపులనడుమ వెలయుచున్న భరతు నాశ్రమస్థలిఁ జేరె వాయుజుండు.
వల్కలంబులు దాల్చి వస్త్రంబుగాగఁ గృష్ణాజినము మేన నలరు వాని
కంచమూలంబులఁ గాయంబు శుష్కించి గడ్డంబు జడలతోఁ గ్రాలు వాని
దేహసంస్కారంబెఁ దెగనాడి పదునాలు గేండ్లు ముటికి మేనఁ గెరలు వాని
గెలిచి యింద్రియముల జెలఁగి బ్రహ్మర్షిగా ఆత్మాను సంధాన మలరు వాని 269

పాడుకలఁ బూని రాజ్య సుపాలనమ్ము పరమధర్మానుపర్తియైజరుపువాని
బలము సర్వస్వమ్ముఁ గాషాయ వస్త్రములనెదాల్చితనుగొల్చుకొలువునఁడనరు వాని.
ధర్మదేవత రెండవ ధర్మ రూప మనఁగ వెలుగొందు భరతుని హనుమ గాంచి.
ప్రాంజలినిఁ బల్కఁ వచ్చిన వాఁడు రాముడంచు దెలుపంగ ఆనాముఁడంపె నన్ను
వచ్చుచున్నాడు రామిండు పత్నిఁగూడి లక్ష్మణునిదోడ మిత్రులు రాజపరులు
రాగ వెనువెంట రావణ రాజు దునిమి వీడుమీవింక దుఃఖమ్ము వీర భరత. 272

విన్నంతనె రాముఁడు రా నున్నాడని హర్ష మెంతయో గని చిమ్మం
గన్నుల బాష్పంబులు వే మన్నించెను గౌగిలించి మారుతి నంతన్. 273

ప్రియమును దెల్పు వాయుజుని ప్రేముడిఁ గౌగిటఁ జేర్చి బాష్ప సం
చయమున ముంచి వాని మెయి సద్గుణదేవతవో నరుండవో
లయ మగు నాకు దుఃఖ మిక రాముని గాంచెడి భాగ్య మబ్బు నీ
ప్రియతమ వార్తఁ జెప్పితివి వింటిని నిన్ను బహూకరించెదన్. 274

పదునాఱు మందిని పడుచు కన్యలను విదిత కులీనలై వెలసెడి వారి. 275

అతిమనోహర లగు నందకత్తెలను సతులౌచు భార్యలౌ సహచారిణులను 276

నూఱువేలాపుల నూఱు గ్రామములు తీఱుగా నిచ్చెద, దీసికొమ్మీవు. 277

అని భరతుండు మోదమున నంతకు నంతకుఁ బొంగి పొంగుచున్
హనుమ వచింపుమా రఘుకులాన్వయ రాముఁడు వచ్చు వార్త నే
విని ముద మందినాడ సుమ వీరుఁడు రాముఁడు వానరాళియున్
వని నెట్లు గూడి రొకొ పట్టున సఖ్య మొనర్ప నొప్పుగా. 278

అని సుఖాసన మిడ హనును కూర్చుండి మనవి యొనర్చెను వనకథ నెల్ల 279

భరతా తండ్రి యనుజ్ఞఁ బట్టి వనిలో వాసంబు సేయంగ సో
దరుఁడున్ భార్యయు వెంటరా జనఁగ నంతం జిత్రకూటాద్రి కిఁ
వరుగన్ బాదుక లిచ్చె పంపెను గదా, ఆ గాథ సర్వంబు నీ
పరమై యుండుటచే వనిం దదుపజిన్ బాముల్ నిషేధించెదన్. 280

చిత్రకూటాద్రి నీవుండఁ జెదరి బెదరి వన్యమృగతతి వనినెల్లఁ బాడు సేసె
సైనికసమేతముగ నీవు చనిన పిదప భయకరంబయి నవని బీభత్సమాయె.
దాని విడనాడి రాముండు దండకవని సింహ శార్దూల మత్తేభ జీవ తతుల
కాకరంబయి విజనమై భీకరమగు రాక్షసనివాసమునిలోనఁ గ్రాలఁ దొడఁగె.

వనిని విరాధ దైత్యబలవంతుఁడు సీతను బట్టి పోవ నా
తని వడిఁ బట్టి గోతి నిడి తక్షణమే ఖననం బొనర్చి చే
రెను శతభంగమౌనిని బరీవృతశిష్యచయంబువాని యీ
తని తనువుం ద్యజింపఁ గని తమ్ముని సీతనుగూడి వే చనెన్. 281

ఆ జనస్థానమునఁ జేరి యట వసింప శూర్పణఖ రాక్షసాంగనఁ జూచి వారి
మోహమునఁ జేర రామాజ్ఞ బూనియామెముక్కుఁజెవులఁగోసెసోమిత్రిమోదమంద
చుప్పనాతి యంత సోదరవర్గంబుఁ జేరి చెప్పె రాము చేత నెల్ల
వారు క్రోధ మూని పదియునాలుగు వేల రాక్షసులఁ బనిచిరి రాముఁ జంప
రాక్షస బలంబు సర్వంబు రాముపైన బడగఁ దానొక్కరుఁడె పోరి వారిఁ జంపె
నంత ఖరదూషణాదులే యనికి రాగ వారలను జంపె రాము డు ప్రథిత బలుఁడు.
మూఁడుగడియలలోఁ భూమినిఁ బడిరి దాడిగా వచ్చిన దైత్య సైనికులు. 287
ఖరదూషణాదులు పరలోక మేగఁ బరమసంతోషానఁ బరగిరి మునులు. 288
ఆ వాడఁ దొలఁగెగా నాసుర భీతి జీవరాసులు శాంతిఁ జెందిన వంత. 289
తన వాఁని బదునాల్గు వేలను జనస్థానంబునం దెల్లరన్
మనుజుం డొక్కఁడె యేక కాలమున దున్మన్ దిక్కు లేకుండ శూ
ర్పణఖాదైత్యకురూపి ముక్కుచెవులం బాయంగ నా రావణుం
గని తోఁబట్టువుతోడఁ దెల్పెను ప్రతీకారంబు వే సల్పఁగా. 290
చుప్పనాతి యంతఁ జూచి లంకేశుని దైత్యరాజ వీరు దాశరథులు
రామ లక్ష్మణులగు రాచవారు తనకుఁ జేసియున్న కీడుఁ జెప్ప యేడ్చె. 291
ముక్కుఁజెవులు లేక మోమెల్లఁజెడి యేడ్చు నాడఁబడుచుఁగాంచి యసురరాజు
మాయ కాటపట్టు మారీచుఁ గూడుచు వనికిఁ జేరె రాముఁ బరిభవింప. 292
మాయ మృగము గాగ మారీచ రాక్షసుఁ డందచంద మొప్ప నట చరించె
సీత లేడిఁ గాంచి చెప్పె దానిని జట్ట రామ విభున కంత రాఘవుండు. 293
మాయ మృగము వెంటఁ బోయెను గబగబ చేగు చెంగుమనుచు లొంగకుండ
నడవి జాలదూర మటుగు నంతటఁ దానిఁ జంపఁగలిగె రామ శస్త్రవిదుఁడు. 294
అదియుఁ జచ్చువేళ హా లక్ష్మణా! యని రాముగొంతుఁ బోలు రవముతోఁడ
నార్చె దాని వినిన యవనిజ లక్ష్మణు నంపె రామునకు సహాయ మూన. 295
అంత నాశ్రమంబు నం దొంటరిగ నున్న సీత రావణుండు సేరి మాయ
మాటలాడి బలిమిమై యామెఁ గొనిపోయి లంకఁ జేర్చె దైత్యరాజు వడిగ. 296
తన మందిరంబందు ధాత్రిజ నునిచి తన మాట వినఁగ సీతమ్మను గోర. 297
తృణభంగి నెంచి దైత్యేశుని సీత గణియింపకుండుటఁ గడుఁ గోపగించి. 298

ఆ యశోక వనిని నా సీత నుంచె నాయమ దీనయై యా ర్తియై యుండె. 299
బలిమిన్ సీతను దొంగిలించుకొని పోవన్ మార్గ మధ్యంబునన్
బలవంతుండు జటాయు వడ్డుపడఁ జావంగొట్టి లంకాధిపుం
డలివేణిం గొనిపో విమానమున గుయ్యం బెట్టుచున్ సీత భూ
షల మూటం బడవైచె దాని కపి రాజన్యుండు వే దాచెఁగా. 299
రాము లక్ష్మణు లందందు రామ వెదకు దారిఁ గనిరి కబంధుడన్ దైత్యు వార
లతని హితమెంచి ఋష్యమూకాద్రినున్న కపికులేశ్వరు సుగ్రీవుఁగలిసి రచట.30౦
ఒకరి విషయంబునొకరు మున్నొప్పగనిన వారిసఖ్యంబు స్థిరమొచుఁబ్రతిఫలించె
వాలి కపిరాజుఁ దలఁప దుర్వారబలుఁడు తన సహోదరు సుగ్రీవుఁ దరిమివేసి.
రాజ్యమును వాలి హరియించి రహిఁజెలంగు వాని రాముండు వధియించి వానరపతి
గాగ సుగ్రీవు నొనరించెఁ గపికులేశు డంత సీతమ్మ వెదుకంగ నంపెఁ గపుల.
ఆయమదిశ సంపాతి జటాయు వన్న రావణుఁడు సీతఁ గొంపోయి లంకలోన
నునిచె ననె దాన జలనిధి నూర్ధ్వగతిని నూఱుయోజనముల మేఱ నొకఁడదాటి.
ఆ యశోక వనంబున నార్తిఁ గుందు నా పతివ్రత దీన నే నంతఁ గాంచి
అంగుళీయక మిడి క్షేమ మరసి ఆమెనుండి శిరోమణి నంతఁబడసి
రామునకుఁ దెచ్చియిచ్చితి లలిత మణిని. 304
రాముఁడా శిరోమణిఁ గాంచి రామనెంచి పరమదుఃఖితుఁడై దైత్యపతిని జంపి
సీతఁ గొన నెంచి వానర సేనఁగూర్చె నబ్ధికి నలుఁడు సేతువు నంతఁ గట్టె.
దారి నీయంగఁ గోరిన దాశరథికి నా సముద్రుండు మారాడఁ డయ్యె నంత
నమ్మ సంధించె వింటిని నతని నినకఁ జేయ వెనువెంట నమ్రుఁడై చేసి వినతి.
రామశరణార్థిగా నంబురాశివాఁడు సేతువును గట్ట ముంచఁ దా శిలల నంచుఁ
బలుక భక్తపత్సలుఁడౌచు వార్ధిఁ బ్రోచి సేతువును గట్టజేసెను శీఘ్రగతిని. 307
తనయన్న దుర్మార్గుఁ డనుచు గ్రహించి జనపతి నా విభీషణుఁడాశ్రయించె.308
పగవాని తమ్ముఁడని భావింపకుండ జగమెల్ల గన వాని సహవాస మూని. 309
ఆ సేతువును దాటి యబ్ధి మేమెల్ల ఆ సోకుమూకల వాసంబు లంకఁ. 310
జేరి రణంబూని వారి సైన్యంబు వీరవృత్తినిఁ జంపి విజయంబు నొంది. 311
మఱలెగా రాముండు తిరిగి యీ పురము వరపతివ్రత నావైదేహిఁ గొనుచు 312
రావణు ననుమాడె రాఘవుం డొకఁడె రావణిఁ బరిమార్చె రామానుజుఁడు.

ధీరుండు రాముండు దివిజులు కనఁగ వీరుఁడౌ ఘటకర్ణు శూరునిఁ జంపె. 314
అంతఁ బ్రహస్తుని నా నీలుఁడొండె పంతంబుతోఁ జంపె బాహువిక్రముని. 315
రావణుం జంపుట రాము జయంబు దేవతల్ గని వచ్చి దివ్య రాఘవుని
స్తుతియించినారలు స్తోత్రపాఠముల నుతియించినారు వినతుల నొనర్చి. 317
వనజభవుండు శివుఁడు వచ్చిరి వనజాక్షుఁ గనఁగ సురల రాజు వినతి సల్పె
దశరథుండు స్వర్గ ధామమునందుండి కూడవచ్చి రాముఁ గొడుకుఁ గాంచె. 319
ఆది పురుషుఁ డీతఁ డాద్యంతములు లేని సకల సృష్టికర్త సర్వ మాత
డంచు రాముఁగూర్చి యని రజుఁడు సురలు వేదవేద్యుఁ డనిరి విబుధవరులు. 319
శ్రీరాముఁడే ఆది నారాయణుండు మా రామయే సీత మహి బుట్టినారు. 320
అవతారమూర్తులై యసురులఁ జంప భువిఁ బుట్టి రంచని మ్రొక్కుచు వారు. 321
విశ్వక ర భ ర్త విశ్వమయుండును విశ్వలయుఁడు గూడ విశ్వసృష్టి
యాట గాఁగ సలుపు నాద్యంతములు లేని ఆది పురుషుఁ డంచు నజుఁడు పలికె.
బ్రహ్మసురరాజు శివుఁడును రాఘవుఁగని వరము లిచ్చి చనిరి వారి వరములనని
నిహతులై యున్నకపులెల్ల నిమిషమాత్ర ప్రాణములఁబొంది సుఖమున వరలినారు
పుష్పక విమానమున నెక్కి పుణ్యశీల ధరణిజాతను గూడి వానరులఁ గూడి
యరుగుదెంచెను గిష్కింధ కచటనుండి ముని భరద్వాజుఁ జేరె రాముండు నిన్న
పుష్యమినిఁజూచెదవురాము మోము రేపు భరతయనివాయుసూనుండు పలుకునంత
భరతుఁడానందమయుడయి ప్రమదమొప్పహనుమఁగొనియాడెశుభవార్తననుటవలన
బ్రతికియుండిననూఱేండ్లుబడయవచ్చునుఖమునెప్పుడోయను సూక్తిసుముఖమయ్యె
రాము నికఁ జూడ గలిగెద రాజ్యము విడి భక్తి నాతని సేవించి బ్రదుకువాఁడ.
అనుచు శత్రుఘ్నుఁగని పల్కి యవని నెల్ల వేగమ నయోధ్యవఱుకునువిహితరీతి
బాగుగానుండఁ జేయింప వలదె రాము పయనము సుఖకరంబుగ వరలునట్లు.
అని శత్రఘ్నుఁడు భరతుని విని రాముని రాక ప్రజకు వినిపించుచు దా
రిని బాగొనరించి యయోధ్య నలంకార మొనరించె నతి భక్తి మెయిన్. 328

రాముని రాక

దిశలు వెలుగొందెఁ, దూర్పునఁ దెల్లవారె రాత్రియే పౌరులెల్లరు లలితరీతి
నా యయోధ్య నలంకృతి నలరఁ జేసి యేగనుండిరి రాముని కెదురు గాగ.
దశరథ భార్యలు తల్లులు మువ్వురు మంత్రి పురోహిత మాన్య జనము
చతురంగ బలములు సైన్య భారంబు పదాతులు పండితోత్తమచయింబు

మత్తగజంబులు నుత్తమాశ్వంబులు రాజబాంధవ్యముఖ్యు లైన వారు
వైతాళిక చయంబు వాద్య బృందంబులు భూసురాళియు వీర పురుష గణము
రథికులగువారు వేలకొలందిగాగ, జనిరి భరతు నందిగ్రామమునకు, దెల్ల
వారుటకుముం దయోధ్యలో జేర జనులు రాఘవున కెదురేగెడి రహిని జనిరి.
తనువు శుష్కింప వల్కల ధారి యగుచు పాదుకల నిత్యమును గొల్చిపాలనంబు
సలుపు భరతుండు తనరామ చంద్రు గనగ నేగుటకు ముందుగావచ్చి రెల్లవారు.

భరతు డెదు రేగుట

శిరమునం దాల్చి పాదుకలం జేగొని ఛత్రము చామరంబులన్
భరతుండు వల్కలాజిన విభాసుర తేజుడు మంత్రి యుక్తుడై
పురజనులున్ రథంబులును బూజ్యులు బ్రాహ్మణపండితోత్తముల్
కర మసురక్తి నెంట బడగా నెదురేగెను రాము గానగన్. 332

కొంత దవ్వేగి జానకి కాంతు డేడి హనుమ రాలేదె యేమని యడిగె భరతు
డాతురుండయి హనుమంతు డంత బాఱ జూచుచుండెలుప సాగె విశుద్ధమతిని.

రాజగు రామచంద్ర విభు రాజ సపర్యలం దన్పి యా భర
ద్వాజుడు విందొనంగెను గదా కపివారనిమిత్తమై తరు
వ్రాజము నూత్నశోభ ఫల వంతముగా నొనరించె దారిలో
భూజములం గలట్టి మధువున్ ఫలముల్ దిని వచ్చువారడే. 334

వినదగు గోమతీ తటము వీడెడి యా కపి సేన నవ్వడిన్
గను మదె దుమ్ము రేగినది గా యల వాలుకి పాహినీతటిన్
వనచరు లిప్డు సాలవన వాటిక వీడుచునున్నవారు, రా
ముని వశమై విమాన మల పుష్పక మయ్యెదె వచ్చుచుండెగా. 335

బంధుసహితంబుగాగ రావణునిం జంపి మహితదీప్తిని బ్రహ్మనిర్మాణమైన
పుష్పక విమాన మెక్కి రాముండు వచ్చు నా విమానయానధ్వని నాలకించు.336

రాముడు లక్ష్మణాన్వితుడు రామ యుతుండు కపీశ్వరుండునున్
భీమ బలుండు ధార్మిక విభీషణుడున్ వెనువెంటరా గపి
స్తోమముతో విమానమునం దొందరగా జనుదెంచుచుండె నా
వ్యోమతలంబు గాంచు మదిగో వినుమా ధ్వనిం జూడ నయ్యెడిన్. 337

వాడె గదా రఘూద్వహుఁడు పార్థివ రాముఁడు, వాడె వాడె.వే
చూడుడు చూడు డంచు గనుచుండిరి బాలురు స్త్రీలు నృద్ధు ల
వ్వాడకుఁ జేరి నిల్వఁబడు వాయు విమానము నందు రామునిన్
జూడుడు చూడు డన్న ధ్వని చుక్కల నంటెడి నిండె దిక్కులన్. 338

శ్రీరామ-భరతుల- సమావేశము

దేహముల్ విఱిచి యదే చూపు నిలిపి వాహనంబులఁ దిగి ప్రజలెల్లఁ గనిరి.339
భరతుఁడు దరిఁజేరి ప్రమదంబుతోఁడఁ గరముల మొగిడించి కర మనుర క్తి
పరిపాలనము జేసి ప్రతిన నీ విటుగ వరదుండ సీతతోఁ బురమును జేర.
తిరిగివచ్చితి వయ్య తేజోమయుండ పరమసంతోషంబు ప్రభవించె నాకు. 342
అనుచురాఘవుముందు వినయంబుతోఁడ ననుజుండు భరతుండు మనవి యొనర్చె
నేల విమానంబు వ్రాల రామాజ్ఞఁ జాల ముదంబున సరసోక్తి భరతుఁ 344
జేతుల నెత్తుచుఁ జేర్చి యంకమునఁ బ్రీతి రాముఁడు కౌగిలించెను వాని. 345
భరతుండు సౌమిత్రిఁ బలుకరించుచును బరమభక్తిని సీత పదముల మ్రొక్కఁ.
కైకసూనుఁ డంత గౌగిటఁ జేర్చెను రవిజు జాంబవంతు ద్వివిజు నలునిఁ
దక్కఁ ప్లవగవరులఁ దమిఁ గౌగిటను గ్రుచ్చి పలుకరించె గౌరవంబుఁ జూపి.
మనుజరూపంబునందున్న వనచరులును బరమసంతోష మూనుచు భరతుఁగనిరి
భరతుఁడో రవిసూనుని మఱల గౌగిలించి ప్రేమాస్పదుండు వచించె నంత.
ఆరయ మేము నల్వురమె అన్నయుఁ దమ్ముల మింత దాక నీ
కూరిమి, భానుసూన నినుఁ గూడుచు సోదర పంచకంబుగా
మారితి మయ్య నేడు, భువి మా తనువుల్ గిల కాల మెల్ల, నీ
తీరున నుండఁగాఁ గలము ధీవర నిన్నెద నుంతు మెప్పుడున్.
భరతుఁడంత విభీషణుఁ బక్క కేగి సామవచనోక్తి నాతని క్షేమ మరసి
సత్కృతి నొనర్ప వేరామచంద్రుఁ గూడియదియమా భాగ్యమేకదయనుచుఁబలికె
అంత రామలక్ష్మణుల కత్యంత భక్తి మ్రొక్కి సీతమ్మ పదపద్మములకు వినతి
సల్పె; శత్రుఘ్నుఁ డచ్చటి జనులు గడుముదంబునఁగనిరి రాముసోదరులతోఁడ.
రాముఁడు మాతృదేవతకు రాగముతోడ నమస్కరించి, వే
ప్రేమఁ దలిర్పఁ గైకసును బ్రీతి సుమిత్రకు మ్రొక్కి యా వసిష్ఠుకున్
క్షేమముఁ దెల్పుచున్ వినతి సేసెను, బౌరులు రాముఁ గాంచి, శ్రీ
రామ జనాభిరామ గొనరా యని స్వాగత మిచ్చి రెల్లరున్. 352

భరతుఁడు రాము పాదములఁ బాటుక లుంచి పదద్వయిన్, నతిన్
శిరమును వంచి వాని వరి; శీఘ్రము ఓ రఘు రామ భద్ర నీ
భరఁ గొను మీవ, నీ కొఱకు దాసుఁడు వేచె నిరీక్షఁ జేయుచున్
బురము సుభిక్షమై వరలు బొక్కసమెల్లయు నిండియుండెగా. 353

నిన్నయోధ్యలోఁ గనజాలి నేఁడు మఱల నైతిని గృతార్థుఁడఁగొను రాజ్యంబు నీవ
అప్పగించుచునుంటి రాజ్యంబు నీకు వరసుభిక్షంబు శాంతిని వరలు దాని. 354

అనెడి భరతుఁ గౌగిట నదిమి ప్రేమ నా విమానమందెల్లర నంతఁగూడి
భరతుఁడున్న నందిగ్రామ మజిగే రామ విభుఁడు జేజేల ధ్వానంబు వింట నంట
దిగె విమానంబు నందిగ్రామమందు దిగి కుబేరు కడ కఱుగు మనె దాని. 356

రాము నాజ్ఞ బడసి రమ్య విమానంబు వెడలె త్వరితగతిఁ గుబేరు కడకు
రాఘవుఁడు వసిష్ఠ రాజు లెల్లరఁగూడి ఆసనస్థితుఁడయి యలరె నంత. 357

శిరమున గేల్ మొగిడ్చి నతి సేయుచు నన్నకు భక్తి తోడ, నా
భరతుఁడు వల్కెఁ; రాము భువిపాలన మూనుము దండకాటవిన్
దిరుగుచు నాకు రాజ్య మిడి తీర్చినవాఁడవు కైక కోర్కెఁ నీ
భర కిపు డీవు వచ్చితివి ధాత్రిజతోడ సలక్ష్మణుండవై. 358

ఏ నిక రాజ్యభారము వహింపఁగ నోపను జ్యేష్ఠపుత్రుడే
బూనుట యొప్పయోధ్య జనములో గడు మోదము నందు వారహో
మానవనాథ, సర్వగుణ మాన్యుఁడ భృత్యుఁడ భక్తుడన్ సుమా
నేను ద్వదంఘ్రి పద్మములనే యనిశంబును గొల్చుచుండెదన్. 359

ఎన్నియో క్రతువుల సల్పి నిన్నుఁ గాంచె దశరథనృపుండు మనతండ్రిధాత్రినేల
నెల్లరను దృప్తులనుఁ జేసి యేగి పచ్చి ప్రతిన గొనసాగ మరలినవాఁడ వీవు.
మహితవృషభంబు సులువుగ గహి వహించు బరువులేగవహింపగావలను బడునె
దివ్యతేజుండవగు నీకు తేలిక యగు ధాత్రిపాలన భరము నేఁ దాల్చఁజాల. 361

ఖరము పరుగెత్తునే యశ్వ గతిని బట్టి హంసపలె కాకి కెగురంగ నగునె రామ
అతులసార్థకనాముండ వగుచు నేల నేలగల వీవు నే నేల జాల నటుగ. 362

ఇపుడె పట్టాభిషిక్తుండ విమ్ము గాగ గమ్ము మధ్యాహ్నసూర్యవిధమ్ము గాగ
గాంతిమై వెల్గుచుం జిరకాల మేలు మీయయోధ్య; రాఘవుఁడ లక్ష్మీశుఁ బగిది.
భరతుని మాటల విని రా జ్యరమఁ గొనన్ సమ్మతింప రాముండా

భరతుం డాసన మూని యలరె రామాజ్ఞను ముదంబు రంజిలు హృదితో. 364

అంత, బట్టాభిషేకార్థ మైన పనుల బూనె శత్రుఘ్నుఁడన్నల మువ్వురకును
క్షౌరకర్మయు మంగళ స్నానములును జరుపఁ బట్టుపుట్టముల సంస్కారులైరి.
వానర రాజునున్ దనుజ పార్థివుఁడున్ ముద మూని, మంగళ
స్నానముఁ జేసి రంత, రఘు నాథుఁడు వీడుచు వల్కంబు లా
కాననరూపు నెల్ల రవి కాంతిని గ్రాలుచుఁ బెద్ద గద్దియం
బూనె ధరించి రాభరణముల్ నృపసూనులు మువ్వు రంతటన్. 366

ఏన్నిక శత్రుఘ్నుఁ డెలమి మీరంగ అన్నల కుపచార మాచరింపంగ. 367

దశరథుని భార్య లంతట ధాత్రిజఁ గని నూత్న వస్త్రాలఁ గట్టించి రత్నఖచిత
భూషల నిడిరి, కౌసల్య ముఖ్యవానర సతుల నలంకరించె స్వర్ణంపు నగల.
అంత శత్రుఘ్ను నాన సుమంత్రుఁడనెడి సారథి రథముఁ దెచ్చె నశ్వములఁబూన్చి
లలిత సత్యపరాక్రమ రాఘవుండు దాని నారోహణముఁ జేసి తరలెఁ బురికి.369

హనుమసుగ్రీవుఁడాదులు నరిగి రపుడయోధ్యకుఁ బ్లవగసులఁగూడియుత్సవమున
రవిసుతునిభార్య; సీత గౌరవముతోఁడ వెంటఁగొనె నయోధ్యకుఁగడువేడ్కమీర
దశరథుని మంత్రులందఱు దరలి పురికి ముందుగా వసిష్ఠుని గూడిమోదమలర
రామపట్టాభిషేకంబు రహిఁ జెలంగు రీతి యోజించినారలు ప్రీతితోఁడ. 371

పచ్చని రంగు గుజ్జుముల బాఱు రథంబున రామ మూర్తి, రా
లచ్చివిభుండు తా భరతుఁ డంతటఁ బగ్గము లూన లక్ష్మణుం
డచ్చపు భక్తిఁ జామరము హస్తమునం గొని వీవ, వీవనన్
హెచ్చగు మైత్రి తోడుత విభీషణుఁ డూనఁగఁ జామరంబునున్. 372

తెల్ల గొడుగును శత్రుఘ్నుఁడుల్ల మలరఁ బూన మంత్రులెమరుగరాఁబురముఁజేరె
రామచంద్రుండు దీప్తుండు రథముపైన జయజయనినాదముల్ రేగి చదల నంట

మనుజరూపంబు ధరియించి వనచరతతి చనియె తొమ్మిది వేల గజంబు లెక్కి-
యెక్కి శత్రుంజయమ్మను నిభము రవిజుఁడేగె బంగరు తొడవుల నింపుతోఁడ.
తమ్ములఁ గూడి మంత్రి సహితంబుగ బాపల స్వస్తి వాక్య జా
లమ్ములు మంగళప్రదములై దివి ముట్టగ వాద్యమేళతా
ళమ్ములు హాయిగాగఁ జెవులం బడఁ జేర జనంబు లెల్ల డెం
దమ్ముల మోదముం గన దథంబును డిగ్గె బురంబునందునన్. 375

శ్రీ రామ పట్టాభిషేకము

వనవాసమందునఁ బడిన కష్టంబు జనకజఁ గోల్పోయి సంచరించుటయు. 376
వనచర మైత్రినిఁ బడసిన రీతి హనుమ ప్రభావంబు నాతని మహిమ. 377
అనియందుఁ బ్లవగుల యద్భుత శక్తి దనుజాధిపతిబలమును వాని మాయ. 378
అన్నను వీడుచు నా విభీషణుఁడు తన్నుఁ జేరిన గతి ధర్మ మెంచుచును. 379
తనమంత్రులకుఁ దెల్పె దారి రాముండు వినుచుండి చేరిరి వేడ్క-తోఁబురికి. 380

పదునాలుగేండ్లుగ వనవాస మొనరించి వచ్చినాఁడట రామభద్రుఁ డిపుడు
మునుల రక్షించుచుఁబోకార్చి దనుజుల వచ్చినాఁడట రామభద్రుఁ డిపుడు
కడలిఁ గట్టను వెడలి రావణుఁ జంపి వచ్చినాఁడట రామ భద్రుఁ డిపుడు
సీతా సమేతుఁడై సిద్ధప్రతిజ్ఞుఁడై వచ్చినాఁడట రామభద్రుఁ డిపుడు. 381

రేపె పట్టాభిషేక నిర్ణీత దినము చూచివత్తము మన రాముఁ జూడ రండి
యనుచుఁబౌరులొండొరులనుగనుచుఁచిలిచిగుంపులుగరాముజూచిరిగృహమునందు

నాయన రామ కాన గమనం బొనరించి ప్రతిజ్ఞ సెల్లగా
వే యరుదెంచితే పురికి వీరుఁడ సత్యపరాక్రముండవై
కాయము వీడకుండ నిను గానఁగ నోచితిమయ్య యంచు నా
ప్యాయము గాగ వృద్ధ జను లందఱు రాఘవుఁ జూచి రంతటన్. 383

తండ్రి గృహమందు విడిసిన దాశరథిని గాంచి రాబాలగోపాల మెంచి యెంచి
రాఘవు గుణంబులను ప్రేమరాజిలంగ రాముఁడప్పుడు పౌరజనాను రాగ ముయుఁడు
భరతుఁ గాంచుచు సుగ్రీవు వానరన్పుఁ దనదు సౌధంబునందుంచఁదమినిదెల్పె
సుందరాకృతి నుద్యాన శోభ నలరు దాని విడిదిగ రవిసూనుఁ డూనె నంత. 385

భరతుఁడు భానుసూనుఁ గని పట్టము గట్టగ రామమూర్తికిన్
బరుగన నాల్గు వార్ధుల వారిని దేఁగలవారిఁ బంపుమీ
అరుణశుభాంశుమంతుఁడుదయంబగు వేళకు రండు గానె రే
పరయ ముహూర్త మేర్పర నా మహనీయ వసిష్ఠ మౌనియే. 386

స్వర్ణ కలశంబులనిడుచు వానరులను బంపెఁ జతురబ్ధిజలముల నింపి రాగ
గరుడవేగంబునంబోఁ గలుగు వార లటుగఁ బోయి వచ్చిరి సకాలంబులోన.

అయిదువందలనదులయం దంబువులను గొనుచు జాంబవంతబుషభ హనుమవేగ
దర్శులు జలముఁ బుణ్యతీర్థములనుండి సేకరించిరి పట్టాభిషేకమునకు. 388
తెల్లవారె బురము దేదీప్యమానమై కాంతిమంత మగుచు గ్రాలుచుండె
రామనామ భజనఁ బ్రజ సల్పి ముదమున వాడవాడ దిరుగు భక్తి తోఁడ. 389
జయపతాకంబులు సౌధరాజంబులఁ బ్రతిగృహంబున నెత్తఁబడియె నపుడు
పసుపుపూతలతోడఁ బైడి వన్నెలతోఁడ నలరుచున్నవట గృహంబు లపుడు
పరమ శుభంకర ప్రమదంబు జనియించు తోరణావళిఁ బురి మీరె నపుడు
నూతన వస్త్రాల నూతనాలంకృతి సీతఁ గాంతురు భక్తిఁ జెలియ లపుడు. 390
ఎల్లవారలు దమ తమ యుల్ల మరల రామ పట్టాభిషేక పరాత్మ లగుచు
విందువేడుకలూనఁగా వెలయుఁ బురము పురము పురమెల్ల ఆనంద పూర్ణమయ్యె.
రత్నసింహాసనంబున రాజిలంగ జేసి రామ దంపతుల వసిష్ఠఁ డంత
గౌతముఁడు వామజాబాలి కాశ్యపులను విజయ కాత్యాయన సుయజ్ఞ విప్రమునుల.
తోఁడ నభిషేక మూనె మంత్రించి పుణ్యతీర్థజలముల బుధులు స్తుతించుచుండ
స్వస్తి వాక్యములను బేర్మిఁ బలుక ద్విజులు రామ పట్టాభిషేకంబు రాణ కెక్కె.
మనువు మున్నభిషిక్తుఁడై తనరినట్టి స్వీయ వంశస్థ నృపు లభిషేకమైన
రత్నఖచిత కిరీటంబు రామరాజు శిరము నందుంచె నంత వసిష్ఠమౌని. 394
పాడిరి దేవగణస్త్రీ లాడిరిగా నప్సరసలు నానురవధకై
తొడయి పుట్టిన వీరుని జూడం బట్టాభిషిక్తు సుందర రామున్. 395
పూల వాన గురిసె బురుషసింహుని తల గంధ మక్షతలను గ్రాలుచుండె
వంది మాగధ తతి పర్ణించి కీర్తింప మునులు దీవన లిడి మురిసి రంత. 396
పట్టుచు శ్వేతాతపత్రంబు వెనువెన్క నిలిచి శత్రఘ్నుండు నెమ్మి నుండ
వెల్లవీవనఁ బూని వీచుచు సుగ్రీవ కపివరుఁ డొకప్రక్కఁ గ్రాలుచుండ
వేఱొకప్రక్క విభీషణుండు ధవళ వింజామరను గొని విసురుచుండ
రామచంద్రుని పాద రాజీవముల హస్తములఁ బట్టి మారుతి వెలయుచుండ
కనకసింహాసనంబునఁ గాంతఁ గూడి కాంచనమణిమయకిరీట కాంతి ప్రబల
రాఘవవిభుండు రాముండు రాజు గాగ నిండు సభలోన దీప్తుఁడై యుండె నపుడె.
అంగన లిడి రంతట శ్రీ మంగళహారతిని గేయ మధురోక్తుల సీ
తాంగనకున్ సుందర దివ్యాంగునకున్ రామచంద్రు కఖిలేశునకున్. 398

జయ జయ సీతా రామా, జయమె జయం బగు సమస్త జగదాధారా
జయము మునీశ్వర రక్షా, జయ మను సభ సుస్వనంబు చదలకుఁ బర్వన్.399
రవిసూనున కొసంగె రామచంద్రుండు అవిరళ కాంతిమై యలరారు దాని. 400
బంగారు హారంబు బహుమతి గాగఁ బొంగుచు నాతండు పొందెను దాని. 401
పుడమికన్నియ కిచ్చె ముత్యాల సరము తడయక హనుమకు ధాత్రిజ యొసఁగు.
ననుతలంపున నామె యారాము మదినిఁ గని యిచ్చె నద్దాని హనుమకుఁ బ్రీతి.
వజ్రవైడూర్యమణిమయ భాసురంబు లైన కేయూరముల నిచ్చె నంగదునకు
అర్హతల బట్టి యట పండితాళికెల్ల బహుమతు లొసంగె రాఘవ పార్థివుండు.
ఆయాప్తగుల కిడె నా యా యాభరణమ్ము లంత నవ్వారలు రా
మాయ నమో యంచు వినతి సేయుచుఁ జేరి తమ తమ స్థిరవాసములన్. 405
ఇడె విభీషణునకు నిక్ష్వాకుల కులధనమ్ము రంగనాథు నమిత భక్తి
నతఁడు దానిఁ గొంచు నరిగెను లంకకు వినుతగుణయుక్తుండు వినతి సల్పి.
ధేనువులను లేగలతో వేనకు వేలుగ ధనమ్ము విప్రుల కిచ్చెన్
దేనిని గోరిన నది యిడె మానవనాథుండు ప్రజకు మహిమోన్నతుఁడై. 407
రాముఁడు గోరె నుండ యువరాజుగ లక్ష్మణు నాత డొల్లమిన్
గామ విహీనుఁ డయ్యు జిరకాలము రాజ్యము సేసి యున్న ఆ
రామ హితార్థియౌ భరతు భూపతి వే, యువరాజుఁ జేసె ఆ
ధీ మహితుండు రాముఁడు మదిన్ నిజ ధర్మము దీర్చి తృప్తుఁడౌ. 408
మౌనుల రాజులన్ ద్విజుల మాన్యులఁ బండిత బంధు మిత్రులన్
దానగుణప్రపూర్ణుఁడు యథావిధిఁ బౌరుల నెల్ల వారి భూ
జానిగ సత్కరించె సతి జానకిఁ గూడి శుభంకరమ్ముగా
దానవులున్ సురల్ నరులు తన్నొనియాడఁ ద్రయీజగంబులన్. 409
ఈ విధి దాన ధర్మముల నెన్నియొ పట్టము గట్టు వేళ సీ
తావిభుఁ డిచ్చి పాలితముదంబు మెయిం బదివేలయేండ్లుగా
భూవిభుధర్మ మూని సుఖముం గొనఁగా ప్రజ భూమి నేలెడిన్
దేవతలున్ మునుల్ బుధులు దేవుఁడు రాముఁడె యంచుఁ గొల్వఁగా. 410
వృద్ధులు బాలురు వీరుని రాము సుద్దులు బల్కుచుఁ జూతురు రాము. 411
వాడవాడల రాము వీడె దేవుం డని పాడుచు నడవడిఁ బాటించు జనము. 412

సీతామహాదేవి శ్రీ యంచు నెంచి ప్రీతిమై గొల్తురు స్త్రీలు సతంబు. 413

రాముఁడు రాము డంచు ననురాగమునం బ్రజ భక్తిఁ జూపుచున్
రాముని కీర్తి సేయుచు బరాత్పరుఁ డీతఁడె, మున్ను జన్మలం
దేమియొ పుణ్యమున్ సలిపి యిచ్చటఁ బుట్టుచు, రామ రాజ్య మం
దేసు వసింప నోచితి మరే యని పౌరులు తృప్తు లెప్పుడున్ 414

రామ రాజ్య పరివ్యాప్త రామ నామ మఖిల జగమున నిండి ప్రజానురాగ
మెలమి బొందంగ బదివేల యేండ్లు, రామరాజు పాలించుచుండె ధర్మానురక్తి.

శ్రీమన్నారాయణుఁడగు రాముం డిడ నిహ పరంబు రామ మైవ
వ్యామోహితు లై మనెదరు ప్రేమాస్పదులై జనమ్ము విజ్ఞానమునన్. 416

ఫల శ్రుతి

వర ముసీంద్రుండు తొలి కవి వాల్మికుండు ప్రాసె రామాయణంబను రామగాథ
దీని ప్రాసినఁ జదివిన దీనివినిన సర్వసౌఖ్యంబులొనగూడు జనుల కెపుడు 417

సిరియున్ సంపద నాయువుం గలుగుచుం జిత్తంబు శాంతిం గనున్
స్థిర భక్తిం జదువంగఁ దీని ముని యౌ సిద్ధుండు వాల్మీకిచే
బరమార్థంబు ఘటింప ప్రాయబడుటన్ భక్తిం ప్రపత్తిం ప్రజన్
వరలం జేసెడి మోక్షదాయకము, దానం గల్గు సర్వార్థముల్. 418

మంగళం కోసలేంద్రాయ మహనీయగుణాబ్ధయే
చక్రవర్తి తనూజాయ సార్వభౌమాయ మంగళం. 419

ఆశ్వాసాంత పద్యములు

నాయన రామచంద్ర రఘు నాయక యొక్క దశాంతరంబునన్
ప్రాయఁగఁ జేసినావు రఘువర్య చరిత్రము నారు కాండముల్
పాయక వెంబడించెదవు భక్తుల వారు, కృతార్థులై మనం
జేయుటయే త్వదీయ కృప శ్రీ హృదయేశ్వర, భక్తవత్సలా. 420

కాయము డస్సె దృష్టి చెడె గాలము డెబ్బది యేండ్లు మించె రా
మాయ నమో యటం చనెడి మంత్రము వీడ షడక్షరంబులన్
ధ్యేయ నినున్ స్మరించుచును దృష్టిని నిల్పుచు నిన్ను నిత్యమున్
జేయుచు నుంటి పూజ ననుఁ జేరఁగ దీసితి నీవు సత్కృపన్. 421

ఇరుపది యేండ్ల ప్రాయమున నే, యుపదేశము, దాత సేసె నీ
వర మహనీయ మంత్రము జపం బొనరించితి, నేబదేండ్లుగా
బరమ కృపామతిన్ వివిధ బాధల వారణ మూని పోచుచున్
స్థిరమతి నీ కథామృతముఁ జేకొనఁ గల్గితి వ్రాసి దీనిన్. 422

వ్రాయఁగ లేదు దీని వర పండిత వర్గము నిల్పి దృష్టిలో
వ్రాయఁగ లేదు సత్కవుల వ్రాతలతోఁ దులఁదూగ నెంచుచున్
వ్రాయగ లేదు సుమ్మి ధన వాంఛను బేరుఁ బ్రతిష్ఠ లెంచుచున్
ధ్యేయ రఘూద్వహా నిను మదిన్ నిలబెట్టఁ దలంచి వ్రాసితిన్. 423

రామా నీ కిడినాడ నంకితముగా, రామాయణం బంతయున్
గామింపన్ వర మేమియున్, ఫలితముం గాకుత్స్థ నీ కిచ్చితిన్
రామా యంచును జేతు లెత్తి నతి సర్వం బర్పణం జేసి, మా
యామేయప్రతిభాస్వరూప నరదివ్యా, ప్రోవఁగా వేడెదన్. 424

జన్మము లొసంగినన్ నిన్నె సంస్మరించు మనుగడ నిడగ మాత్రంబె మనవి సేతు
నదియు నీ స్వేచ్ఛమై జేయుమయ్య రామ రామ గోవింద రామ శ్రీ రాను రామ.
పురుషులే మోహించు బురుషోత్తముండ కరుణచే గృప జూపు కాంతిమంతుండ.
ధార్మికోత్తముఁ డౌచు ధర నేలువాడ కర్మధర్మమ్ము బూను వర్మ రాముండ. 426
కౌసల్యపుత్రుండ కోసలేశుండ వాసిఁ గాంచిన భువి పరిపాలకుండ. 427
జానకీప్రియుఁడ భూజాని రాఘవుఁడ భానుండు జంద్రుడుఁ వర్ధిల్లుదాక.
రక్షించు మీకృతి రాజ లలామ దీక్షమై చదివెడి తెలుగు పాఠకుల. 430
పాపంబుఁ దొలగించి ప్రాపింప సుఖము కాపాడుచుండు శ్రీ కాంతావరుండ.
పట్టాభిషేకంబు వరలఁగజేసి పట్టితిహారతిఁ బ్రమదంబుతోఁడ. 432
సింహాసనాసీను సీతా సమేతు సింహోరుపతుని సేవించినాఁడ. 433
గోవింద రామ వైకుంఠ శ్రీరాను నీవెకా దిక్కని నిన్నె నమ్మితిని. 434
శ్రీ రామ జయ రామ శృంగార రామ కారుణ్య రామ లోకాభిరామ యని. 435
పాడుచుఁ గెరలుచు నాడుదునోయి జోడించి కరములఁ గ్రీడింతునోయి. 436
మంగళ మో రామ మంగళమ్మగుత మంగళ మో సీత మంగళమ్మగుత. 437

మంగళ మహాశ్రీ వృత్తము

మంగళము శ్రీశునకు మంగళము రామునకు మంగళము శాశ్వతున కెప్డున్
మంగళము శ్రీసతికి మంగళము సీతకును మంగళము పూతకు సతంబున్
మంగళము శేషునకు మంగళము చక్రికిని మంగళము శంఖికిని నిచ్చల్
మంగళము భక్తులకు మంగళము శ్రోతలకు మా పతికి మంగళమహాశ్రీ

సంపూర్ణము

ఇది శ్రీ వసిష్ఠ - శక్తి - పరాశర - త్ర్యార్షేయ, పరాశర గోత్ర, పవిత్ర, సుభద్రా వేంకట కృష్ణమాచార్య పుత్రుండును, మహాత్మాగాంధి చరిత్ర, భారత దేశార్థికచరిత్ర, భారతీయ రాజ్యాంగ చరిత్ర; పాహి మాం శతక, ఇత్యాది గ్రంథకర్త ఆత్మకూరి గోవిందాచార్య విరచిత శ్రీ గోవింద రామాయణ కావ్యంబున పట్టాభిరాముఁడను కావ్యము యుద్ధకాండము - సర్వము సంపూర్ణము.

మంగళమ్ మహత్
శ్రీశ్రీశ్రీ